ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 243, పేజీలు : 10+4 వెల : 8.00


ఇరాన్‌లో వేర్పాటు వాదుల దాడి: 25 మంది మృతి 5లో

రాజ్యసభలో విపక్ష నేత పదవి ఎవరికి?



శనివారం వరంగల్‌లో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

## త్వరలో ప్రతిజిల్లాకు
# మెడికల్ కాలేజి

### తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వైద్య రంగానికి పెద్దపీట

### ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో ముందంజ

### భారత్‌లో అమెరికా, చైనా కంటే విశాలమైన సాగునేల

### ఎమ్మెల్యేలు, అధికారులు సమన్వయంతో పని చేయాలి: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలతో ప్రజల సహకారంతో ముందుకు వెళుతున్నామని ముఖ్యంగా విద్య, వైద్య రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. శనివారం వరంగల్ సమీపంలోని ప్రతిమ రిలీఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ క్యాన్సర్ ఆసుపత్రిని వైద్యకళాశాలను సీఎంకెసిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కెసిఆర్ మాట్లాడుతూ తాను ఉద్యమం ప్రారంభించినప్పుడు పుట్టిన పిల్లలకు ఇప్పుడు తెలంగాణలో ఫలాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి కేసిఆర్ పేర్కొన్నారు. అన్ని వసతులతో కూడిన ఈ క్యాన్సర్ మెడికల్ కళాశాలను ఇక్కడ ప్రారంభించడం ఓరుగల్లు ఉమ్మడిజిల్లా ప్రజలకు శుభపరిణామమని ఆయన వెల్లడించారు. వైద్య విద్య కోసం మన విద్యార్థులు ఇంకా విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని 2014కు ముందు తెలంగాణ ప్రాంతంలో 5 వైద్య కళాశాలలు ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చాక 12 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని త్వరలోనే 33 జిల్లాలకు జిల్లాకొక మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకోబోతున్నామని ఈ సందర్భంగా కేసిఆర్ అన్నారు. ప్రతిమ మెడికల్ కాలేజి ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు అదనంగా 150 ఎంబిబిఎస్ సీట్లు వచ్చాయని సీఎం కేసిఆర్ పేర్కొన్నారు. వైద్య విద్యరంగంలో పనిచేస్తున్న ప్రతిమ యాజమాన్యం తాము పుట్టిన గడ్డపైన వరంగల్‌లో మెడికల్ కాలేజి కాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించడం శుభసూచకమని సీఎం కేసిఆర్ అన్నారు. నేడు సమాచార విప్లవం విశ్వవ్యాప్తంగా విస్తరిస్తున్నందన సమాచారం ఏ ఒక్కరి దగ్గర్లో లేకుండా నాలెడ్జ్ బ్యాంకు లేదు. ఎవరైనా ≫2



ఇండియా మొబైల్ కాంగ్రెస్ న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఎరిక్సన్ కేంద్రంలో 5జి లింక్‌ను ఉపయోగించి స్వీడన్‌లో కారు నడుపుతున్న ప్రధాని మోడీ

# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

### 5జి సేవలను పారంభించిన ప్రధాని మోడీ

### ఢిల్లీలో ఉండి స్విడన్‌లో కారు నడిపిన ప్రధాని

**న్యూఢిల్లీ:** 5జి టెక్నాలజీ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 21వ శతాబ్దంలో ఇది చరిత్రాత్మకమైన రోజు అని ప్రధాని అన్నారు. ప్రధాని మోడీ శనివారం 5జి స్పెక్ట్రమ్ సేవలను ప్రారంభించారు. అంతకుముందు ఆయన 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. 5జి సేవలు దేశంలో ≫2

## వచ్చే 25 యేళ్లు
# భారత్‌కు కీలకం




శనివారం హైదరాబాద్‌లోని హెసియులో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమక్షంలో ఎంఒయు మార్చుకుంటున్న దృశ్యం

### కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్

### జాతీయ విద్యావిధానంతో ప్రపంచస్థాయి లీడర్లుగా విద్యార్థులు


### దేశంలోని ఉత్తమ వర్సిటీల్లో హెసియు: గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 1 ప్రభాతవార్త:** నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ (ఎన్‌ఈపి) 2020తో తరగతి గది నుంచి విద్యార్థులు గ్లోబల్ లీడర్లుగా ఎదుగుతారని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అభిప్రాయపడ్డారు. నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ విద్యార్థులను మాతృభాషలో నిష్ణాతులను చేస్తుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవ వేడుకలను శనివారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శాంతి సరోవర్‌లో గల గ్లోబల్‌పీస్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో కలిసి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీలో చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులకు పట్టాలను అందజేయడంతో పాటు ఉత్తమంగారాణించిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌ను అందించారు. కోవిడ్ కారణంగా 3 సంవత్సరాల అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించగా, వేడుకల్లో 4800మంది విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఇందులో 573మంది పిహెచ్‌డి స్కాలర్లు ఉన్నారు. స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలోని అత్యుత్తమ యూనివర్శిటీల్లో ఒకటిగా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి పరిశోధనల్లో ఉత్తమంగా ఉండడంపై ఆమె సంతోషం వ్యక్తం ≫2

# మళ్లీ చెలరేగిన విద్యుత్ వివాదం

### శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలని కెఆర్‌ఎంబికి ఎపి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి వివాదం ఏర్పడింది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా శ్రీశైలంలో నీటిని విద్యుత్ ఉత్పతిన పేరుతో వృధా చేస్తోందని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్‌ఎంబి)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కెఆర్‌ఎంబికి తాజాగా లేఖ రాసింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో విద్యుత్ ఉత్పాదనను నిలిపివేసేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీశైలంలో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో నీరువృధాగా సముద్రంలోకి వెళుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ లేఖలో తెలిపింది. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటిని విద్యుత్ ఉత్పత్తి పేరుతో వినియోగిస్తే రానున్న రోజుల్లో తాగు, సాగు నీటికి ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో కూడా విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు లేఖలు రాసింది. నీటి ప్రాజెక్టుల విషయంలో రెండు రాష్ట్రాలు ఇటీవల కాలంలో పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటుండటం సర్వసాధారణమైంది. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన ప్రాజెక్టుల విషయమై రెండు రాష్ట్రాలు ఒకదానిపై మరొకటి అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఫిర్యాదులు చేస్తున్నాయి. ఈ ఏడాది జూలై నెలలో గోదావరికి వచ్చిన వరద కారణంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ ≫2



మంత్రులు, పార్టీ జిల్లా అధ్యక్షులతో


**సిఎం కెసిఆర్ నేడు భేటీ**

కొత్త జాతీయ పార్టీకి సమీపిస్తున్న ముహూర్తం 7లో

# యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

2లో

### 28 మంది మృతి, వారిలో 11మంది చిన్నారులు



**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 62.30 కోట్లు

మరణాలు-65.49 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 3792

మరణాలు - 13

రాష్ట్రంలో కొత్తగా

**84 కేసులు**

మృతులు జీరో

2లో

# ఖర్గే.. థరూర్ మధ్యే పోటీ

### త్రిపాఠీ నామినేషన్‌కు తిరస్కృతి



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల పోటీలో ఇద్దరే మిగిలారు. ఈ ఎన్నిక కోసం బరిలోకి దిగిన జార్ఖండ్ మాజీమంత్రి కెఎన్‌త్రిపాఠీ నామి నేషన్ తిరస్కరణకు గురైంది. దాంతో, పార్టీ సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, శశిథరూర్ మధ్యే పోటీ ఖాయమైంది. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం ఖర్గే, థరూర్‌తోపాటు త్రిపాఠీ కూడా నామినేషన్ దాఖలు చేశారు. దాంతో, త్రిముఖ పోటీ ఉంటుందని భావించారు. కానీ, త్రిపాఠీ నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఎఐసిసి కేంద్ర ఎన్నికల అథార్టీ చైర్మన్ మధుసూదన్‌మిస్త్రీ శనివారం ప్రకటించడంతో బరిలో ఇద్దరే మిగిలారు. నామినేషన్ల ఉపసంహారణకు ఈ నెల 8 వరకు గడువుంది. ఈలోగా ఎన్నికల బరిలోంచి థరూర్ తప్పుకుంటార్న టాక్ వినిపిస్తోంది. ఓవేళ థరూర్ పోటీలో నిలిస్తే ఈ నెల 17న ఓటింగ్ నిర్వహిస్తారు. 19న ఫలితాలు వెల్లడిస్తారు. తమకు మొత్తం 20 నామినేషన్ పత్రాలు అందగా, వాటిలో నాలుగింటిని తిరస్కరించినట్లు మిస్త్రీ తెలిపారు. ఖర్గే 14 పత్రాలను, థరూర్ 5 పత్రాలను, త్రిపాఠీ ఒక పత్రాన్ని సమర్పించారు. త్రిపాఠి పత్రంలోని ప్రతిపాదకుల్లో ఒకరి సంతకం మ్యాచ్ కాలేదు. మరో ప్రతిపాదకుడి సంతకం రిపీట్ అయిందని మిస్త్రీ తెలిపారు. ఖర్గే, థరూర్‌ల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించామని తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జునఖర్గే ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్నందున రాజ్యసభలో ప్రతిపక్షనేత(ఎల్‌ఒపి) పదవికి ఆయన రాజీనామా చేశారు. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ సదస్సులో ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న నిబంధనను తీసుకురావడంతో ఖర్గే రాజ్యసభ ఎల్‌ఒపి పదవికి రాజీనామా చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో ఖర్గేకు మద్దతు ఇస్తున్నవారి సంఖ్య అధికంగా ఉన్నదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఖర్గేను గెలిపించడం ద్వారా దళిత నాయకుడిని పార్టీ ≫2



శనివారం న్యూఢిల్లీలో 5 జి సేవలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# ఇక కొత్త డిజిటల్ ప్రపంచం

≫ కొత్త శకానికి నాంది పలికాయని, 130 కోట్ల భారతీయులకు టెలికాం పరిశ్రమ అందిస్తున్న బహుమానం ఇదన్నారు. డిజిటల్ ఇండియా అనేది నాలుగు స్తంభాలపై ఉంటుందని ప్రధాని అన్నారు. పరికరం ధర, డిజిటల్ కనెక్టివిటీ, డేటా కాస్ట్, డిజిటల్ ఫస్ట్ అప్రోచ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ నాలుగింటిపై మన ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. 2014లో దేశం నుంచి ఒక్క మొబైల్ కూడా ఎగుమతి కాలేదన్న ప్రధాని..ఇప్పుడు వేలకోట్ల రూపాయల విలువైన మొబైళ్లను ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నామని తెలిపారు. దాంతో, మొబైల్ ధరలు తగ్గాయన్నారు. తక్కువ ధరకే అనేక ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒకప్పుడు 1జిబి డేటాకు రూ.300 అయ్యేదని, ఇప్పుడది రూ.10కి లభ్యమవుతుందన్నారు. దేశంలోని ప్రజలు సగటున నెలకు 14జిబి వినియోగిస్తున్నారని, ఆ లెక్కన రూ.4200 అయ్యేచోట రూ.125 నుంచి రూ.150 మాత్రమే ఖర్చవుతోందన్నారు. ప్రభుత్వ కృషి వల్లే ఇది సాధ్యపడిందన్నారు. డిజిటల్ టెక్నాలజీ వల్ల ఇప్పుడు చిన్న వీధి వ్యాపారి కూడా యుపిఐ సేవలను వినియోగించుకుంటున్నారని ప్రధాని గుర్తు చేశారు. మధ్య దళారీలు లేకుండా ప్రజలు నేరుగా ప్రయోజనాలు పొందగలుగుతున్నార న్నారు. టెక్నాలజీ,టెలికాం రంగంలో జరుగుతున్న అభివృద్ధి వల్ల పారిశ్రామిక విప్లవం 4.0కు భారత్ నేతృత్వం వహిస్తుందన్నారు. 2014లో మొబైల్ తయారీ కంపెనీలు రెండే ఉండేవని, ఇప్పుడు వాటి సంఖ్య 200కు చేరిందని ప్రధాని తెలిపారు. 5జి టెలికాం సాంకేతికత ద్వారా వినియోగదారులకు నిరంతరాయ సేవలు లభిస్తాయి. ప్రధాని మోడీ ఇండియా కాంగ్రెస్, 5జి సేవలు ప్రారంభించిన అనంతరం ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈ నెల 4 వరకు ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరగనున్నది. ఎయిర్‌టెల్,జియో,వడాఫోన్ ఐడియా టెలికాం సంస్థలు ప్రధాని మోడీకి 5జి సేవలకు సంబంధించిన డెమో ఇచ్చాయి. 5జి సేవలు ముందుగా ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్‌తో పాటు మొత్తం 13 నగరాల్లో అందుబాటులోకి వస్తాయి. ఆ తర్వాత దశలవారీగా దేశమంతటా ఈ సేవల్ని అందుబాటులోకి తేనున్నారు. 4జితో పోలిస్తే 5జి సాంకేతికతతో 7 నుంచి 10 రెట్ల స్పీడ్‌తో ఇంటర్నెట్‌ను పొందవచ్చును..

**ఢిల్లీలో ఉండి స్వీడన్‌లో కారు నడిపిన ప్రధాని..!**

5జి సాంకేతికత వల్ల సాధ్యమయ్యే అద్భుతాలను ప్రధాని మోడీ అనుభవపూర్వకంగా చూశారు. ఢిల్లీలో 5జి లింక్‌ను ఉపయోగించి ఐరోపాలో కారు నడిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన ఎరిక్‌సన్ కేంద్రం నుంచి స్వీడన్‌లో కారు నడిపారు. దీనికి సంబంధించిన చిత్రాన్ని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ ట్విట్టర్‌లో షేర్ చేశారు.' భారత్ ప్రపంచాన్ని నడిపిస్తోంది. ప్రధాని మోడీ 5జి సాంకేతికతను ఉపయోగించి స్వీడన్‌లో కారు నడిపార్లు అంటూ గోయల్ ట్వీట్ చేశారు.

## మళ్లీ చెలరేగిన విద్యుత్ వివాదం

≫ ప్రభుత్వం కేఆర్ఎంబికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఫిర్యాదులు చేసింది. పోలవరం బ్యాక్ వాటర్‌పై సమగ్రంగా అధ్యయనం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి రెండు రాష్ట్రాల మధ్య వివాదాన్ని సృష్టించింది.

## యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

### 28 మంది మృతి, వారిలో 11మంది చిన్నారులు

**కాన్పూర్:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం సాయంత్రం జరిగిన ఈప్రమాదంలో 28మంది చనిపోగా, 20 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో 11మంది చిన్నారులేనని అధికారులు తెలిపారు. 50మంది యాత్రికుల బృందం ఫతేపూర్‌లోని చంద్రికాదేవి ఆలయాన్ని దర్శించుకొని తిరిగి వెళ్తుండగా ట్రాక్టర్ ట్రాలీ ఘాటంపూర్ వద్ద చెరువులో పడింది. ఈ ప్రమాదంలో గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

## ఖర్గే.. థరూర్ మధ్యే పోటీ

≫ అధ్యక్షుడిని చేశామని చెప్పుకునేందుకు అవకాశముంటుందని పలువురు సీనియర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక, సోనియా కుటుంబ మద్దతు ఖర్గేకే ఉన్నట్లు సమాచారం. అయితే, బహిరంగంగా అధిష్ఠానం ఎవరికీ ప్రచారం చేయదు. పోటీ ప్రజాస్వామ్యయుతంగా ఉండాలని, తాము ఎవరికీ మద్దతు ఇవ్వబోమని..తటస్థంగా ఉంటామని సోనియా ఇప్పటికే హామీ ఇచ్చారు.

కాగా, సోనియాగాంధీ కుటుంబ నాయకత్వాన్ని వ్యతిరేకించిన జి23 నేతల్లో ఒకరిగా థరూర్‌కు పేరుంది. దాంతో, థరూర్‌కు మద్దతు ఇచ్చేందుకు ఎవరూ ముందుకురాని పరిస్థితి. పార్టీలో పెను మార్పులకు తాను శక్తివంచనలేకుండా కృషి చేస్తానని, అందరూ తనకే ఓటు వేయాలని అధ్యక్ష ఎన్నికకు అర్హత ఉన్న డెలిగేట్లకు ఖర్గే విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తనకు మద్దతు తెలిపిన ఆయా రాష్ట్రాల నేతలకు ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన నేతల్లో రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్, పిఎల్ పూనియా, దిగ్విజయ్‌సింగ్,ఎకె ఆంటోనీ, పవన్‌కుమార్ బన్సాల్, ముకుల్ వాస్నిక్ ఉన్నారు. మరోవైపు జి23 నేతలైన ఆనంద్‌శర్మ, మనీష్‌తివారీ కూడా ఖర్గేకు మద్దతు తెలపడం గమనార్హం.

# మిషన్ భగీరథకు జల్ జీవన్ మిషన్ అవార్డు ప్రకటించలేదు

### తెలంగాణ మంత్రులకు కేంద్ర జలశక్తి శాఖ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్1:** రాష్ట్రంలోని అన్ని గృహాలకు రక్షిత మంచి నీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథకు కేంద్రం జల్ జీవన్ మిషన్ పురస్కారం ఇచ్చినట్లు రెండు రోజుల క్రితం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై తాజాగా శనివారం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ స్పందించింది. తెలంగాణ పథకం మిషన్ భగీరథకు జల్ జీవన్ మిషన్ అవార్డు దక్కిందనడం అబద్ధమని ఆ శాఖ తెలిపింది. ఈ అవార్డు కోసం మిషన్ భగీరథ పథకాన్ని అసలు అంచనాలోకే తీసుకోలేదని కూడా శాఖ వెల్లడించింది. తెలంగాణ చెబుతున్నట్లుగా రాష్ట్రంలోని వంద శాతం ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఉన్నట్లు ఇప్పటిదాకా తాము ధృవీకరించనే లేదని కూడా కేంద్ర జలశక్తి శాఖ తెలిపింది. ఈ విషయాన్ని కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నివేదించిందని తెలిపింది. జల్ జీవన్ మిషన్ నిబంధనల ప్రకారం తమ పరిధిలోని అన్ని ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఉన్నాయని రాష్ట్రంలోని అన్ని పంచాయతీల తీర్మానం చేయాల్సి ఉందని తెలిపింది. ఆ దిశగా తెలంగాణలోని గ్రామాల తీర్మానాలు ఇప్పటి దాకా తమకు చేరనే లేదని కూడా ఆ శాఖ వెల్లడించింది. గ్రామీణ గృహాలకు నీటి సరఫరా విభాగంలో మాత్రమే తెలంగాణ అవార్డుకు ఎంపికైందని కేంద్ర జలశక్తి శాఖ తెలిపింది. ఫంక్షనాలిటీ అసెసెమెంట్‌లో డేటా ప్రకారం 49 గ్రామాల్లోని మొత్తం 12,570 గహాలకు శాంపిల్స్ పరీక్షించగా.... 8శాతం నివాసాలు ప్రతిరోజు 55 లీటర్ల తలసరి నీటి కంటే తక్కువ తాగునీటిని పొందుతున్నాయని ఆ శాఖ వెల్లడించింది. అదే సమయంలో మొత్తం నమూనాల్లో 5శాతం నివాసాల్లో నీటి నాణ్యత జల్ జీవన్ మిషన్ నిబంధనల ప్రకారం లేదని కూడా తేలిందని ఆ శాఖ తెలిపింది. మిషన్ భగీరథకు సంబంధించి తెలంగాణ మంత్రులు హరీష్‌రావు,ఎర్రబెల్లి దయాకర్‌రావులకు కేంద్ర జలశక్తి శాఖ కౌంటర్ ఇచ్చింది.మిషన్ భగీరథకు జాతీయ అవార్డు ఇచ్చారని మంత్రులు చెప్పడాన్ని కేంద్ర జల శక్తి ఖండించింది. తెలంగాణలో వంద శాతం నల్లా నీటి కనెక్షన్లు వచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం ఎక్కడా ధృవీకరించలేదని స్పష్టం చేసింది. తాజాగా మంత్రుల వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ కేంద్ర జలశక్తి మంత్రిత్త శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది.



శనివారం వరంగల్‌లో ప్రతిమ కేన్సర్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు

# త్వరలో ప్రతిజిల్లాకు మెడికల్ కాలేజి

≫ పరిశోధిస్తే ఆ విజ్ఞానాన్నే అందరం సమూపార్జించే స్థాయిలో మనం ఉన్నామని అందరు చైతన్యవంతం కావాలని నేటి యువత నేటి విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఇతర దేశాలకు ఆదర్శంగా నిలువాలని సీఎం కేసిఆర్ ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల అండదండలతో కొనసాగిన ఉద్యమం అద్భుతంగా రాష్ట్రాన్ని సాధించిందని అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా దూసుకు పోతుందని కేంద్ర మంత్రులు మాత్రం తెలంగాణ రాష్ట్రంపై తప్పుడు ప్రకటణలు చేస్తుండటం బాదాకరమని ఒకపక్క తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఆరోపణలు చేస్తూ మరోపక్క తెలంగాణకు అవార్డులను కేంద్రమే ప్రకటించడం ప్రజలు గమనిస్తున్నారని సీఎం కేసిఆర్ అన్నారు. భారత దేశంలో అమెరికా చైనా కంటే విశాలమైనటువంటి వ్యవసాయ భూభాగాన్ని కలిగి ఉందని ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నప్పటికి కేంద్రం దేశ అభివృద్ధిని విస్మరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాగునీరు, త్రాగునీరు హరితహారంలో భాగంగా పచ్చలహారంగా తెలంగాణ రాష్ట్రం పరిశుభ్రంగా విరజల్లుతుందని గ్రామీణ అభివృద్ధి, పరిశుభ్రతకు కేంద్రమే అవార్డుల పంట ప్రకటించిందని దేశంలో ఏ రాష్ట్రానికి రాని అవార్డులు తెలంగాణకు దక్కాయని ఈ అభివృద్ధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యంగా యువత ఏది మంచో ఏది చెడో ఆలోచించుకోవాలని సీఎం కేసిఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తన్నీరు హరీష్‌రావు, ఎరరబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎంపీలు జోగినపల్లి సంతోష్‌కుమార్, దీవకొండ దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, ప్రతిమ గ్రూప్ సంస్థల చైర్మన్ బోయినిపల్లి శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య, డా.బండా ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్, పాడికౌశిక్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, ఓడితెల సతీష్‌కుమార్, సన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్, డా.టి.రాజయ్య, ముత్తిరెడ్డి, యాదగిరిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కార్పొరేషన్ల చైర్మన్లు మెట్టు శ్రీనివాస్, కే.వాసుదేవరెడ్డి, బొల్లం సంపత్‌కుమార్, వై.సతీష్‌రెడ్డి, బండ శ్రీనివాస్, మాజీ ఎంపి సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ గోపి, సీపీ తరుణ్‌జోషి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషర్, ప్రావీణ్య, ప్రతిమ హాస్పిటల్స్ డైరెక్టర్లు డా.ప్రతీక్, డాక్టర్ హారిణి, డా.రమేష్, డా.అవినాష్, డా.రాముల్, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# వచ్చే 25 యేళ్లు భారత్‌కు కీలకం

≫ చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నారని, వినూత్నమైన ఆలోచనలు, పరిశోధనలే అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయన్నారు. కోవిడ్ మహమ్మారితో ప్రపంచం అతలాకుతలం అవుతుంటే కేవలం 11నెలల్లోనే వాక్సిన్‌ను రూపొందించడం మనదేశ పరిశోధనా పటిష్టతను తెలియజేస్తుందన్నారు. మన శాస్త్రవేత్తలు రూపొందించిన వ్యాక్సిన్‌ను మనం వాడుకోవడంతో పాటు 150దేశాలకు ఎగుమతి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకోవాలని, ప్రత్యేకతను గుర్తించి అయా రంగాల్లో కష్టపడాలన్నారు. మన ప్రాచీన సంస్కృతిని కాపాడాలని సూచించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ మాట్లాడుతూ రాబోయే 25 సంవత్సరాలు భారత్‌కు ఎంతో కీలకమని,100వ స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకునేనాటికి ప్రపంచానికిదిక్సూచిగా భారత్ నిలుస్తుందన్నారు. నేడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా మనం ఎదుగుతున్నామని అన్నారు. ఈమధ్యే యుకెను దాటి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ముందుకు వచ్చిందని తెలిపారు. 2023 చివరి నాటికి దేశంలోని అన్ని నగరాలు డిజిటలైజేషన్ కానున్నాయని, టెక్నాలజీ సూపర్‌పవర్‌గా భారత్ ఎదుగుతుందన్నారు. కోవిడ్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంతో సతమతం అవుతుందని, ఎన్నో దేశాలు ఆహార కొరతతో ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కానీ భారత్ మాత్రం స్థిరమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, దీనికి కారణం మన ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉండడమేనని అన్నారు.ఈ సందర్భంగా చాన్సిలర్ అవార్డులను ప్రొఫెసర్లు అనీల్‌కుమార్ పసుపులాటి, శ్రీనివాసరావు, అజయ్ కె.సాహు, సలా గులాటీ, సతీష్ నారాయణన్‌లకు అందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చాన్సిలర్ జస్టీస్ ఎల్.నర్సింహారెడ్డి, వైస్‌చాన్సిలర్ బిజె.రావులతో పాటు అకాడమిక్ డీన్‌లు, ప్రొఫెసర్లు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై



శనివారం వేములవాడలో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న గవర్నర్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడలో శనివారం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మఆడారు. అనంతరం మహిళలను ఉద్దేశించి గవర్నర్ తెలుగులో మాట్లాడారు. మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందరూ కరోనా నిబంధనలు పాటిస్తూ మాస్కులు ధరించి బూస్టర్ డోస్ తీసుకోవాలని సూచించారు. అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**2-10-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, శార్తి హస్త
సప్తమి సా.05-59; మూల రా.2-05
వర్జ్యం రా.12-35 ల 02-05
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. నూతన వాహన యోగం.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**సింహం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.ముఖ్యమైన పనులు వాయిదా.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. చిరు వ్యాపారులకు లాభదాయకం. ధన లాభం.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది. ధన లాభం.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండండి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**మీనం:** నూతన వాహనం కొనుగోలు. ఉద్యోగులకు పనివత్తిడి అధికమవుతుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## గిరిజన రిజర్వేషన్లు 10 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** గిరిజనులకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది. తెలంగాణలో ఇది వరకు ఉన్న 6 శాతం రిజర్వేషన్లు శనివారం నుండి 10 శాతానికి పెంచుతున్నట్లు జీవో33ను విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ అధికారికంగా ఉత్తర్వులను విడుదల చేశారు. చెల్లప్ప కమిషన్ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో గిరిజనులప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వారికి రిజ్వేషనులన పెంచుతున్నట్లు అందులో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో అపశ్రుతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** జనగామ జిల్లా సీఎం కేసీఆర్ పర్యటనలో అపశృతి చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి కాన్వాయ్ నుంచి ఓ సెక్యూరిటి మహిళా కానిస్టేబుల్ జారిపడిపోయింది. ఈఘటనలో మహిళ కానిస్టేబుల్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరిన సీఎం కేసీఆర్ జనగామ జిల్లాపెంబర్తి కళాతోరణంకు చేరుకున్నారు. కళాతోరణం వద్ద రాష్ట్రపంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక నేతలు ముఖ్యమంత్రికి శాలువా కప్పిస్వాగతం పలికారు. అనంతరం కాన్వాయ్ కదులుతుండగా సీఎం సెక్యూరిటికి చెందిన మహిళ కానిస్టేబుల్ కాన్వాయ్ ఎక్కేందుకు ప్రయత్నించి జారిపడిపోయింది. దీంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది ఆమెకు సహాయపడగా కాన్వాయ్ వెక్కి వెళ్లిపోయింది.

## తెలంగాణకు 16 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్1:** తెలంగాణలోని మున్సిపాలిటీల స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల పంటను పండించాయి. మొత్తం 16 మున్సిపాలిటీలు ఈ అవార్డులను కైవసం చేసుకున్నాయి. దీంతో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల పట్టికలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానం నిలిచింది. ఢిల్లీలో జరిగినో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ చేతుల మీదుగా మంత్రి కెటిఆర్,కార్పొరేటర్లు అవార్డులను అందుకున్నారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 84

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్1:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 84 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,37,969పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:01/10/22

DAY - SINGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 845174
2nd Prize Rs.7000/- 28267
3rd Prize Rs.3500/-
01515 05787 13060 31674 32230
34331 48704 58110 86377 93343
4th Prize Rs.200/-
0479 3038 3068 3211 3230 4735 4829
5312 8313 8838
5th Prize Rs.100/-
0092 0116 0774 0964 1846 3953 4624
5121 7493 9829
6th Prize Rs.50/-
0009 0860 2065 3706 4748 6726 9232
0084 1027 2150 3754 4874 6935 9235
0166 1141 2243 3765 5323 7013 9262
0178 1272 2258 3772 5444 7236 9326
0268 1281 2353 3782 5586 7246 9435
0371 1336 2428 3830 5613 7271 9549
0392 1416 2499 3932 5669 7657 9692
0440 1699 2523 4105 5837 7709 9737
0451 1837 2536 4211 6072 7728 9883
0464 1848 2558 4220 6138 7922 9912
0513 1892 2724 4252 6227 8044
0524 1893 2920 4253 6374 8168
0567 1917 3382 4358 6594 8227
0682 1981 3507 4478 6694 8728
0752 2007 3663 4681 6721 8729

DAY - KUIL SERIES Dr No:154
1st Prize Rs.100000/- 957641
2nd Prize Rs.7000/- 41287
3rd Prize Rs.3500/-
04221 11633 13120 26524 63644
65072 65460 68105 84669 99712
4th Prize Rs.200/-
2710 2953 4384 5716 6789 7346 7749
7899 8082 8868
5th Prize Rs.100/-
0648 1000 2091 2643 2837 3359 3666
4181 6479 7000
6th Prize Rs.50/-
0067 1229 2887 5252 6059 8013 9015
0068 1242 2898 5314 6241 8129 9132
0121 1270 2986 5369 6372 8204 9227
0251 1386 3245 5457 6467 8273 9350
0316 1448 3274 5478 6573 8329 9482
0333 1893 3330 5533 6709 8377 9525
0356 2019 3526 5548 6865 8469 9533
0426 2036 3531 5589 6875 8511 9725
0576 2396 3727 5685 6878 8513 9966
0620 2411 3914 5736 7029 8572 9968
0769 2467 4009 5807 7268 8575
0810 2474 4243 5920 7492 8728
1043 2680 4612 5935 7740 8954
1185 2695 4727 5941 7750 8957
1200 2874 5008 5990 8009 8964

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:01/10/22

DAY - ROSA SERIES Dr No:154
1st Prize Rs.100000/- 167485
2nd Prize Rs.7000/- 45898
3rd Prize Rs.3500/-
06460 36820 38962 44209 44469
66492 69589 71624 97532 97907
4th Prize Rs.200/-
0507 0559 2014 2210 2413 2831 4353
7549 9357 9691
5th Prize Rs.100/-
2603 3052 3154 3437 5205 5311 5393
5602 5876 6426
6th Prize Rs.50/-
0096 1143 2926 5208 6611 8101 9425
0175 1266 3084 5402 6691 8377 9573
0247 1421 3249 5437 6710 8462 9612
0432 1516 3378 5478 6813 8535 9617
0466 1518 3465 5558 7364 8744 9698
0499 1576 3789 5685 7383 8823 9715
0563 1593 3877 5719 7553 8832 9733
0576 1606 3938 5922 7557 9057 9857
0595 1926 4197 5995 7623 9101 9860
0651 1957 4276 6013 7627 9137 9956
0668 2064 4608 6155 7677 9146
0771 2398 4976 6192 7760 9288
1053 2554 5102 6197 7917 9323
1080 2563 5125 6400 7961 9411
1133 2844 5160 6414 7974 9423

DAY - DEER SERIES Dr No:154
1st Prize Rs.100000/- 388927
2nd Prize Rs.7000/- 55578
3rd Prize Rs.3500/-
15252 15453 25841 75981 79597
79834 79895 83446 85001 94856
4th Prize Rs.200/-
0574 1149 1298 2799 4161 6329 7140
7891 8598 9599
5th Prize Rs.100/-
0724 0728 1345 1704 2153 3100 4952
6103 6608 8045
6th Prize Rs.50/-
0039 1256 3030 5061 6556 7293 8615
0133 1358 3110 5216 6625 7307 8734
0183 1526 3157 5382 6674 7309 9164
0193 1664 3216 5467 6686 7310 9242
0289 1774 3297 5527 6718 7449 9619
0332 1927 3366 5680 6746 7463 9656
0493 1991 3402 5826 6750 7467 9710
0596 2011 3784 6072 6874 7546 9782
0606 2031 3918 6171 6931 7551 9804
0637 2168 4012 6330 6977 8044 9937
0796 2341 4483 6377 6998 8076
0879 2397 4594 6506 7083 8205
0958 2441 4794 6541 7091 8303
1055 2689 4820 6547 7159 8471
1216 2762 4937 6549 7171 8516

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:01/10/22

DAY - THANGAM SERIES Dr No:154
1st Prize Rs.100000/- 274563
2nd Prize Rs.7000/- 46607
3rd Prize Rs.3500/-
06084 06327 18800 45102 51138
52937 72603 83903 92107 99250
4th Prize Rs.200/-
0745 5820 5873 5990 5994 6562 7640
7762 8502 9668
5th Prize Rs.100/-
0332 0805 3939 4512 5212 5298 7484
7644 8567 9231
6th Prize Rs.50/-
0269 1257 3111 5072 6758 7933 9091
0285 1291 3192 5225 6779 8142 9195
0317 1397 3322 5426 6922 8220 9229
0322 1419 3386 5544 7202 8261 9234
0385 1439 3393 5787 7238 8269 9407
0410 1605 3483 5809 7310 8444 9755
0642 1808 3490 5936 7335 8616 9772
0675 2051 3496 5941 7425 8648 9815
0859 2089 3843 5947 7478 8728 9843
0892 2421 3902 5973 7497 8733 9888
0924 2454 3917 5995 7582 8891
0958 2638 3978 6024 7676 8914
1061 2800 4603 6395 7744 8937
1185 2837 4997 6451 7825 9056
1244 3064 5057 6757 7901 9060

DAY - VAIRAM SERIES Dr No:13
1st Prize Rs.50000/- 685392
2nd Prize Rs.7000/- 72250
3rd Prize Rs.3500/-
00312 10986 41009 50800 54652
63515 64621 65975 66708 99088
4th Prize Rs.200/-
0227 2379 2493 3292 3758 4984 6277
7574 8452 8728
5th Prize Rs.100/-
0087 1037 2477 2695 4220 5551 5636
6070 8494 8793
6th Prize Rs.50/-
0239 2295 2948 4346 6045 7042 8867
0406 2321 3323 4382 6054 7109 8913
0451 2453 3379 4455 6067 7268 9150
0481 2506 3462 4459 6098 7297 9170
0534 2559 3607 4528 6107 7318 9213
0717 2579 3646 4794 6342 7494 9589
0720 2600 3812 4859 6351 7593 9591
0755 2639 3830 4873 6355 7806 9680
1305 2670 3836 4901 6458 7866 9694
1353 2701 3918 5042 6646 7907 9749
1396 2721 3940 5083 6840 8047
1439 2834 3985 5111 6896 8166
1746 2859 4003 5313 6899 8218
1759 2872 4173 5680 6972 8270
2252 2915 4231 5947 7029 8384

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:01/10/22

DAY - NALLANERAM SERIES Dr No:154
1st Prize Rs.50000/- 533844
2nd Prize Rs.7000/- 80610
3rd Prize Rs.3500/-
08377 15393 20348 27698 45609
57550 59173 76340 79578 93406
4th Prize Rs.200/-
0486 1371 1589 2191 2209 4737 6117
7363 8358 8465
5th Prize Rs.100/-
0268 1537 3302 4564 5020 5066 6062
7062 7499 8403
6th Prize Rs.50/-
0119 1290 2533 3618 5496 7207 8516
0295 1365 2614 3719 5610 7211 8571
0417 1449 2751 3884 5648 7267 8911
0471 1455 2752 3905 5671 7379 9297
0577 1514 2818 4092 5693 7473 9347
0606 1581 2878 4382 5715 7595 9570
0675 1604 2908 4626 5854 7657 9783
0743 1638 3003 4639 5886 7738 9807
0745 1722 3033 4681 6160 7897 9854
0841 1788 3072 4710 6346 7913 9957
0938 1945 3077 4921 6413 7941
0986 1946 3111 5007 6424 8262
1086 1997 3194 5368 6443 8382
1090 2059 3198 5432 6891 8425
1246 2319 3391 5465 6958 8488

DAY - MANI SERIES Dr No:13
1st Prize Rs.50000/- 884523
2nd Prize Rs.7000/- 99968
3rd Prize Rs.3500/-
28090 30366 35027 35889 45748
46967 51107 52249 52471 91028
4th Prize Rs.200/-
0064 0784 1700 2388 4264 4816 6933
7288 7575 7977
5th Prize Rs.100/-
2278 4136 4352 4950 4990 5466 5837
7387 8621 9489
6th Prize Rs.50/-
0049 1552 2720 4202 5193 7228 9299
0103 1828 2772 4203 5364 7688 9339
0208 1885 2849 4246 5476 7696 9366
0280 2016 2881 4319 5538 7752 9410
0330 2077 3000 4356 5591 7817 9467
0392 2163 3095 4367 5644 7876 9546
0430 2227 3254 4474 5679 8012 9582
0461 2281 3274 4484 6067 8077 9642
0862 2336 3473 4498 6228 8206 9701
1202 2382 3491 4700 6340 8266 9785
1217 2511 3669 4808 6358 8366
1334 2515 3731 4914 6462 8741
1521 2623 3820 5009 6693 8897
1533 2676 4019 5031 6854 9022
1534 2696 4119 5181 7067 9127

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:01/10/22

DAY - KUMARAN SERIES Dr No:154
1st Prize Rs.50000/- 723440
2nd Prize Rs.7000/- 37248
3rd Prize Rs.3500/-
25254 33298 39629 51814 53238
61507 70177 74590 86789 94860
4th Prize Rs.200/-
2151 3251 3651 3790 5223 6999 8893
9065 9587 9972
5th Prize Rs.100/-
1730 1922 2009 2560 2709 3419 5674
7003 7277 8180
6th Prize Rs.50/-
0003 1116 2372 3915 5325 6644 8335
0004 1148 2440 4124 5342 6681 8340
0032 1350 2564 4141 5504 6703 8400
0058 1353 2737 4213 5521 6965 8416
0196 1419 2915 4320 5570 7186 8620
0240 1523 2984 4350 5587 7261 8641
0259 1599 3098 4695 5641 7387 8672
0276 1829 3134 4817 5757 7397 8789
0353 1885 3210 5058 5831 7408 9742
0508 2003 3211 5087 5995 7435 9775
0569 2130 3252 5110 6061 7495
0693 2228 3381 5180 6109 7520
0725 2231 3527 5202 6141 7637
0986 2291 3737 5277 6194 7822
1014 2368 3909 5304 6595 7829

DAY - VISHNU SERIES Dr No:154
1st Prize Rs.50000/- 237635
2nd Prize Rs.7000/- 76294
3rd Prize Rs.3500/-
03101 14862 22823 58890 63427
76172 88469 89619 91915 95758
4th Prize Rs.200/-
0666 1138 2145 2187 3489 6051 6829
7099 7387 8800
5th Prize Rs.100/-
1490 2767 2950 3308 3504 4658 7740
8156 8589 9992
6th Prize Rs.50/-
0173 1927 2696 3781 5418 7217 8909
0370 1930 2850 3798 5455 7329 8941
0386 1941 2903 3851 5481 7368 9064
0618 2063 2931 4156 5666 7454 9252
0770 2087 2989 4193 5778 7599 9340
1053 2210 3047 4320 5786 7806 9384
1072 2294 3132 4648 5848 7939 9427
1121 2330 3151 4681 6010 7963 9588
1335 2406 3179 4768 6039 7991 9930
1371 2431 3256 4812 6147 8069 9948
1518 2449 3269 4931 6229 8224
1612 2507 3459 4978 6354 8253
1766 2532 3466 5179 6438 8308
1834 2652 3590 5354 6783 8402
1908 2663 3713 5395 6985 8685

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:01/10/22

SWARNALAXMI SERIES Dr No:154
1st Prize Rs.50000/- 449615
2nd Prize Rs.7000/- 51647
3rd Prize Rs.3500/-
16787 27274 27843 38930 49119
51301 62729 73327 84548 95396
4th Prize Rs.200/-
0052 1924 2146 2184 3526 6759 7011
7074 7646 9671
5th Prize Rs.100/-
2631 2808 3524 3728 4903 5407 5754
7586 8941 9292
6th Prize Rs.50/-
0025 1359 2603 4149 5465 7092 9182
0055 1446 2755 4277 5778 7143 9255
0210 1510 2768 4380 5854 7618 9273
0236 1557 2994 4414 5874 7723 9361
0325 1578 3160 4503 5961 7763 9500
0362 1594 3308 4581 6075 8286 9511
0456 1633 3446 4694 6248 8341 9518
0501 1839 3483 4771 6540 8495 9722
0520 1995 3629 4820 6601 8526 9734
0526 2199 3772 4934 6727 8530 9959
0582 2291 3793 5115 6743 8536
0594 2365 3859 5265 6917 8734
0780 2512 3993 5326 7006 8782
0903 2536 4044 5430 7066 9029
1281 2582 4104 5464 7078 9071

DAY - LION SERIES Dr No:13
1st Prize Rs.50000/- 315958
2nd Prize Rs.7000/- 26838
3rd Prize Rs.3500/-
15152 26338 37685 48505 59908
61406 72434 83409 83968 94561
4th Prize Rs.200/-
0063 0264 1808 6505 6890 7019 8221
8367 9379 9795
5th Prize Rs.100/-
2031 2507 4754 5804 6358 7134 7382
8940 9075 9959
6th Prize Rs.50/-
0050 1310 3465 4962 6824 7966 9440
0051 1379 3551 5066 6909 7967 9472
0130 1785 3626 5309 6939 8206 9590
0318 1799 3829 5402 6953 8494 9660
0459 1800 3930 5655 7103 8618 9729
0565 1836 3978 5778 7161 8757 9751
0618 2024 4061 6010 7290 8777 9800
0693 2467 4063 6346 7309 8882 9826
0699 2634 4289 6397 7335 8906 9935
0810 2838 4355 6414 7514 9007 9954
0848 2845 4392 6455 7592 9119
0921 2953 4521 6563 7644 9147
1094 3276 4538 6665 7694 9185
1231 3339 4576 6780 7843 9199
1294 3378 4644 6809 7869 9235

# శేషన్న అరెస్టుతో నయీం ఆయుధాల గుట్టు వీడేనా?

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఆరేళ్ల క్రితం పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీం ప్రధాన అనుచరుడు మద్దునూరి శేషన్న అలియాస్ శేషయ్య అరెస్టు తరువాత అతన్ని కస్టడీలోకి తీసుకుని విచారించాలని సిటీ పోలీసులు భావిస్తున్న తరుణంలో నయీంకు సంబంధించిన అనేక అంశాలు మరోసారి తెరమీదకు వచ్చాయి. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అప్పట్లో పోలీసులకు ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, వందల సంఖ్యలో సెల్‌ఫోన్లు అనేక వస్తువులపై ఇప్పుడైనా వాస్త వాలు వెలుగు చూస్తాయా...? అనేది తేలాల్సి వుంది. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతనికి సంబంధించిన ఆయుధాలతో పాటు భూముల కబ్జాలు, రాజకీయ నేత లతో వున్న సంబంధాల వివరాలు శేషన్నకు పూర్తిగా తెలిసివుంటాయని అప్పట్లో పోలీసులు ప్రకటించడం తెలిసిందే. శేషన్న పట్టుబడితే ఈ వివరాలను రట్టు చేస్తామని కూడా వారు చెప్పడం గమనార్హం.

ఆరేళ్ల తరువాత శేషన్న అరెస్టు కాగా ఇప్పుడు నయీంతో నేతలకు వున్న సంబంధాలను పోలీసులు గుట్టు రట్టు చేస్తారా...? అనేది చూడాల్సి వుంది. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని డెన్‌లో మూడు ఎకె 47, మూడు పిస్తోల్లు, మూడు రివాల్వర్లు, ఏడు తపంచాలు, ఒక 12 బోర్ గన్, ఒక స్టెన్ గన్, రెండు గ్రేనేడ్లు, పది జిలిటెన్ స్టిక్స్, ఐదు కిలోల పేలుడు పదార్థాలు, 616 తూటాలతో పాటు ఆరు మ్యాగజైన్లు, 30 ఎలక్ట్రికల్, నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు, రెండు కోట్ల 16 లక్షల 57 వేల 180 రూపాయల నగదు, 1.944 కిలోల బంగారం, 2.482 కిలోల వెండి, 21 కార్లు, 26 మోటారు సైకిళ్లు, 602 సెల్‌ఫోన్లు, 752 భూముల పత్రాలు, ఒక బుల్లెట్ ప్రూఫ్ జాకెట్, 130 డైరీలు లభించాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ గవర్నర్‌కు రెండేళ్ల క్రితం ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. నయీం డెన్‌లో వున్న ఆయుధాలు, మందు గుండు సామాగ్రిపై పూర్తి వివరాలను ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వెల్లడించగా దీనిపై పోలీసు శాఖ ఎలాంటి వి చారణ చేసిందనేది ఇప్పటి వరకు తెలియరాలేదు.

**గ్యాంగ్‌స్టర్‌తో సంబంధాలున్న నాయకుల పేర్లు, బినామీల పేర్లు వెలుగుచూసేనా?**

ఒక నేరగాడి వద్ద ఇంతటి స్థాయిలో ఆయుధాలు వుండడం సంచలనం రేపింది. ఉత్తరాది రాష్ట్రాల్లో కొందరు బందిపోట్లతో పాటు గ్యాంగ్‌స్టర్ల వద్ద భారీగా ఆయుధాలు వుండడం తెలిసిందే. ఈ విషయాన్ని అక్కడి పోలీసులు కూడా అంగీకరిస్తుంటారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్ వివేక్ దూబె పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన తరువాత అతని వద్ద దండిగా ఆయుధాలు పట్టుబడడం ఇందుకు ఒక ఉదాహరణ.

అయితే ఉమ్మడి ఎపిలో నక్సలైట్ల వద్ద భారీగా ఆయుధాలు వున్నట్లు పోలీసు శాఖ గణాంకాలు చెబుతుండగా ఒక గ్యాంగ్‌స్టర్ అయిన నయీం వద్ద భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి లభించడం అదే తొలిసారిగా చెప్పాలి. ఇక నయీం డెన్‌లో ఆయుధాలతో పాటు వేల ఎకరాలకు సంబంధించి భూముల రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడం మరింత సంచలనం రేపింది. ఈ భూములన్నీ నయీం బినామీలుగా వున్న రాజకీయ నేతలవేనని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేయాలని, నయీంకు ఇవన్నీ ఎక్కడి నుంచి అందాయో...? నిగ్గు తేల్చాలని, బినామీల వివరాలు వెలికి తీయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో పాటు ఇంకొన్ని సంస్థలు సర్కారును కోరినా ఎలాంటి ప్ర యోజనం కలగలేదు. నయీం వద్ద వున్న ఆయుధాల వెనుక అతని బినామిలుగా వున్న పోలీసుల హస్తం వుందనే ఆరోపణలు వచ్చాయి.

ఇదే సమయంలో నయీం ముఠాలోని సభ్యుల్లో అనేక మంది ఇప్పటికీ చురుకుగా వుంటూ అరాచకాలకు పాల్పడుతున్నారని వార్తలు వస్తున్నాయి. ఇందులో కొందరు పట్టుబడగా ఇంకొందరు ప రారీలో వున్నారు. అయితే పోలీసులు మాత్రం వీటి గుట్టు వీడాలంటే శేషన్న పట్టుబడితేనే సాధ్యమని అప్పట్లో తెలిపారు.

అయితే పోలీసులు అప్పట్లో చెప్పినట్లుగా ఇ ప్పుడు శేషన్న దొరికిపోయి జైల్లో వున్నాడు. ఇతన్ని కస్టడీకి ఇవ్వాలన్న పోలీసుల పిటిషన్ కోర్టు విచారణలో వుంది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై కోర్టు నిర్ణయం ప్ర కటించే వీలుంది. ఆ తరువాత శేషన్నను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించే వీలుంది. ఈ విచారణ పోలీసులకు అత్యంత కీలకంగా మారే వీలుంది. శేషన్న ఆ శామాషా నేరగాడు కాదనేది పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. శేషన్న విచారణలో అనేక వివరాలు వెలుగు చూసే వీలుందని పోలీసులు అంటున్నా నయీం డెన్‌లో పట్టుబడ్డ ఆయుధాలు, మందు గుండు సా మాగ్రితో పాటు భూముల రిజిస్ట్రేషన్ తాలూకు వివరాలు, రాజకీయ నేతలతో నయీంకు వున్న సంబంధాల గుట్టు ఏ మేరకు రట్టవుతాయో...? చూడాల్సి వుంది.



# డిజిపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జ రిగాయి. ఈ వేడుకలకు డిజిపి మహేందర్ రెడ్డి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సిఐడి చీఫ్ గోవింద్ సింగ్, అదనపు డిజిలు శివధర్ రెడ్డి, విజయ్ కుమార్, రాజీవ్ రతన్, నాగిరెడ్డి, ఐజిలు కమ లాసన్ రెడ్డి, ఎ స్పిలు నారాయణ, సృజనారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి కార్యాలయంలోని మహిళా ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పాటలు పాడి తెలంగాణ సంస్కృతి వైభవాలను చాటిచెప్పారు. డిజిపి కార్యాలయ టిఎన్‌జిఓల తరపున ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు మహిళా ఉద్యోగులను డిజిపి మహేందర్ రెడ్డి అభినందించారు. అం తకు ముందు మహిళా అధికారులు, కార్యాలయ సిబ్బంది వేరు వేరుగా ఊరేగింపుతో వేడుకలకు వచ్చారు.

# దసరా, దీపావళి ఆర్‌ఎస్ బ్రదర్స్ ఆఫర్లు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఎంతో భక్తితో, మరెంతో అనురక్తితో జరిగే దసరా, దీపావళి వేడుకల సందర్భంగా అటు సంప్రదాయాన్ని, ఇటు ఆధునికతను తన బ్రాండ్‌లో ప్రతి బింబించే సరికొత్త వస్త్రాలను, నగలను ఆర్‌ఎస్ బ్రదర్స్ పెద్ద ఎత్తున తన కస్టమర్లకు అందుబాటులో ఉంచుతోంది. దసరా, దీపావళి ఈ రెండు పండగలూ చెడు మీద మంచి సాధించిన విజయానికి సంకేతాలు. ఈ రెండు మహిళా జగతి ప్రాముఖ్యాన్ని చాటి చెప్పే వేడుకలే! విజయదశమి దుర్గాదేవి శౌర్యానికి, దీపావళి సత్యభామ సాహసానికి ప్రతీకలుగా నిలిచే పర్వదినాలు. ఈ నారి విజయాలను దృష్టిలో ఉంచుకుని ఆర్‌ఎస్ బ్రదర్స్ నారి లోకం కోసం అత్యంత ప్రత్యేకమైన వస్త్రాలను, నగలను బారులు తీర్చింది. ప్రతీ ఇల్లూ దివ్యకాంతులతో వెలిగిపోతూ, పర్వదినాల సందర్భంగా దేవీ, దేవతలను ఆరాధిస్తూ, ఆత్మీయులకు కానుకలిచ్చే సందర్భాలను, సంస్కృతిని ఆనందోత్సాహాలతో నిర్వహించాలని హృదయపూర్వకంగా ఆశిస్తుంది. ఈ నేపథ్యంలో ఆర్‌ఎస్ బ్రదర్స్ తన కస్టమర్లకు ఈ దిగువ పేర్కొన్న బహుమతులను సొంత చేసుకునే మహత్తర అవకాశాన్ని కల్పిస్తుంది. ఆర్‌ఎస్ బ్రదర్స్‌లో కుటుంబ సభ్యుల కోసం, బంధు, మిత్రుల కోసం షాపింగ్ చేసేవారు. 2.5కేజీల బంగారాన్ని, 80 కేజీల వెండిని, 150 సాంసంగ్ టీవిలు, 600 వెట్ గ్రైండర్స్, 1375 ఎలక్ట్రిక్ కుక్కర్లు ఇంకా ఎన్నో బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంది. గోల్డెన్ బంపర్ డ్రా ఫలితాలు, ఈనెల 5, 26 తేదీలలో ప్రకటిస్తారు. విజేతలకు 25 వడ్డాణాలు, 50 కేజీ వెండిపాత్రలు లభిస్తాయి. ఫెస్టివల్ గోల్డెన్ సెలబ్రేషన్‌లో భాగంగా అమ్మకాలలో అతితక్కువగా మూడు శాతం తరుగుతో బంగారు ఆభర ణాలు, తరుగు, మజూరి లేని వెండి ఆభరణాలు అందుబాటులో ఉంటా యి. ఆర్‌ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ డైరెక్టర్ టి.కేశవ్ గుప్తా ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో దసరా, దీపావళి పర్వదినాల ప్రాముఖ్యాన్ని గుర్తిస్తూ అద్భుతమైన సరికొత్త వస్త్రాభరణాలను మా కస్టమర్ల కోసం అందుబాటులో ఉంచామన్నారు. వీటిని కొనుగోలు చేయడం ద్వారా నిజమైన పండగ కళను తమ గృహాలకు తీసుకురావాల్సిందిగా వారిని స్వాగతిస్తున్నాం అన్నారు. పర్వదినాల కోసం వారు గెలుచుకునేందుకు అద్భుతమైన బహుమతులను సిద్ధం చేశామన్నారు. దసరా, దీపావళి గోల్డెన్ బంపర్ డ్రాలలో 2.5 కేజీల బంగారంతో పాటు అనేకమైన బహుమతులు 2500 మంది కస్టమర్ల కోసం ఎదురు చూస్తున్నాయి. అంతేకాదు ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుల మీద ఐదుశాతం క్యాష్‌బ్యాక్ సౌలభ్యం కూడా కల్పిస్తున్నాం. అందరూ ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని ఆహ్వానిస్తున్నామని అన్నారు.

# తాజ్‌మహల్‌ను షాజహానే కట్టించారనేందుకు ఆధారాలేమిటి?

## నిజనిర్ధారణ జరపాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 1 :** తాజ్‌మహల్ వాస్తవ చరిత్రపై అధ్యయనానికి నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ఓ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలైంది. తాజ్‌మహల్ చరిత్రపై స్పష్టత ఇస్తే వివాదాలకు తెర పడుతుందని పిటిషనర్ సూచించారు. తాజ్‌మహల్‌ను షాజహాన్ నిర్మించినట్లు చెబుతున్నా.. అందుకు శాస్త్రీయ ఆధారాలు లేవని పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయవాది సమీర్ శ్రీవాస్తవ్ ద్వారా డాక్టర్ రజనీష్‌సింగ్ ఈ పిటిషన్ వేశారు. సింగ్ ఇంతకుముందు కూడా ఇలాంటి పిటిషన్‌నే అలహాబాద్ హైకోర్టులో వేయగా.. అది మే 12న తిరస్కరణకు గురైంది. ఇదే అంశంపై పిటిషన్‌దారు గతంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎన్‌సిఇఆర్‌టి)కి సమాచార హక్కు కింద దరఖాస్తు చేశారు. దానిపై ఎన్‌సిఇఆర్‌టి సమాధానమిచ్చింది. మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్‌బేగమ్ కోసం తాజ్‌మహల్‌ను నిర్మించినట్లు ప్రాథమిక ఆధారాలు లేవని తెలిపింది. ఆ తర్వాత పిటిషన్‌దారు ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు కూడా దరఖాస్తు చేశారు. ఆ సంస్థ కూడా పిటిషన్‌దారుకు సంతృప్తికరమైన సమాధానమివ్వలేదు. షాజహాన్ తన భార్య ముంతాజ్ కోసం తాజ్‌మహల్‌ను 1631 నుంచి 1653 వరకు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. అయితే, అందుకు తగిన ఆధారాలు లేవన్నది పిటిషనర్ వాదన.

# త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులకు డేకేర్, ఓల్డేజ్ హోమ్స్

## దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 1, ప్రభాతవార్త :** వృద్ధాప్యంలో పిల్లలతో, సమాజంతో సంతోషంగా, ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటామని, కాని కారణాంతరాల వల్ల చాలావరకు అలా జరగడంలేదని, అలాంటి నిరాదరణ, నిస్పృహతో జీవిస్తున్న వారిని ఆదరించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఎన్నో చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగా చాలా జిల్లాల్లో అన్ని సౌకర్యాలతో తమకంటూ ఎవ్వరూలేరనే అభిప్రాయం కలుగుకుండా ఉండే వాతావరణంతో 10 ఓల్డేజ్ హోంలు నిర్మించుకోవడం జరుగుతుందని, త్వరలో మొత్తం 33 జిల్లాల్లో డేకేర్ సెంటర్లు/ ఓల్డేజ్ హోమ్‌లతో కలిపి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏ అసౌకర్యాలు లేకుండా ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని, బడ్జెట్‌కు కూడా అందుబాటులో ఉందని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగింది. ఈ సంవత్సరం వృద్ధ మహిళల స్థితిస్థాపకత మరియు సహకారం ధ్యేయంగా నిర్వహించుకొంటున్న ఈ వయోవృద్ధుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొప్పుల ఈశ్వర్, విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.శైలజ, గౌరవ అతిథులుగా స్టేట్ కౌన్సిల్ సభ్యులు మోహన్‌రెడ్డి, పార్థసారథి, హన్మంతరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా కొప్పుల ఈశ్వర్, మహ్మూద్‌అలీ, శైలజ చేతులమీదుగా తెలంగాణ వికలాంగుల ఉచిత హెల్ప్‌లైన్ నంబరు 14567 పోస్టర్‌ను, వయోవృద్ధుల వారోత్సవాల సమాచారంతో కూడిన ప్రత్యేక సంచికను, హెల్ప్‌లైన్‌తో కూడిన విజిటింగ్ కార్డులను ఆవిష్కరించారు.

అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ వృద్ధులను వేధించకుండా ఉండేందుకు 2007లో చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, వాటిని అమలుచేయాల్సి ఉందని, వీటిపై పూర్తిస్థాయిలో అవగాహన రావాలని, ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. మరింత అవగాహనకై వయోవృద్ధులు, వారి పిల్లలతో 33 జిల్లాల్లో 33 సదస్సులను ఏర్పాటుచేస్తే ప్రయోజనం ఉంటుందని డైరెక్టర్‌కు సూచించారు. చట్టానికి సంబంధించిన విషయాలను విద్యార్థి దశనుండే పిల్లలకు తెలియజేసేందుకు వచ్చే విద్యాసంవత్సరం నుండి పాఠ్యాంశంగా చేర్చేందుకు కృషిచేస్తామన్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ విషయంలో తగుప్రయత్నం చేస్తామని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు తమపూర్తి ఆస్తిని పిల్లలకు అప్పజెప్పిన తర్వాత నిరాదరణకు గురిచేస్తే తిరిగి ఆ ఆస్తిని తీసుకునే హక్కును కలిగివుండేలా చట్టంలో మార్పులు తేడానికి కృషిచేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్యరంగంలో ఉన్న పల్లె, బస్తీ, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో వయోవృద్ధుల చికిత్స కోసం ప్రత్యేక సెల్, ఒక వైద్యుడు ఉండేటట్లు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నామని, త్వరలో సఫలమౌతుందన్న అభిప్రాయాన్ని కొప్పుల ఈశ్వర్ వ్యక్తపరిచారు. చివరిగా కొవిడ్ సమయంలో వెయ్యి శవాలకు స్వయంగా, ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించిన శ్రీనివాస్, రిటైర్ ఉద్యోగి వెంకటాచారి ఎటువంటి వేతనం లేకుండా పాఠశాలలో పిల్లలకు విద్యనందిస్తున్న వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు.

దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ డైరెక్టర్ బి.శైలజ స్వాగతోపన్యాసంలో ఈ సంవత్సరం మొదటిసారిగా వారం రోజులపాటు వయోవృద్ధుల వారోత్సవాలను వివిధాంశాలతో వేడుకగా జరుపుకోవడం జరిగిందన్నారు. నిరాశ, నిరాదరణ, నిస్పృహకు గురవుతున్న వయోవృద్ధులు తమ సమస్యలను తెలుపుకొనేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ 14567ను ప్రవేశపెట్టినట్లు ఇప్పటివరకు లక్ష కాల్స్ వచ్చాయని, ఈ హెల్ప్‌లైన బహుళప్రచారం, ప్రయోజనాలు పొందుతుండడంతో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో అమలు చేయడానికి ముందుకొస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఇంట్లోకూర్చొని సత్వర న్యాయం పొందేందుకు, తాము చేసిన ఫిర్యాదు ఏదశలో ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు కొత్తగా మంత్రి ఈశ్వర్ చేతులమీదుగా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ను ఈరోజు లాంఛనంగా ప్రారంభింపజేశారు. హోమ్‌మంత్రి మహమూద్‌అలీ మాట్లాడుతూ చిన్నతనం నుండి మనని కంటికిరెప్పలా కాపాడిన వయోవృద్ధులకు ఎన్నిచేసినా, ఎంతచేసినా తక్కువేనని, వారి ఆశీర్వాదాలే దేవుడి ఆశీస్సులని, వారు సంతోషంగా ఉండే కుటుంబమే స్వర్గతుల్యమన్నారు. పెద్దలకు సహాయపడని జీవితం వ్యర్థమని, పిల్లలు వృద్ధాప్యంలో తమ తల్లిదండ్రులు, పెద్దలను ఆదరించి, గౌరవించి, ప్రేమానురాగాలతో చూసుకోవాలని హితవుపలికారు. వృద్ధులకు ఆర్టీసీలో రాయితీ కాదు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని భరోసానిచ్చారు. చివరిగా వందేళ్లకు పైబడ్డ వయోవృద్ధులు, తదితరులను మంత్రులు ఈశ్వర్, మహమూద్‌అలీ చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.




వయోవృద్ధుల ఉచిత హెల్ప్‌లైన్ 14567 పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్‌అలీ తదితరులు

## గ్రామీణ నీటి సరఫరాకు అవార్డు ఇస్తే

# మిషన్ భగరీథకు ఇచ్చినట్లు కాదా?

## పదేపదే అబద్ధాలు చెప్పినంత మాత్రాన నిజాలు కావు: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఇచ్చిన ప్రకటనపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించారు. ఈ మేరకు శనివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 26న అడిషనల్ సెక్రటరీ, జల్ జీవన్ మిషన్ డైరెక్టర్ వికాస్ శీల్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు. గ్రామీణ గృహాలకు నీటి సరఫరా రెగ్యులేటరీ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచిన తెలంగాణకు అక్టోబర్ 2న అవార్డును మహూకరిస్తున్నమని, మీ అధికారులను పంపించాలని కోరారని తెలిపారు. ఇదే విషయాన్ని తాను, మంత్రి హరీశ్‌రావు కలిసి మీడియాకు చెప్పామన్నారు. ఇందులో తప్పేముందీ? అని ప్రశ్నించారు. గ్రామీణ గృహాలకు మిషన్ భగీరథ ద్వారానే నీటి సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామీణ గృహాలకు మిషన్ భగీరథ ద్వారానే నటి సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామీణ గృహాల నీటి సరఫరాకు అవార్డు ఇస్తే, మిషన్ భగీరథకు ఇచ్చినట్లు కాదా? అని ప్రశ్నించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తన అభ్యంతరాలను లేవనెత్తిన లెటర్‌లోనే మిషన్ భగీరథ పథకాన్ని సమీక్షించామని చెప్పిందని తెలిపారు. ఇప్పుడు ఇవన్నీ అబద్ధాలు అనడం ఆశ్చర్యంగా ఉందని, కేంద్రజలశక్తి మిషన్ అబద్ధమా? లేక జల్‌శక్తి మిషన్ అబద్ధమా? అని ప్రశ్నించారు. ఇక ఇప్పుడు అలా నీటిని సరఫరా చేస్తున్నట్లు గ్రామ పంచాయతీలు తీర్మానించలేదని కొత్త మెలిక పెడుతున్నారు. అలాంటప్పుడు 100 శాతం నల్లాల ద్వారా మంచి నీటిని అందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అని తన వెబ్‌సైట్‌లో ఎందుకు పెట్టారు? అని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఒక బాధ్యతాయుత మంత్రిత్వ శాఖ ఇలా ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, వాస్తవాలు గ్రహిస్తారని తెలిపారు. అబద్ధాలు పదే పదే చెప్పినంత మాత్రాన నిజాలు కావని గుర్తించుకోవాలన్నారు.

# మహిళలను వేధించిన ఏడుగురు వ్యక్తులకు జైలు శిక్ష

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** జంట నగరాలలో మహిళలను వేధిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో షీ బృందాలు మరింత మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని రోజుల వ్యవధిలో మహిళలను వేధించిన వేరు వేరు కేసుల్లో ఏడుగురు వ్యక్తులకు నాంపల్లి కోర్టులు ఐదు రోజుల నుంచి 15 రోజుల పాటు జైలు శిక్ష విధించడంతో పాటు జరిమానా కూడా విధించింది. నగర అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఏ.ఆర్ శ్రీనివాస్ దీనికి సంబంధించిన వివ రాలను శనివారం మీడియాకు వెల్లడించారు. మొద టి కేసులో అంబర్‌పేట్‌లో ఓ సూపర్ మార్కెట్‌లో పనిచేసే యువతిని అక్కడే పనిచేస్తున్న సూపర్ వైజర్ అదేపని గా వేధిస్తుండడంతో బాధితురాలు షీ బృందాలకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారించిన షీ బృందాల అధికారులు నిందితుడు సునీల్ కుమార్ (22)ను అరెస్టు చేసి కో ర్టులో హాజరుపరచగా అతనికి 15 రోజుల జైలు శిక్షతో పాటు 200 రూపాయల జరిమానా విధించింది. రెండవ ఘటనలో ఒక యువతి క్యాబ్‌ను బుక్ చేయగా ఆమె సెల్ నంబర్‌ను తీసుకున్న క్యాబ్ డ్రైవర్ అర్ధరాత్రి వేళ అశ్లీల చిత్రాలను సెల్‌ఫోన్‌కు పంపి వేధించసాగాడు. దీనిపై బాధిత యువతి షీ బృందాలకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో క్యాబ్ డ్రైవర్ వరంగల్‌కు చెందిన క్యాబ్ డ్రైవర్ రాజేష్ (25)ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా నిందితుడికి ఎనిమిది రోజుల జైలు శిక్షతో పాటు 250 రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. మూడవ ఘటనలో ప్రేమ పేరుతో ఓ యువకుడు ఒక యువతిని అదేపనిగా వేధించగా దీనిపై బాధితురా లు షీ బృందాలకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై విచారించిన షీ బృందాల అధికారులు గుండెపల్లికి చెందిన పరమేష్ (22) అనే యువకుడు ఈ నేరానికి పాల్పడి నట్లు తేల్చి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచింది. దీనిపై విచారించిన కోర్టు నిందితుడికి ఎనిమిది రోజుల జైలు శిక్షతో పాటు 250 రూపాయల జరి మానా విధిస్తూ తీర్పు చెప్పింది. నాలుగవ ఘటనలో కాలేజిలో చదివే సమయంలో పరిచయం అయిన ఓ యువతికి మరో యువకుడు అదేపనిగా వేధించసాగాడు. దీని పై దీనిపై బాధితురాలు షీ బృందాలకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై విచారించిన షీ బృందాల అధికారులు ఈ నేరానికి పాల్పడింది రవిగా తేల్చి కోర్టులో హాజరు పరిచారు. ఇతనికి కూడా జైలు శిక్ష పడింది. ఐదవ ఘటనలో మహిళను వేధించిన ఆసిఫ్‌నగర్‌కు చెందిన జగన్నాథం (22) అనే యువకుడికి ఐదు రోజుల జైలు శిక్షతో పాటు వంద రూపాయల జరిమానాను కోర్టు విధించింది. ఆరవ ఘటనలో చార్మినార్ వద్ద మహిళను వేధించిన ముజహిద్ హసన్ ఖాన్ (19) అనే యువకుడిని షీ బృందాల అధికారులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా అతనికి ఎనిమిది రోజుల జై లు శిక్షతో పాటు 250 రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. ఏడవ ఘటనలో చార్మినార్ వద్ద మహిళను అసభ్యకరంగా తాకిన చిన్నయపండాల్ (37) అనే వ్యక్తిని షీ బృందాల అధికారులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా అతనికి ఎనిమిది రోజుల జై లు శిక్షతో పాటు 250 రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.



గవర్నర్ తమిళిసైకు స్వామివారి ప్రసాదం అందజేస్తున్న ఇన్‌చార్జి ఇఒ

# వేములవాడ రాజన్న సేవలో గవర్నర్ తమిళిసైసౌందరరాజన్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శనివారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఇన్‌చార్జి ఇఒ కృష్ణప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం చారిత్రక ఆలయం అన్నారు. రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించు కోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతటి గొప్పఆలయం అభివృద్ధి చెందాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రత్యేక నిధులతో రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

# తెలంగాణ ప్రజలకు తీరిన నీటి కరవు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఒకప్పుడు అడుగంటిన భూగర్భ జలాలతో నిత్యం నీటి కొరతను ఎదుర్కొన్న తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత నీటి కరువు తీరింది. ఈ ఏడేళ్లలో తెలంగాణలో 4.26 మీటర్ల మేర భూగర్భ జల మట్టం పెరుగుదల చోటు చేసుకుందని శనివారం సమాచార శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. 2015 మే నెలలో తెలంగాణలో భూగర్భ మట్టానికి 13.27 మీటర్ల సగటు లోతులో నీరు అందుబాటులో ఉండగా, ఈ ఏడాది అదే సమయానికి 9.01 మీటర్లకు తగ్గింది. భూగర్భ జల శాఖ తాజా విశ్లేషణలో 2017లో 65 శాతం ఉన్న భూగర్భ జలాల వినియోగం ఇప్పుడు 42 శాతానికి తగ్గింది. అంతేకాకుండా రాష్ట్రంలోని 83 శాతం మండలాలు సురక్షిత కేటగిరీలో చేరాయి. మరోపక్క భూ పంపిణీ, గిరి వికాసం, తాగు నీటి వనరుల అన్వేషణ, వాల్టా సర్వేలు, జలశక్తి అభియాన్, ఇసుక తవ్వకాలు, కృత్రిమ నీటి సంరక్షణ నిర్మాణలు, పర్యావరణ అనుమతలకు సర్వేలు, ఎత్తిపోతల పథకాల్లో నీటి లభ్యతపై పరిశోధన జరుగుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో 12,500 పరిశోధనలు చేసి 10,946 చోట్ల నీటి లభ్యతపై సానుకూల సిఫారసులు చేసింది. అలాగే రాష్ట్రంలోని దళితులు, గిరిజనులకు స్పెషల్ కాంపొనెట్ కింద 2,885 చోట్ల బావులు, ట్యూబ్ బావులు వేసేందుకు సిఫారసు చేయగా, 4,500 మందికి ప్రయోజనం కలిగి 6,615 హెక్టార్లకు సాగు నీరు అందుతోంది. రాష్ట్రంలో 3,400 ఫిజో మీటర్ల ద్వారా భూగర్భ జలాల నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తోంది. నీటి మట్టాల పర్యవేక్షణ సాంద్రత జాతీయ స్థాయిలో 140 స్క్వేర్ కిలోమీటర్ల నెట్ వర్క్ వెల్ ఉండగా, రాష్ట్రంలో 64.59 ఉంది. తాగు, సాగు నీటి భూగర్భ జలం నాణ్యతను నిర్ధారించేందుకు ఏడాదిలో మే, నవంబర్‌లో విశ్లేషణ జరుగుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో 9,942 శాం పిల్స్ సేకరించి, నాణ్యతను నిర్ధారించారు. సీఎం దిశా నిర్దేశంలో మరింత సమర్థవంతంగా భూగర్భ జలశాఖ పనిచేస్తున్నట్లు సమాచార శాఖ పేర్కొంది.




# ఒడిశా టు మహారాష్ట్ర వయా హైదరాబాద్ గంజాయి స్మగ్లింగ్

## ఎంజిబిఎస్‌లో 44 కిలోలతో పట్టుబడిన వృద్ధురాలు!

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా గంజాయి స్మగ్లింగ్ యధే చ్ఛగా జరుగుతోంది. ఈ క్రమంలో మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఇమ్లీబన్ బస్ స్టేషన్)లో మహారాష్ట్రకు చెందిన 60 ఏళ్ల వృద్ధురాలు 44 కిలోల గంజాయితో పోలీసు లకు దొరికిపోయింది. ఈ క్రమంలో మరో బడా స్మగ్లర్ పారిపోయాడు. దీనికి సంబంధించిన వివరాలను తూర్పు మండల డిసిపి సునీల్‌దత్ మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే ప్రాంతానికి చెందిన రాహుల్ కొకటే అనే వ్యక్తి బడా గంజాయి స్మగ్లర్. ఒడిషాలోని మల్కన్‌గిరి అడ వుల్లో కొందరు సాగుచేసే గంజాయిని ఇత ను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ వాటిని ప్రైవేటు లేదా ఆర్టీసీ బస్సులో అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తాడు. తన వెంట మహిళలు లేదా వృద్ధులను తీసుకు వె ళ్లి వారి ద్వారా గంజాయిని తెలివిగా ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని పలు ప్రాం తాలకు రవాణా చేస్తుంటాడు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని ప ర్భని ప్రాంతానికి చెందిన లక్ష్మీభాయి (60) అనే వృద్ధురాలిని కొన్ని రోజుల క్రితం ఒడిషాలోని మల్కన్‌గిరికి తీసుకువెళ్లాడు. అనంతరం రెండేసి కిలోల చొప్పున గంజా యిని ఒక్కోప్యాకెట్‌లో వుంచాడు. ఇలా 22 ప్యాకెట్లలో 44 కిలోల గం జాయిని వుంచి మల్కన్‌గిరినుంచి ఎపి మీదుగా గురువారం బయలుదేరి ఎపి మీదుగా శుక్రవారం ఎంజిబిఎస్‌కు వచ్చారు. ఎంజిబిఎస్‌లో అప్పటికే నిఘా వుంచిన అఫ్జల్‌గంజ్ పోలీసులు ప్లాట్ నంబర్ 58 వద్ద లక్ష్మీ భాయి అను మానాస్పదంగా వుండగా అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఆమె వద్ద వున్న సంచులను తనిఖీచేయగా అందులో 44 కిలోల గంజాయి పట్టుబడింది. ఆమెపై నార్కోటిక్ సెక్షన్‌కింద కేసు నమోదుచేసి అరెస్టు చేశా రు. పట్టుబడ్డ గంజాయి విలువ మూడున్నర లక్షల రూపాయలు వుంటుంది.

# ఎంపిగా పోటీ చేయడం లేదు: సినీనటుడు నాగార్జున

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** విజయవాడ పార్లమెంట్ సభ్యునిగా తాను పోటీ చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున స్పష్టం చేశారు. తన తాజా సినిమా ది ఘోస్ట్ ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో శనివారం మీడియా ముందుకు వచ్చిన నాగార్జున విజయవాడ ఎంపిగా పోటీ చేయనున్నట్లు వస్తున్న వార్తలపై స్పందించారు. ఎన్నికలు వచ్చిన ప్రతీసారీ తాను పోటీచేస్తున్నాననే ప్రచారం జరుగుతోందని తెలిపారు. తాను ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయడం లేదని తేల్చి చెప్పారు. తాను ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానన్నారు. మంచి కథ ఏదైనా వస్తే పొలిటికల్ లీడర్‌గా నటిస్తాను తప్ప రాజకీయాల్లోకి రానని తెగేసి చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయము : జడ్చర్ల
కొటేషన్ ప్రకటన
కొటేషన్ ప్రకటన నెం. E/నీటి సరఫరా కొటేషన్/2022, తేది : 30.09.2022
దిగువ జాబితాలో తెలుపబడిన ఐటమ్‌ల కోసం పేరొందిన సంస్థలు/ఏజెన్సీల నుండి సీల్డు కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నవి.
వ.నెం. (1) ఐటమ్ పేరు: 2"x4" GI కప్లింగ్ సరఫరా మరియు డెలివరీ, పరిమాణం : 1 నెం. (2) MRF సరఫరా మరియు డెలివరీ, 1 నెం. (3) 1/2" C1 ట్యాబ్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (4) డబుల్ సైడ్ యాక్స్ బ్లేడ్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (5) 1 ఫేజ్ స్టార్టర్ సెట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (6) ప్రివెంటర్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (7) 50 MFD కండెన్సర్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (8) ఆన్/ఆఫ్ బటన్ సెట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (9) 100 A కిట్ కాట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (10) 63 A కిట్ కాట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (11) 3 ఫేజ్ ఫుట్ కిట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (12) MS వైర్ 7/20 సరఫరా మరియు డెలివరీ 1 సెట్ (13) కటింగ్ ప్లెయిర్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (14) 2 ఇన్ 1 స్క్రూ డ్రైవర్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (15) MT ప్యానెల్ బాక్స్ సరఫరా మరియు డెలివరీ (చిన్నది) 1 నెం. (16) 2" అడాప్టర్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (17) 110 మిమీ. PVC C1 జాయింట్ సెట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (18) 1/2" G1 కప్లింగ్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (19) రబ్బర్ షీట్ సరఫరా మరియు డెలివరీ 1Kg. (20) ప్యాకింగ్ రోప్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (21) 4" నట్ బోల్ట్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (22) 1 1/4x1" R బుష్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (23) 2" ఎల్బో సరఫరా మరియు డెలివరీ 1 నెం. (24) 2" G1 బెండ్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (25) రిలే సరఫరా మరియు డెలివరీ 1 నెం. (26) 3 ఫేజ్ M. కాయిల్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (27) 5వే టన్నెల్‌పోటి సరఫరా మరియు డెలివరీ 1 నెం. (28) 1 ఫేజ్ M కాయిల్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (29) ఓల్టేజ్ ప్రెస్ బటన్ సరఫరా మరియు డెలివరీ 1 నెం. (30) 1.0 చ.మిమీ. M/s వైర్ సరఫరా మరియు డెలివరీ 1 కాయిల్. కొటేషన్ల స్వీకరణకు చివరి తేది 03.10.2022న సా.5.00గం.లు. పై ఐటంల కొటేషన్‌ను కమిషనర్, జడ్చర్ల మునిసిపాలిటీ వారి చిరునామా పై పంపవలెను. మరిన్ని వివరములను మునిసిపల్ కమిషనరు, (7337351867)/మునిసిపల్ ఇంజనీరు (7331109835) నుండి కార్యాలయ వేళలయందు పొందవచ్చును. కమిషనరు, జడ్చర్ల వారికి ఏదేని లేదా అన్ని కొటేషన్లను అంగీకరించు లేదా తిరస్కరించు అధికారము గలదు.
DIPR.No.7466-PP/CL/Advt/1/2022-23 తేదీ: 01.10.2022 సం/-. కమిషనర్, జడ్చర్ల మునిసిపాలిటీ.

దేశంలో నైరుతి రుతుపవనాల కాలంముగిసి, ఈశాన్య రుతుపవనాల సీజన్ ప్రారంభమవుతోంది. జూన్ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాలు, అక్టోబర్ 1 నుండి డిసెంబరు నెలాఖరు వరకూ ఈశాన్య రుతుపవనాల సీజనుగా లెక్కకడతారు. జూన్ నెలలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలుకొన్ని రాష్ట్రాల్లో అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో దాని ప్రభావంకనిపించలేదు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాల ఆగమన నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య రుతుపవనాల సమయంలో కురిసే భారీ వర్షాల కారణంగా ఏర్పడే వరద ముప్పు సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమిళనాడు తదితర రాష్ట్రాలు సిద్ధమయ్యాయి. నైరుతి రుతుపవనాల కారణంగా తెలుగురాష్ట్రాల్లో సంతృప్తికరమైన వర్షాలుకురిసి రిజర్వాయర్లు, చెరువులు నీటి కళను సంతరించుకున్నాయి. ఈ సీజన్‌లో దేశంలోని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలతో ఉధృతమైన వరదలతో కకావికలం కాగా, లక్షలాది మంది వరదల కారణంగా నిరాశ్రయులయ్యారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజనులో కొన్నిచోట్ల ఎక్కువ, మరికొన్నిచోట్ల తక్కువగాను వర్షాలు కురుస్తూ వాతావరణంలో అనూహ్యమైన మార్పులు సంభవించాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ నైరుతి రుతుపవనాల సీజన్ మొత్తంలో గతంలో ఎన్నడూలేని విధంగా అధికవర్షాలు కురిశాయి. ఈ రెండు రాష్ట్రాల్లో వర్షాలు వ్యవసాయానికి ఊపిరిపోశాయి. అయితే కొన్నిచోట్ల అతిభారీ, కుండపోత వర్షాలతో అన్నదాతల ఆశలపై నీళ్లుచల్లాయి. వరదలు కారణంగా వివిధ ప్రాంతాల్లో పంటలు దెబ్బతిని రైతులు భారీగానష్టాలను చవిచూడాల్సి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంకంటే మించిన వర్షపాతం నమోదు కావడం విశేషం. వీటిలో ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మాత్రం సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రిక్డాయింది.

# ఆశ, నిరాశల మధ్య నైరుతి నిష్క్రమణం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ ఆశ, నిరాశా జనకంగా ముగిసింది. ఈ రుతుపవనాల సమయంలో అంటే జూన్ 1వ తేదీ నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకూ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో సాధారణం కంటే మించి వర్షాలు కురియగా, మరికొన్ని రాష్ట్రాల్లో లోటు ఏర్పడింది. ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయం, దానిపై ప్రత్యక్ష, పరోక్షంగా ఆధారపడిన పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, సేవా రంగాలకు నైరుతి రుతుపవనాలు మంచి ఊపునిచ్చాయి. దేశంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రస్తుతం తెలంగాణతోపాటు, దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో గాలి దిశ మారి ఈశాన్య రుతుపవనాల రాక ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశంలో సగటు వర్షపాతం కంటే 7శాతం ఎక్కువగా నమోదైంది. అయితే ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, త్రిపుర, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. వివిధ రాష్ట్రాలతోపాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో సాధారణం కంటే మించి అత్యధిక వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాల సమయంలో దేశవ్యాప్తంగా సగటు సాధారణ వర్షపాతం 865 మిల్లీ మీటర్లు కాగా, 7శాతం అధికంగా 921.7 మిల్లీ మీటర్లు నమోదైంది. తెలంగాణలో సాధారణ వర్షపాతం 721.2 మిల్లీకు గాను 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 515 మిల్లీ మీటర్లకు 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. మరోపక్క మణిపూర్ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 1033 మిల్లీ మీటర్లుకు గాను 47 శాతం లోటుతో 543.2 మిల్లీ మీటర్లు, మిజోరంలో 1617.3 మిల్లీమీటర్లకు 22 శాతం లోటుతో 1264.1 మిల్లీ మీటర్లు, త్రిపురలో 1384.8 మిల్లీ మీటర్లుకు 24 శాతం లోటుతో 1056.7 మిల్లీ మీటర్లు, జార్ఖండ్‌లో 1018.3 మిల్లీ మీటర్లకు 21 శాతం లోటుగా 803.9 మిల్లీ మీటర్లు, బీహార్‌లో 987.9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను, 31 శాతంలోటు ఏర్పడి 879 మిల్లీ మీటర్ల మేర నమోదైంది. ఈ రుతుపవనాలు సకాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోకి ప్రవేశించడం, అన్ని ప్రాంతాల్లోనూ సమృద్ధిగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ పంటల సాగు జోరుగా సాగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఆర్థిక రంగానికి పెద్ద చోదక శక్తిగా నిలిచాయి. జూన్ నుండి సెప్టెంబర్ నెల వరకూ నాలుగు నెలల పాటు నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు కురిపించాయి. రుతుపవనాలకు



అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాలు జతకలవడంతో ఈ కాలంలో రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తుండగా, ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఎండ కాస్తున్న సమయంలో అప్పటికప్పుడు కారుమేఘాలు ఏర్పడి కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాల కాలంలో 33 జిల్లాలకు కేవలం 2 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన 31 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్ర సగటు సాధారణ వర్షపాతం 721.2 మిల్లీ మీటర్లు కాగా, 52 శాతం అధికంగా 1098 మిల్లీ మీటర్లు రికార్డయింది. జూన్ నెలలో 129.3 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 150.6 మిల్లీ మీటర్లు, జూలైలో 244.4 మిల్లీ మీటర్లకు 539.9 మిల్లీ మీటర్లు, ఆగస్టులో 219.6 మిల్లీ మీటర్లకు 186.2 మిల్లీ మీటర్లు, సెప్టెంబర్ నెలలో 127 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 180 మిల్లీ మీటర్ల నమోదైంది. రాష్ట్రంలోని నారాయన్‌పేట్, ములుగు, సిద్దిపేట్, సిరిసిల్లా, కరీంనగర్, భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రికార్డయింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో సాధారణ వర్షపాతం, మిగిలిన జిల్లాలో అధిక వర్షపాతం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో తెలంగాణలో రికార్డు స్థాయిలో కుంభవృష్టిగా వర్షాలు కురిశాయి. గత 10 ఏళ్లలో సెప్టెంబర్ నెలలో ఎన్నడూ లేనంత అత్యధిక వర్షపాతం నమోదైంది. ఆ నెల 10వ తేదీన ఉదయం 8.30 గంటల నుండి 11వ తేదీ ఉదయం 8.30 గంటల వ్యవధిలో కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లిలో అత్యధికంగా 351 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఇంతకు ముందు అత్యధికంగా 2019 సెప్టెంబర్ 18వ తేదీన నల్లగొండలో 218 మిల్లీ మీటర్లు కురిసింది. తెలంగాణలో 1908 సంవత్సరం నుండి ఇప్పటి వరకూ 24 గంటల వ్యవధిలో అత్యధిక వర్షం ఖమ్మం జిల్లా కోహెడ్‌లో 1996 జూన్ 17వ తేదీన 675 మిల్లీ మీటర్లు, రెండో అత్యధిక రికార్డు 1983 అక్టోబర్ 6న నిజామాబాద్‌లో 355 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. ఈ నైరుతి రుతుపవనాల కాలంలో భాగ్యనగరం హైదరాబాద్ భారీ వర్షాతో పలుమార్లు జలమయం అయింది. చాలా ప్రాంతాలు కేవలం గంటల వ్యవధిలోనే నీట మునుగుతున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా మహానగరంలోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. మళ్లీ క్లియర్ అవ్వడానికి గంటల సమయం పడుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరగంట వర్షానికే హైదరాబాద్ మహానగరం అల్లాడుతోంది. రోడ్లపైకి వరద, ఇళ్లలోకి బురద చేరడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో జోరు వానలు కురవడంతో రహదారులపైకి వరద నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, రహదారుల పైకి, ఇళ్లల్లోకి వరద నీరుచేరడంతో నగర ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వర్షపాతం 515మిల్లీ మీటర్లకు గాను 9 శాతం ఎక్కువగా 563.8 మిల్లీ మీటర్లు రికార్డు అయింది. ముఖ్యంగా వైఎస్సార్ జిల్లా, కర్నూలు, విశాఖపట్నం, ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సాధారణం కంటే స్వల్ప లోటు ఏర్పడింది. కాగా నైరుతి రుతుపవనాలు తిరోగమనానికి తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అలాగే కోస్తా నుండి బంగాళాఖాతం మీదుగా ఉత్తర అండమాన్ సముద్రం వరకూ ద్రోణి విస్తరించింది. కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం వీటి ప్రభావంతో తెలంగాణలోని మహబూబ్‌నగర్, సూర్యాపేట్, హైదరాబాద్ వివిధ జిల్లాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. నైరుతి రుతుపవనాల తిరోగమన సమయంలో కొన్ని చోట్ల వేసవిలా ఎండలు మండిపోతే, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. మొత్తంగా ఈ నైరుతి రుతుపవనాల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఆశానకంగా వర్షాలు కురిశాయి. ●

---

రాజస్థాన్

# .. కప్పలో తుఫాను

**ఎ.వి.వి ప్రసాద్**

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎన్నిక పార్టీని కొత్త సంక్షోభంలోకి నెట్టివేయడం చూస్తే, తెలివితేటలున్న వారు ఎక్కువగా ఉన్నా ఎటువంటి సమస్యలు వస్తాయో తేలికగా అర్థమవుతుంది. లేక, లేక ఇంతకాలానికి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక ప్రకటించడమేమిటి? అది కొందరి రాజకీయ భవిష్యత్తుకు చివరి వాక్యం కావడమేమిటి? అనిపిస్తుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా అశోక్ గెహ్లాట్ తన పనితాను చేసుకువెడుతున్నారు. ఎవరి విషయంలోను అనవసరంగా జోక్యం చేసుకోరనీ, పెద్దమనిషి తరహాలో వ్యవహరిస్తారనీ ఆయనకు మంచిపేరే ఉంది. అంతేగాక గతంలో రాజీవ్ గాంధీకి, ఇప్పుడు సోనియా, రాహుల్ గాంధీలకు కూడా ఆయన అత్యంత 'విశ్వాస పాత్రు'డైన నాయకుడే. అందుకే, అధ్యక్ష ఎన్నిక షెడ్యూలు ప్రకటించగానే, అశోక్ గెహ్లాట్‌కే తొలుత పార్టీ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సరిగ్గా సమస్య కూడా అక్కడే మొదలయింది. గత రెండు వారాలుగా అది రాజుకొని రాజుకొని రకరకాల మలుపులు తిరిగి అశోక్ నోటి వెంట 'నేను పోటీ చేయను' అని చెప్పించింది. పార్టీ అధ్యక్ష పదవికి నేనే తగిన వాడినని ప్రకటించిన అశోక్ తాను పోటీ చేయడంలేదని ప్రకటించడానికి మధ్య దాదాపు వారం రోజులపాటు పెద్ద తుఫానే పార్టీని కుదిపివేసింది. కాంగ్రెస్ అధిష్టానం పిలిచి పార్టీఅధ్యక్ష పదవి ఇస్తానంటే, దానితోపాటు ముఖ్యమంత్రి పదవి కూడా వదలనంటూ గెహ్లాట్ మొరాయించడం ఆయన అతితెలివికి పరాకాష్ట. మూడుసార్లు ముఖ్యమంత్రిగా, నాలుగు దశాబ్దాలుపైగా రాజకీయ జీవితంలో ఎన్నో కీలకపదవులు అధిష్టించిన నేతగా సాధించిన పేరును పణంగా పెట్టి ముఖ్యమంత్రి పదవి కోసమే ఆయన పట్టుపట్టడం ఆశ్చర్యకరమే. యువకుడు, పార్టీలో పట్టు పెంచుకొన్న నేతగా పైకి వస్తున్న సచిన్ పైలట్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం భావించడాన్ని గెహ్లాట్ వ్యతిరేకించడమేగాక తన అనుచరులందరితో కలిసి బాహాటంగానే ప్రదర్శనకు దిగారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం వెనుక సచిన్ పైలట్ కృషి చాలాఉంది. అధిష్టానం ఆయన్నిఅప్పట్లో ఎంతగానో ప్రశంసించింది కూడా. ఆ ఎన్నికలతర్వాత సిఎం ఆయనే అని అంతా అనుకున్నారు. కానీ చివరలో జరిగిన మార్పుల్లో, మళ్లీ గెహ్లాట్‌కే సిఎం పదవి కట్టబెట్టారు. సోనియా, రాహుల్‌ల ఆశీస్సులున్నాయనే ధైర్యంతో సిఎం పదవి కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు సచిన్. గెహ్లాట్ పార్టీ అధ్యక్షుడైతే సిఎం పదవి తనకే లభించవచ్చనే ఆశఉన్న ఆయన అధిష్టానం వద్దమరో ప్రయత్నం చేసి తనవర్గం ఎమ్మెల్యేలనుకూడగట్టారు.



అశోక్ గెహ్లాట్


అయితే ఆయనకు సిఎం పదవి దక్కకుండా పావులు కదిపిన గెహ్లాట్ తనకు జోడు పదవులు ఇవ్వకపోతే, కనీసం తన వర్గీయునికే ఇవ్వాలనే ప్రతి పాదన తెచ్చారు. ఆ రెండింటికి అంగీకరించని అధిష్టానం గెహ్లాట్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసింది. అక్కడితో వివాదానికి ఫుల్‌స్టాప్ పడిఉంటే తాడు తెగేదికాదు. 108 మంది ఎమ్మెల్యేలలో 92మంది పార్టీ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని బహిష్కరించి, తాము విడిగా ఒక సమావేశం జరపడంతో వివాదం కొత్తమలుపు తిరిగి గాలివానగా మారింది. ఆ ఎమ్మెల్యేల వైఖరితో తనకు ఎలాంటిసంబంధం లేదనీ, తన జోక్యం లేదనీ తర్వాత గెహ్లాట్ ప్రకటించినా, దానిని అధిష్టానమేకాదు, సామాన్య కార్యకర్త కూడా నమ్మలేదనే అనిపించింది. ఈలోగా దిగ్విజయ్ సింగ్‌ని, మల్లికార్జున్ ఖార్గేని కూడా అధిష్టానం తెరపైకి తెచ్చింది. చివరికి పోటీలో అధిష్టానం అభ్యర్థిగా ఖార్గే మిగిలారు. పార్టీలో ప్రభావం చూపగల నేతగా దిగ్విజయ్‌కి పేరు ప్రతిష్టలుండడంతో గెహ్లాట్ కంటె దిగ్విజయ్ మేలనే అభిప్రాయం కూడా చాలా మంది నుంచి వినిపించింది. ఈ దశలో గెహ్లాట్‌ను సిఎం పదవి నుంచి కూడా తప్పించవచ్చనే ప్రచారం మొదలయింది. దానితో 'ఉన్నదీపోయె..'అన్నట్టుగా అవుతుందేమోనని భావించిన గెహ్లాట్ సోనియా వద్దకు నేరుగా వెళ్లి క్షమాపణ చెప్పారనే వార్తలు వచ్చాయి. గత గురువారం (22, సెప్టెంబరు) ఆయన సోనియాను కలిసి క్షమాపణ చెప్పారనీ, సిఎం పదవినైనా కొనసాగించమని కోరారనీ వార్తలు వినిపించాయి. అధ్యక్ష పదవికి నామినేషన్ వేయనక్కరలేదని అధిష్టానం చెప్పడంతో తాను విరమించుకొన్నట్లుగా ఆయన పైకి ప్రకటించినా, గట్టిగానే మందలింపులకు గురయ్యారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. చెప్పినట్లు వినకపోతే క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు కూడా తీసుకోవలసివస్తుందని అధిష్టానం ఆయనను హెచ్చరించిందని కూడా తెలుస్తోంది. ఆ తర్వాతే ఆయన తాను విరమిస్తున్నట్లు ప్రకటించారనీ, సిఎం పదవినైనా నిలుపుకొనడానికి ప్రయత్నిస్తున్నారనీ తెలుస్తోంది. అయితే గెహ్లాట్ వ్యవహారంతో విసిగిపోయిన అధిష్టానం ఆయనను మార్చడానికే నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఇదంతా నిజానికి అవసరంలేని సంక్షోభం, గెహ్లాట్ వంటి విధేయుని నుంచి రావలసిన వ్యతిరేకత కాదు. అయితే తాజాసంక్షోభంలో ఆయనపై 'జి-23' గ్రూపు నేతల ప్రభావం పనిచేసి ఉండొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. గెహ్లాట్‌ను తమ గ్రూపులోకి రప్పిస్తే కాంగ్రెస్ అధిష్టానం మరింత బలహీన పడుతుందనే అభిప్రాయం వారిలో ఉండిఉండవచ్చు. కానీ చివరికి గెహ్లాట్‌కే ఎదురుదెబ్బ తగిలేట్లు చేసింది. అనవసరంగా అధ్యక్షపదవినిపోగొట్టుకున్నారు. ఉన్న సిఎంపదవికి కూడా ముప్పువచ్చేపరిస్థితి ఏర్పడింది. తన అత్యాశ తనకే నష్టం కలిగించిందని ఆయన తెలుసుకున్నారో లేదోగాని ఊహించని విధంగా అది కొందరికి ప్రయోజనం కలిగించింది. అనవసరంగా చెలరేగిన తుఫాను గెహ్లాట్‌కు లాభంచేకూర్చకపోగా, సమీకరణాలను మార్చివేసింది. కాంగ్రెస్ అధిష్టానంఇలాంటి తుఫాన్‌లను ఎన్నోఎదుర్కొన్నా, మళ్లీమళ్లీచెలరేగకుండా చూసుకోవడం ఇప్పటి పరిస్థితిలో చాలా అవసరం. ●

రష్యా

# పుతిన్‌కు చేటుతెస్తున్న సైనిక సమీకరణ!

**గన్ని మోహన్**

రష్యా అధ్యక్షుడు పుతిన్ పేరు ఇపుడు ప్రపంచ దేశాల్లో మారుమోగుతోంది. ఓ పక్క ఉక్రెయిన్‌పై దండయాత్రను కొనసాగించేందుకు రష్యా ప్రజల నుంచే సుమారు మిలిటరీలోకి కుటుంబానికి కనీసం ఇద్దరుచొప్పున రావాలన్న ఆదేశాలు జారీచేయడంతో ఇపుడు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ప్రజలంతా ఇతర దేశాలకు వలసలు వెళ్లిపోకుండా 18 నుంచి 50 సంవత్సరాలలోపు వారికి పాస్‌పోర్టులు జారీ, వీసాలు జారీ చేయకూడదని, అలాగే విమాన టికెట్లను సైతం ఇవ్వవద్దంటూ పుతిన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోనే ఉన్న యువత మొత్తం భయాందోళనలకు గురవుతోంది. రష్యా మిలిటరీ ట్రూపులను 1.37 లక్షలకు పెంచడం ద్వారా ప్రజల నుంచే నేరుగా సుమారు 15 లక్షల మందిని ఇపుడు కొత్తగా సైన్యంలోకి తీసుకుని ఉక్రెయిన్‌పై దండయాత్రకు మరింతగా బలగాలను ప్రయోగించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్ పరిధిలోని నాలుగు నగరాలను స్వాధీనం చేసుకున్నామని, రష్యాలో విలీనం చేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇకపై ఉక్రెయిన్‌పై ముప్పేటదాడికి సిద్ధం అవుతున్నారు. అందుకు ప్రస్తుతం ఉన్న మిలిటరీ బలగాలు సరిపోవనుకున్నారో ఏమోకానీ రష్యా ప్రజలనుంచే సైనికులు రావాలని పిలుపునివ్వడంతో యువత తమ భవిష్యత్తుపై ఎక్కడలేని ఆందోళనలు వెళ్లగక్కుతున్నారు. సైనిక వలంటీర్లతోపాటు శాశ్వత ప్రాతిపదికన నియామకాలు కూడా చేపట్టాలని క్రెమ్లిన్ వర్గాలు ఆదేశాలు జారీ చేయడంతో ఇపుడు దేశంలోని యువత టూరిస్టు వీసాలు చేజిక్కించుకుని ఇతర దేశాలకు వలసలు పోతున్నారు. మరికొందరయితే వికలాంగులుగా మారితే సైన్యంలో చేరిక నుంచి తప్పించుకోవచ్చని కాళ్లుచేతులు విరగ్గొట్టుకునేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇంకొందరయితే కావాలనే అనారోగ్యం బారినపడుతూ సైన్యంలో చేరికల నుంచి తప్పించుకుంటున్నారు. తమ దేశ అధ్యక్షుడు ఆధునిక నియంతగా వ్యవహరిస్తున్నాడని, పాలన యంత్రాంగం మెరుగుపరిచి ప్రజలకు సంక్షేమాన్ని మరింత పెంచాల్సిందిపోయి ప్రజలను పీడిస్తూ ఏకపక్ష దండయాత్రలతో ప్రజలను సైన్యంలోకి రమ్మనడం ఎంతవరకూ సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. దేశ పరిరక్షణ కోసం ఆయుధాలు చేపట్టడం మంచి సాంప్రదాయమని, పొరుగుదేశంపై దండెత్తేందుకు సైన్యంలోకి రావాలంటూ పిలుపు నివ్వడం వంటివి రష్యా పాలకుల నియంత పోకడలను స్పష్టం చేస్తున్నాయని చెపుతున్నారు. ఈ చేరికలతో రష్యా మిలిటరీ సిబ్బంది మొత్తం



పుతిన్

20,39,758 మందికి పెరుగుతారు. 11,50,628 ట్రూపులు ఉంటాయి. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే 19,02,758 మందివరకూ ఉన్నట్లు తేలింది. 2018 ప్రారంభంలో 10,13,628 ట్రూపులున్నట్లు అంచనా. ఉక్రెయిన్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక సైనికచర్యకు ప్రజల నుంచే వలంటీర్ సైనికులు కావాలని ముందే పిలుపు నిచ్చారు. అంతకు ముందు మిత్రదేశాలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వస్తే ఆయుధాలిస్తామని పుతిన్ ప్రకటించారు. అందుకు అనుగుణంగానే చెచెన్యా నుంచి వలంటరీ సైనికులు కొందరు సైన్యంలో చేరారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అలాంటి సహకారం అందించకపోయినా పరోక్ష మద్దతును ప్రకటిస్తున్నాయి. 18 నుంచి 27 ఏళ్ల వయసున్న యువత మిలిటరీలోకి రావాలని ఆరోగ్య కారణాలపైకానీ, లేదా యూనివర్సిటీలు ఇచ్చే సర్టిఫికేట్లతో వచ్చినవారిని మినహాయించి అందరినీ తీసు కోవాలని ఆదేశాలు జారీచేసింది. రష్యా మిలిటరీకి ఇప్పటికే నాలుగు లక్షల కాంట్రాక్టు సైనికులు ఉన్నారు. వారిలో 1.47 లక్షలమంది క్షేత్రస్థాయి సైనికులున్నారు. ఇక ఆఫీసర్లు, నాన్‌కమిషన్ అధికారులు వంటి వారితో కలిపితే కాంట్రాక్టు విభాగంలోనే 2.70 లక్షల మందికిపైగా ఉన్నట్లు అంచనా. ఇపుడు పుతిన్ జారీ చేసిన తాజా ఆదేశాలు వెలువడిన వెంటనే లక్షమందికిపైగా నూనూగు మీసాల యువత దేశం విడిచివెళ్లిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగుతున్నా ఉక్రెయిన్‌కు నాటో దేశాల మద్దతు బలంగా ఉండటంతో ఎక్కడా ఆదేశం వెనక్కి తగ్గడంలేదు. రష్యాకు ధీటుగా ఎదుర్కొంటున్నది. అయినా పుతిన్ యుద్ధం కొనసాగిం పునకే ప్రాధాన్యతనిచ్చారు. ఇందుకోసం ప్రజల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బలవంతంగా మిలిటరీ లోకి చేర్చుకోవాలన్న ఆదేశాలు ఆదేశ ప్రజలకు పుతిన్‌పై ఏవగింపును పెంచుతున్నాయి. ఈ సైనిక సమీకరణపై ఆందోళనలకు దిగినవారిని అక్కడికక్కడే అరెస్టులు చేసి నిర్బంధంలో ఉంచుతున్నారు. రైతులను కూడా సైన్యంలోకి తీసుకోవడంవల్ల ఆహార సంక్షోభం ఏర్పడుతుందని నిపుణుల అంచనా. రైతుల కుటుంబాల నుంచి సైతం సైన్యంలోకి రావాల్సిందేనని వారికి నోటీసులు పంపిస్తున్నారు. పుతిన్ నాజీ నిర్ణయాల వల్ల దేశం నుంచి ఇప్పటివరకూ లక్షమందికిపైగా యువత ఇతర దేశాలకు వెళ్లిపోయారు. అత్యధిక మంది యువత అయితే కాళ్లూ, చేతులు విరగ్గొట్టుకుని మరీ కొందరు కావాలని దివ్యాంగులుగా మారి సైన్యంలో చేరడం నుంచి తప్పించుకుంటున్నారు. ఏదిఏమైనా పుతిన్ బలవంతపు సైనిక సమీకరణ ఆదేశాలు ఇపుడు ఆ దేశ ప్రజల్లోనే పుతిన్‌పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచుతున్నాయి. అయినా కూడా పుతిన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. ఉక్రెయిన్‌ను మొత్తం రష్యాలో విలీనం చేసుకోవడం ద్వారా పాత సోవియట్ రష్యా కూటమిని పునరుద్ధరించాలన్న దృఢసంకల్పం స్పష్టం అవుతున్నదని పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. ఇపుడు పుతిన్ వైఖరిపై నాటో దేశాలు ఏవిధంగా స్పందిస్తాయన్నదే అంతుబట్టకుండా ఉంది. ●

---

# సత్యం, అహింసలే సమసమాజ సూత్రాలు

**పీలి కృష్ణ**

సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు కొంత మంది ఇంటిపేరో, ఊరికొక్క వీధిపేరో కాదు గాంధీ, కరెన్సీ నోట్లమీద, నడిరోడ్డు మీద మనం చూస్తున్న బొమ్మ అంతకన్నా కాదు. భరతమాత తలరాతను మార్చిన విధాత గాంధీ. తరతరాల యమయాతన తీర్చిన వరదాత గాంధీ అన్నట్లుగా తను బతికిన తీరు చూస్తే 'కర్మయోగమే జన్మంతా.. ధర్మక్షేత్రమే బతుకంత అనే విషయం అర్థమవుతుంది. సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమర దారిని చూపిన క్రాంతి! తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛా బాణుడి ప్రభాతకాంతి గాంధీ. పదవులు కోరని పావని మూర్తి. హృదయాలేలిన చక్రవర్తి. ఇలా గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే. యావత్ భారతాన్ని ఏకధాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించడంలో గాంధీ కీలకపాత్ర పోషించి దేశంపై చెరగని ముద్ర వేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలగా నిలబడి, ఆచరించి భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనదైన ముద్ర వేశారు. మహోన్నత వ్యక్తిగా అవతరించారు. మహాత్ముడి జన్మదినమైన అక్టోబర్ 2వ తేదీని ఐక్యరాజ్యసమితి 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. అంటే ఆ మహాత్ముడు చేసిన సేవలు, త్యాగాలు ఎంత గొప్పవో మనకు అర్థమవుతుంది. ఇది మనదేశ ప్రజలకు చాలా గర్వకారణం. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో మొదటి వరుసలో నిలిచే మహానుభావుడు. ఈ ప్రపంచానికి సత్యాగ్రహం, అహింస అనే పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహానుభావుడు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేం. తెలంగాణ సాయుధ పోరాటాన్ని చూసినా, షేక్ అబ్దుల్లా నాయకత్వంలో కశ్మీర్ ప్రజల పోరాటాన్ని చూసినా ఆనాటి దేశంలో తలెత్తిన అనేక జమీందారీ వ్యతిరేక పోరాటాలు చూసినా, మొత్తంగా బ్రిటిష్ వ్యతిరేక పోరాటాలను చూసినా హింసనే కనిపిస్తుంది. కానీ శాంతియుతంగా పోరాడటంతోనే ఉద్యమం సామాన్య జనంలో విస్తరిస్తుంది. అనంతరం పదులు, వందలు, వేలు, లక్షల్లో మందిపాల్గొంటారు అనేది గాంధీ బలంగా నమ్మి అహింస మార్గంలో ప్రాణనష్టం జరగదు. ఇది అద్భుతమైన ఆయుధం అని చెప్పిన మహనీయుడు. గుజరాత్‌లోని పోరుబందర్‌లో 1869 అక్టోబరు 2న జన్మించాడు. తండ్రి కరంచంద్ గాంధీ, తల్లి పుత్లీబాయి. ఆచార వ్యవహారాలు పాటించే సంప్రదాయ కుటుంబంలో పుట్టారు గాంధీ. చిన్నతనం నుంచి అబద్ధాలు చెప్పడానికి ఇష్టపడేవాడు కాదు. పెళ్లి అంటే ఏంటో పెద్దగా తెలియని వయసులోనే గాంధీకి కస్తూర్బాయితో వివాహమైంది. చదువులో గాంధీ సాదాసీదా విద్యార్థి. మొదటగా పోరబందర్‌లోను, తర్వాత రాజ్‌కోట్‌లో ఆయన విద్యాభ్యాసం సాగింది. 19ఏళ్ల వయసులో గాంధీకి న్యాయశాస్త్ర విద్య అభ్యసించాలనే పట్టుదల కలిగింది. వెంటనే ఇండియా నుంచి ఇంగ్లాండ్‌కు వెళ్లి తన విద్యను కొనసాగించాడు. బ్రిటన్ వెళ్లేటప్పుడు తల్లికి ఓ మాట ఇచ్చారు గాంధీ. ఎట్టి పరిస్థితుల్లోను తాను మందు తాగనని, మాంసం ముట్టనని, అమ్మాయిలకు దూరంగా ఉంటానన్నదే ఆ ప్రతీన. 1891లో న్యాయవాద విద్యలో పట్టభద్రుడై గాంధీ తిరిగి భారత్‌కు వచ్చాడు. ముంబై రాజ్‌కోట్‌లో న్యాయవాద వృత్తి కొన్నేళ్లు చేసి అది ఇష్టంలేక 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఓ కంపెనీలో పనిచేసేందుకు ఆయన అక్కడకు వెళ్లాడు. ఏడాది కాంట్రాక్టు మీద వెళ్లిన ఆయన ఏకంగా 21ఏళ్లపాటు అక్కడే గడిపాడు. తెల్లవాడు కానందువల్ల గాంధీ అక్కడ అనేక అవమానాలు ఎదుర్కొన్నారు. రైలుబండి మొదటి తరగతి నుంచి బయటకు గెంటారు తెల్లవారు. హోటళ్లకు రానివ్వలేదు. జాతి వివక్షను ఎదిరించి పోరాడటానికి మార్గం చూపింది. అస్పృశ్యత, కులవివక్ష, మత విద్వేషాలకు ఆయన ఎదురు నిలిచిపోరాడాడు. అనంతరం 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ సంఘటన గాంధీని బాగా కలచి వేసింది. ఈ దారుణ మారణకాండలో జనరల్ డయ్యర్ 400 మంది పౌరులను పొట్టన పెట్టుకున్నారు. సత్యాగ్రహం, అహింసా అనే మార్గాలు వద్దంటూ అనేక మంది గాంధీ విధానాలకు ఎదురుతిరిగింది అప్పుడే. అయినా వెనక్కు తగ్గలేదు. తాను ఆచరించిన మార్గాల ద్వారానే స్వరాజ్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మి పిలుపునిచ్చేవాడు. 1921లో జాతీయ కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడిగా



నేడు మహాత్మాగాంధీ జయంతి

*గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగా ప్రాధాన్యత ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాం తాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం.*

గాంధీ ఎన్నికయ్యారు. 1934లో గాంధీపై మూడుసార్లు హత్య ప్రయత్నాలు జరిగాయి. అహింసా పద్ధతిని పాటిస్తూ దేశానికి స్వాతంత్ర్యం రాకుండా గాంధీ అడ్డుకుంటున్నారనేది అతివాదుల మాట. వారికి విప్లవ కారుల సాయంఅందింది. అయినా అహింసా పద్ధతిని వీడలేదు మహాత్ముడు. 1933 మే 8 నుంచి 21 రోజుల పాటు నిరహారదీక్ష చేశారు గాంధీజీ. 1983లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాష్ చంద్రబోస్‌తో గాంధీకి తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. బోస్‌కు అహింసా పద్ధతి నచ్చలేదని గాంధీ భావన. మరోసారి బోస్ కంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నకవడాన్ని గాంధీ జీర్ణించుకోలేకపోయారనే వాదనుంది. తర్వాత వచ్చిన పరిణామాలతో బోస్ కాంగ్రెస్‌కు దూరమయ్యారు. విదేశీ వస్తువుల బహిష్కరణ, నూలు వాడడం, ఖద్దరు ధరించడం, బ్రిటిష్ విద్య, వారి సత్కారాలను తిరస్కరించడం, ప్రజలెవరు పన్నులు కట్ట వద్దనీ గాంధీ పిలుపునిచ్చారు. ఈ ఫలితంగా ఉద్యమంలో క్రమ శిక్షణ పెరిగింది. మహిళాలోకం కొంగు బిగించింది. వాడవాడలా ఉవ్వెత్తున నినదించింది. మరోవైపు సహాయ నిరాకరణ ఉద్యమం పతాకస్థాయికి చేరుకుంది. 1942లో వచ్చిన క్విట్ ఇండియా ఉద్యమం ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. దేశవ్యాప్తంగా ఊరేగింపులు, అరెస్టులు, ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఫలితంగా 1942ఆగస్టు9న గాంధీతోపాటు కాంగ్రెస్‌కార్యవర్గం అరెస్టు అయ్యారు. గాంధీ రెండేళ్ల పాటు పూణె జైలులో గడిపారు. గాంధీ ఆరోగ్యం బాగా దెబ్బతిన్నంది. అనారోగ్య కారణంగా మహాత్మను 1944లో విడుదల చేశారు. ఆయనతోపాటు లక్షకు పైగా ఉద్యమకారులు బయటకువచ్చారు. భారత్‌కు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా భావించారు ప్రజలు. 1946లో వచ్చిన బ్రిటిష్ కేబినెట్ మిషన్ ఏ ప్రాతిపదికన దేశం ఇవ్వాలని అడిగింది. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించడాన్ని గాంధీ ఒప్పుకోలేదు. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధానమంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ, ముస్లింల మధ్య మరింత చిచ్చు రాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. దేశ విభజనో, అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపునివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. గత్యంతరం లేక దేశ విభజనకు గాంధీ ఒప్పుకున్నారు. భారత్ ముక్కలవడం గాంధీని కుంగదీసింది. 1947 ఆగస్టు 15న దేశమంతా సంబరాలు జరుపుకుంటుంటే గాంధీ మాత్రం కలకత్తాలోని ఒక హరిజన వాడను శుభ్రంచేస్తూ గడిపినాడు. ఇక గాంధీ హత్యకు దారితీసింది హిందు, ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదనుంది. విభజన ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఇవ్వా ల్సిన 55 కోట్ల రూపాయలను ఆ దేశానికి ఇచ్చేందుకు భారత ప్రభుత్వం నిరాకరించింది. దీన్నివ్యతిరేకించారు గాంధీ. అంతటితో ఊరుకోలేదు. మతహింస ఆపాలని, పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి దిగారాయన. ఎవరెన్ని చెప్పినా మానలేదు. చివరకు ప్రభుత్వం దిగొచ్చి పాకిస్థాన్‌కు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. ఈ మొత్తం వ్యవహారంలో గాంధీపట్ల కొందరికి ద్వేషం పెరిగింది. గాంధీ పాకిస్థాన్‌కు ముఖ్యంగా ముస్లింలకు వత్తాసు పలుకుతున్నారని భావించారు. ఇదే పరిస్థితి ఇకముందు కొనసాగితే భారత దేశానికే ప్రమాదమనేంతగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారమే గాంధీ హత్యకుకారణం అయింది. 1949జనవరి 30న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. ఆ రోజు సాయంత్రం ఢిల్లీలోబిర్లానివాసం వద్దప్రార్థనా మందిరానికి వెళ్తుండగా ఆయన్ని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. జగత్తును ప్రభావితం చేసిన ఓ మహాప్రాణం 'హే రామ్' అంటూ అలా అనంత వాయువుల్లో కలిసిపోయింది. గాంధీజీ సిద్ధాంతాలు నేటి పాలకులు, ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం. మహాత్మాగాంధీ ఆశయాలు, ఆయన సిద్ధాంతాలు ఇప్పుడుప్రపంచవ్యాప్తం అయ్యాయి. వివిధ దేశాలలోఆయన విగ్రహాలు ఉన్నాయి. గాంధీజీ పాటించిన అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలు తమకు ఆచరణీయమని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చెప్పారంటే ఎంతగాప్రాధాన్యత ఉందోఇట్టే అర్థమవుతోంది. ఇప్పటి యువతగాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరంఉంది. గాంధీ నమ్మిన అహింస, సత్యం, ధర్మం ఆచరించినప్పుడే ఆయన ఆశయాలకు ఒక అర్థం, పరమార్థం. ●



## రాజ్యసభలో విపక్షనేత పదవి ఎవరికి?
## డిగ్గీరాజా లేదా చిదంబరంల మధ్యే ఉత్కంఠ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** ఎఐసిసి అద్యక్షపదవిరేసులో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి మల్లిఖార్జున్‌ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేత హోదాకు రాజీనామాచేసారు. తన నామినేషన్ పత్రాలను దాఖలుచేసిన మర్నాడే ఖర్గే ప్రతిపక్ష నేత పదవికి కూడా రాజీనామాచేసారు. 80 ఏళ్ల నాయకుడు తన రాజీనామా లేఖను కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు సోనియా గాంధీకి అందచేసారు. ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న ప్రమాణాలను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉదయ్‌పూర్ లో జరిగిన మేధోమధన సదస్సులో చేసిన తీర్మానాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని ఆయన పేర్కొంటూ తన రాజీనామా లేఖను ఎఐసిసి సోనియాకు పంపించారు. ఇపుడు ఖర్గే స్థానంలో సీనియర్ నాయకులు పి.చిదంబరం, దిగ్విజయ్‌సింగ్‌లలో ఎవరో ఒకరు రాజ్యసభలో ప్రతిపక్షనేతగాకొనసాగుతారని అంచనా. ఎఐసిసి పదవికి జరుగుతున్న ఎన్నికలో ఇపుడు పోటీ ఖర్గే, శశిథరూర్‌లమధ్యనే ఉంటుంది.

మూడో వ్యక్తిగా నామినేషన్ దాఖలుచేసిన జార్ఖండ్‌మంత్రి కెఎన్‌త్రిపాఠి నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఖర్గే నామినేషన్ సమయంలోమొత్తం కాంగ్రెస్‌పార్టీకి చెందిన సీనియర్లు అందరూ ఆయన వెంట వచ్చారు. మొత్తం 14 సెట్ల నామినేషన్‌పత్రాలను దాఖలుచేసారు. అశోక్‌గెహ్లోత్, దిగ్విజయ్‌సింగ్, ఎకె ఆంటోని, అంబికాసోని, ముకుల్‌వాస్నిక్‌వంటిసీనియర్లు, జి23 గ్రూపు నేతలు ఆనంద్‌శర్మ, భూపేందర్ హుడా, పృథ్వీరాజ్ చౌహాన్, మనిష్ తివారి తదితరులున్నారు.

# భద్రతామండలిలో రష్యా మళ్లీ వీటో ప్రయోగం
# అక్రమ రిఫరెండమ్‌కు పది దేశాల మద్దతు



**ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 1:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శనివారం ప్రతిపాదించిన రష్యా అక్రమ ఆక్రమణలపై తీర్మానం ఓటింగ్‌కు భారత్ మరోసారి గైర్హాజరు అయింది. అమెరికా, అల్బేనియా దేశాలు రెండూ కూడా ఉక్రెయిన్‌లో నిర్వహించిన అక్రమ రిఫరెండమ్ చెల్లనేరదని వనయతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ క్రెమ్లిన్‌లో నిర్వహించిన భారీ సభలో ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను రష్యాలో విలీనంచేసుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే సమితి భద్రతా మండలిలో ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. భద్రతా మండలిలోశాశ్వత సభ్యదేశంగా ఉన్న రష్యా వీటోప్రయోగించడంతో ఈ తీర్మానం ఆమోదం పొందలేకపోయింది. అయితేభద్రతా మండలిలోని 15 సభ్యదేశాల్లో 10 దేశాలు ఈ తీర్మానానికి మద్దతుపలికాయి. చైనా, గాబోన్, భారత్, బ్రెజిల్ దేశాలు మాత్రం హాజరుకాలేదు. వోటింగ్‌ముగిసిన తర్వాత మండలి శాశ్వత సభ్యురాలురుచిరా కాంబోజ్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌లో ఇటీవలికాలంలో చోటుచేసుకున్న పరిణామాలపై భారత్ ఎంతో ఆందోళనతో ఉందని, ప్రాణహానితో ఎలాంటిపరిష్కారం ఎప్పటికీ లభించబోదని ఆమె చెప్పారు. వెంటనే హింసను వీడాలని, యుద్ధం విరమించి చర్చలతోనే పరిష్కారాన్ని అన్వేషించాలని భారత్ ఎప్పటికీ నమ్ముతుందని అన్నారు. ఎలాంటి వివాదాలు, అభిప్రాయబేధాలను చర్చలతోనే సాధించుకోగలమని ఆమె అన్నారు. శాంతిస్థాపనకు అవసరమైనఅన్ని దౌత్యమార్గాలను భారత్ తెరిచేందుకు సిద్ధమేనని అన్నారు. ఐక్యరాజ్యసమితి మౌలికసూత్రాలకు అనుగుణంగా ఉక్రెయిన్, రష్యా వివాదాన్ని పరిష్కరించాల్సిన తక్షణ బాధ్యత ప్రపంచదేశాలపై ఉందన్నారు. ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్‌నడ మాట్లాడుతూ ఓటింగ్‌కు ముందే రష్యా చట్టవ్యతిరేకమైన రిఫరెండమ్‌ను నిర్వహించిందని విమర్శించారు. మాస్కో ముందస్తు కుట్రతోనే ఈ రిఫరెండమ్ సాయుధ మద్దతుతో నిర్వహించిందన్నారు. రష్యా తుపాకుల సాయంతోనే రిఫరెండమ్ పూర్తిచేసారన్నారు. రానున్న కాలంలో ఉక్రెయిన్‌ప్రజలు తమ దేశంకోసం ప్రజాస్వామ్యం కోసం అలుపెరగని పోరాటంచేస్తారని, అందుకు అమెరికా నిరంతరం మద్దతిస్తుందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలనుసైతం పుతిన్ ఉల్లంఘించారని రెడ్‌స్క్వేర్‌లో సంబరాలు జరుపుకున్నారని, అక్రమ రిఫరెండమ్‌తో విజయం సాధించిన సబంరాలుచేసుకున్నారని లిండా ఆరోపించారు. రష్యా తన బాధ్యతలనుంచి తప్పుకుంటున్నదని ఈ తీరు స్పష్టంచేస్తోందని అమెరికా విమర్శించింది. రష్యా శాశ్వతప్రతినిధి వాస్సిలీ నెబెన్‌జియా మాట్లాడుతూ రిఫరెండమ్‌తోనే ప్రజలు రష్యాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తేలిందని, వారు ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా లేరని వెల్లడించారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలు



### మోహినీ రూపంలో భక్తులను అలరించిన శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబర్ 01 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం వేంకటాద్రిపర్వతంపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి శనివారం ఉదయం మోహినీఅలంకారంలో ముగ్ధమనోహరంగా భక్తులను కటాక్షించాడు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల నుంచి వెలుపలకు పల్లకీపై వచ్చిన శ్రీనివాసుడు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపదమొక్కులవాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపుచిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశాడు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాంమోహనరూపాయ"అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఇక మోహినీ రూపంలో చెప్పవలసిన అవసరం లేదు. తనకు ప్రసన్నులైనవారు మాయనుసులభంగా దాటగలరని ఈ మోహినీ రూపంలో ప్రకటించాడు. ఈ జగత్తునుంచి బయటపడటానికి మోహినీరూపంలో తిరుమల మాఢవీధులలో ఊరేగిన మలయప్ప దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్‌మిశ్ర, తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టి.రాజ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మూరంశెట్టి రాములు,కృష్ణమూర్తి వైద్యనాథన్, మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

### అశేష భక్తజనం మధ్య గరుడునిపై మలయప్ప



**తిరుమల,అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరుడు తన కిష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళ రూపంలో చల్లటి వాతా వరణంలో... శనివారం రాత్రి భక్తులను కటాక్షించాడు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జగన్నా టకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరించారు. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. .గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి దాసుడని స్వామి తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్ర,టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పాల్గొన్నారు.

# రష్యా దళాల దాడుల్లో 20మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**క్వీవ్, అక్టోబరు 1:** ఈశాన్య ఉక్రెయిన్‌ప్రాంతంలో పౌరులను తరలిస్తున్న కాన్వాయ్‌పై రష్యా దళాలు దాడులుజరిపాయి. ఖర్కీవ్ ప్రాంత గవర్నర్ ఓలె సైనీహుబోవ్ శనివారం జరిపిన ఈ దాడి అమానుషమని ఈ క్రూరత్వాన్ని సభ్యసమాజం ఎన్నటికీ సహించబోదని పేర్కొన్నారు. కుపినాస్కీ జిల్లాలో ఈ పౌరుల తరలింపు కాన్వాయ్ నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు. ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాదళాలు మరింతగా ముందుకు సాగుతున్నాయి. గతనెలలో ఉక్రెయిన్‌దళాలు రష్యాదళాలకు తీవ్రస్థాయిలోప్రతిఘటన ఇవ్వడంతో నిలిచిన దాడులు ఇపుడు రష్యాదళాలు మళ్లీ ప్రారంభించాయి. ఈ వారంలోనే బాంబుదాడులు విపరీతంగాపెరిగాయి. నాలుగు ఉక్రెయిన్ప్రాంతాలను విలీనంచేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఇతర ప్రాంతాలపై ఫోకస్‌పెట్టారు. తూర్పు, దక్షిణప్రాంతాలు ఇప్పటికే కొన్ని పూర్తిగాను, మరికొన్ని పాక్షికంగాను రష్యా అధీనంలోకి వెళ్లాయి. అంతకుముందు ఉక్రెయిన్ అణువిద్యుత్‌సంస్థను రష్యాదళాలు ఏకపక్షంగా స్వాధీనంచేసుకున్నాయి. యూరోప్‌లోనే అతిపెద్ద అణువిద్యుత్‌ప్లాంట్‌గా ఉన్న జపోరిఝజియా ప్లాంట్‌ను మాస్కో అక్రమంగా తన పరం చేసుకుందని యూరోపియన్ దేశాలు కూడా ఆరోపించాయి. ఉక్రెయిన్‌వైపునుంచి వస్తున్న తీవ్ర ప్రతిఘటనను పరిగణనలోనికి తీసుకున్న పుతిన్ అవసరమైతే అణు దాడులకుసైతం పాల్పడతామన్న హెచ్చరికలుచేసారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ ఆయన మిలిటరీలు ఇప్పటికీ దండ యాత్రలో రష్యా పరం అయిన ప్రాంతాలను తమవైపునకు లాక్కునేందుకు శతవిధాలా ప్రయత్నాలుచేస్తున్నారు. రష్యా ఆక్రమిత ప్రాంతాలను కూడా తిరిగి తమవైపునకు తీసునే యత్నంలో ఉన్నారు. శనివారం ఉక్రెయిన్‌దళాలు వేలాదిగా రష్యా సైనికులను ముట్టడించినట్లు వెల్లడించాయి. లైమాన్ నగరంలో ఈ ముట్టడిజరిగిందని తెలిపారు. ఇదే సందర్భంగా జెలెన్స్కీ నాటోలోచేరేందుకు మళ్లీ దరఖాస్తును కూడా అందచేసారు. ఇదిలా ఉంటే న్యూక్లియర్‌ప్లాంట్‌లో ఉన్న డైరెక్టర్‌ను కూడా రష్యా దళాలు అదుపులోకి తీసుకున్నాయన్న వార్తలు వెలువడ్డాయి. అయితే ఇప్పటికే ప్లాంట్‌లో అంతర్జాతీయ అణుకూటమికి చెందిన ప్రతినిధులు ఉన్నందున నిర్బంధం మాట వాస్తవం కాదని కూడా వార్తలు వచ్చాయి. అయితే ఉక్రెయిన్ దళాలు లైమాన్‌లో ఐదువేలమంది రష్యా సైనికులను చుట్టుముట్టాయని, లుహాన్స్క్ గవర్నర్ సెర్హీహైదాయి వెల్లడించారు. రష్యాదళాలకు అందించే నిత్యావసరసరఫరాలను మొత్తం స్తంభింపచేసినట్లు లుహాన్స్క్ గవర్నర్ తెలిపారు. అయితే అంతర్జాతీయ సంస్థలుమాత్రం లైమాన్‌ను మళ్లీ ఉక్రెయిన్ తన అధీనంలోకి తీసుకుంటుందని తెలిపారు. ఖర్కీవ్‌కు 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న లైమాన్ ఉక్రెయిన్‌లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది.



రష్యా అధీనంలోకి వెళ్లిందని చెపుతున్న ఈ నగరం సరిహద్దులకు ఉక్రెయిన్ సేనలువెళ్లడంతో రష్యాదళాలు వెనుకంజ వేసినట్లు ప్రత్యక్షప్రసారాలు వెల్లువెత్తాయి.

## ఒక్క రోజులో కరోనా కేసులు 3792, మృతులు 13
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,91,112


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3792 కేసులు నమోదయ్యాయి.13 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,91,112కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,24,164 మంది కోలుకోగా 39,293 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,655కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,21,413కి చేరగా, 79, 69,878మంది వరకు కోలుకున్నారు. 1,48, 343మంది ప్రాణాలు కోల్పోయారు.

## 21దేశాల్లో 30 చైనా అక్రమ పోలీస్‌స్టేషన్లు
## అవి నైపుణ్యశిక్షణ కేంద్రాలని కొట్టివేస్తున్న చైనా

**బీజింగ్, అక్టోబరు 1:** అగ్రరాజ్యంగా నిలిచేందుకు చైనా చేయని ప్రయత్నం అంటూ ఏదీలేదు. సరిహద్దులు ఆక్రమించుకోడానికిసైతం వెనుకాడకుండా కసరత్తులుచేస్తోంది. ఇపుడు తాజాగా ప్రపంచ వ్యాప్తంగా అక్రమంగా తన పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేస్తోంది. ఇప్పటికే 21 దేశాల్లో చైనా పోలీస్‌స్టేషన్లు వెలిసినట్లు తేలింది. ఆదేశాల్లోని శాంతిభద్రతల వ్యవహారాల్లో జోక్యంకూడాచేసుకుంటున్నట్లు తేలింది. తనపరిధిలో తాను లేకుండాచైనా బరితెగింపుపై ఆయా దేశాలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. 21దేశాల్లో చైనా ఇలాంటి 30 అక్రమ పోలీస్‌స్టేసన్లను నిర్మించినట్లు ఒక నివేదిక బయటకు వచ్చింది. చైనా తన ప్రత్యర్థులను ఎదిరించేందుకు అనధికారిక పోలీస్ స్టేషన్లను ఏర్పాటుచేసినట్లు ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం నివేదిక బయటకు వచ్చింది. కెనడా దేశంలో పబ్లిక్‌సెక్యూరిటీ బ్యూరోలకు అనధికారిక పోలీస్ సర్వీస్‌స్టేషన్లు అనుబంధంగా ఉన్నాయని, వీటిలోకనీసం మూడు స్టేషన్లు గ్రేటర్ టొరంటోప్రాంతంలో ఉన్నట్లు ఐఐకె నివేదికలో పొందుపరిచారు. ఈ పోలీస్‌స్టేషన్లతోచైనా కొన్ని దేశాల్లో ఎన్నికలను కూడాప్రభావితంచేస్తోంది. కెనడా మొదలు యుకె, జర్మనీ, స్పెయిన్, ఉక్రెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలుచైనా పోలీస్‌స్టేషన్లవ్యవస్థలతో ఉన్నట్లు నివేదికలో తేలింది. అయితే చైనా మాత్రం ఇవిపోలీస్‌స్టేషన్లు కాదని తీవ్రవాదం ఎదిరించేందుకు జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన వృత్తినైపుణ్యాల శిక్షణాకేంద్రాలని బుకాయిస్తోంది. సొంతదేశంలోనే చైనా ప్రభుత్వం విమర్శలపాలవుతోంది. పలుసంఘాలు, పార్టీ లనాయకులు దేశంలో క్షీణిస్తున్న మానవహక్కుల రికార్డును బహిరంగ వేదికలపైనే ప్రశ్నిస్తున్నారు. మానవహక్కుల ఉల్లంఘన, కుటుంబాలను బలవంతంగా వేరుచేయడం, బలవంతంగా కుని ఆపరేషన్లు, భద్రత పేరుతో చైనా అధికార కమ్యూనిస్టుపార్టీ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. కమ్యూనిస్టుల అధికారంలో ఉన్న చైనాలో స్వేచ్ఛలేదని, ప్రభుత్వం చెప్పింది మరోమాటలేకుండా అమలుచేయాలనే నిబంధన ఉందని ప్రజాస్వామ్యవాదులు ఆరోపిస్తున్నారు.

## ప్రపంచంలో 62.30 కోట్లకు చేరిన వైరస్ బాధితులు
## 65.49 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,అక్టోబరు 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 840 మందికిపైగా ప్రతిరోజూ చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 62.30 కోట్లమందికిపైగాకరోనా సోకినవారుంటే వారిలో 65.49 లక్షలమందిచనిపోయారు. మరో 39,684 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.75 కోట్లకు కేసులు పెరిగాయి 19.21 లక్షల మరణాలునమోదుకాగా రికవరీలు 22. 08 కోట్లవరకూల ఉన్నాయి. మరో 47.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.64 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 8174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.99 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.80 లక్షలమంది చనిపోయారు. మరో 10,790 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.40 కోట్లవరకూ ఉన్నాయి. మరో 44.09 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.41 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.29 లక్షలమంది చనిపోయారు. మరో 10,265 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.98 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,01,756 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే 1.24 కోట్లమందివరకూ కరోనా బాధితులుంటే వారిలో 20,973 మందిచనిపోయారు. రికవరీలు 1.22 కోట్లకు పైగానమోదుకాగా మరో 1,35,422 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది.




## డిఎపికి అధ్యక్షుడుగా గులామ్‌నబీ ఆజాద్ ఎన్నిక


**జమ్ము, అక్టోబరు 1:** జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులామ్‌నబీ ఆజాద్ స్థాపించిన కొత్తపార్టీ డెమొక్రాటిక్ ఆజాద్‌పార్టీకి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుల సమావేశంలో ఈమేరకు తీర్మానం ఆమోదించినట్లు పార్టీ ప్రకటించింది. జమ్ము,శ్రీనగర్ రెండుచోట్లా కూడా సమావేశం నిర్వహించినట్లు పార్టీ నిర్ణయం ఏకగ్రీవంగా ఆజాద్‌ను ఛైర్మన్‌గా ఎంపికచేసినట్లు పార్టీ ప్రకటించింది. 73 ఏళ్ల ఆజాద్ కాంగ్రెస్ పార్టీనుంచి వేరుపడి జమ్ములో కొత్త పార్టీని స్థాపించారు. డిఎపిని జమ్ములో గతనెల 26వ తేదీ ప్రారంభించారు. ఇందుకోసం ఆయనకు సుమారు 12మందికిపైగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ నేతలు కూడా ఆయన వెంట నడిచారు. వీరంతా పార్టీకి రాజీనామాచేసినవారే. గతనెల 27నుంచి ఆజాద్ కాశ్మీర్‌లోనే మకాం వేసి ఇపుడు జమ్ముకు తన మకాంను మార్చారు.

## బళ్లారి వెళ్లేందుకు గాలి జనార్ధన్‌రెడ్డికి అనుమతిపై సుప్రీంకోర్టు తీర్పు ఈ నెల 10కి వాయిదా

**న్యూఢిల్లీ, అక్టోబరు1:** బళ్లారికి వెళ్లేందుకు వీలుగా తన బెయిల్ షరతులను సడలించాలని గాలి జనార్ధన్‌రెడ్డి పెట్టుకున్న పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఈ నెల 10న నిర్ణయాన్ని వెల్లడించనున్నట్లు తెలిపింది. గాలి జనార్ధన్‌రెడ్డి పిటిషన్‌పై జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణ మురారీల ధర్మాసనం వరుసగా రెండురోజులపాటు విచారించింది. గాలి జనార్ధన్‌రెడ్డి తరఫున సుప్రీంకోర్టులో న్యాయవాది మీనాక్షి అరోడా తన వాదన వినిపించారు. తీర్పును రిజర్వ్ చేయడానికి ముందు ధర్మాసనం అంతకుముందు ప్రత్యేక కోర్టుకు ఇచ్చిన ఆదేశాలను గుర్తుచేసింది. మైనింగ్ స్కాంలో ఆరోపణలున్న జనార్ధన్‌రెడ్డిపై విచారణను రోజువారీగా చేపట్టాలని ప్రత్యేక కోర్టును సుప్రీంకోర్టు ఇప్పటికే ఆదేశించింది. గాలి జనార్ధన్‌రెడ్డి కుమార్తె బ్రాహ్మణి ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చారని, ఆ సందర్భంగా సిజేరియన్ ఆపరేషన్ జరిగిందని అరోడా కోర్టు దృష్టికి తెచ్చారు. బ్రాహ్మణి సెప్టెంబర్ 27న బెంగళూర్‌లో తన బిడ్డకు జన్మనిచ్చారని, బళ్లారిలో కాదంటూ కోర్టు ముందు సిబిఐ నివేదిక ఉంచింది. దాంతో, సిబిఐ వాదన పట్ల అరోడా ఆవేశంగా స్పందించారు. బళ్లారిలో బెంగళూర్‌లో ఉన్నట్లుగా తగిన ఆస్పత్రులు లేనందున అక్కడే ప్రసవించింది వాస్తవమే. కానీ, ఆ తర్వాత ఆమె బళ్లారి చేరుకున్నారని అరోడా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా షా జోక్యం చేసుకుంటూ ఈ విషయంలో మాకు పూర్తి సానుభూతి ఉంది. బిడ్డ బళ్లారిలో జన్మించలేదని మీరు కోర్టులో చెప్పలేదు. కోర్టులో వాదనల తర్వాతే ఆమె బళ్లారికి వెళ్లారని సిబిఐ చెబుతోందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మీరెందుకు స్వరం పెంచారంటూ జస్టిస్ షా అరోడాను మందలించారు. మైనింగ్ స్కాం విషయంలో జనార్ధన్‌రెడ్డికి 2009లో షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. కర్నాటకలోని బళ్లారి, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కడప జిల్లాలకు జనార్ధన్‌రెడ్డి వెళ్లొద్దని కోర్టు షరతులు విధించింది. ఇప్పుడు తన కూతురిని చూడటానికి బెయిల్ షరతులను సడలించాలని జనార్ధన్‌రెడ్డి మరోసారి కోర్టును ఆశ్రయించారు.



## ఇరాన్‌లో సాయుధ వేర్పాటు వాదుల దాడి,19 మంది మృతి



**దుబాయి, అక్టోబరు 1:** సాయుధ వేర్పాటువాదులు ఒక పోలీస్‌స్టేషన్‌పై జరిపిన దాడిలో 19 మంది చనిపోయారు. వీరిలోముగ్గురు ఇరాన్‌కు చెందిన ఎలైట్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు కూడా ఉన్నట్లు ఇరాన్‌ప్రభుత్వం వార్తా ఏజెన్సీ వెల్లడించింది. హంతకులు శుక్రవారం జరిగిపన దాడిలో మసీదు సమీపంలో ప్రార్థనలు చేసుకుంటున్నవారిని కూడా లక్ష్యంగాచేసుకున్నట్లు పోలీసులువ ఎల్లడించారు. జహేదాన్ నగరంలో జరిగిన ఈ దాడి పోలీస్ స్టేషన్ సమీపంలోనే జరిగింది. ప్రాదేశిక ప్రాంత గవర్నర్ హోస్సేన్ మోదరేసి మాట్లాడుతూ సుమారు 19 మంది చనిపోయారని, 32 మంది గార్డుసభ్యులున్నారని, వలంటీర్ బసిజి కూడా వారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఘర్షణల్లో 19 మందిచనిపోగా మిగిలినవారికిసైతం గాయాలు అయినట్లు తేలింది. బెలూచీ వేర్పాటువాదుల నేతృత్వంలో సిస్తాన్, బెలూచిస్తాన్ ప్రాదేశిక సరిహద్దుల నుంచే ఈ దాడులుచేస్తున్నట్లు తేలింది. శని వారం జరిపిన ఈ దాడిలో వేర్పాటువాద గ్రూపుల ఆధ్వర్యంలోనే ఈ దాడులుజరిగినట్లు తేలింది. దేశ వ్యాప్తంగా ఇరాన్ మిలిటరీ గార్డులంతా కూడా పోలీస్ స్టేషన్ బేస్‌లుగా పనిచేస్తున్నారు. వేలాదిగా ఇరానియన్లు గడచిన రెండువారాలుగా మ్సా అమిని అనే యువతి మరణంపై నిరసన వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. రాజధాని టెహ్రాన్‌లో పోలీస్ నైతికవిభాగం ఆమెను హింసించడంపై ఆమె చనిపోయింది. తలకు చుట్టుకున్న స్కార్ఫ్‌ను వదులుగా వేసుకుందన్న అభియోగంపై ఆమెను తీవ్రంగా కొట్టారు. ఈనెల 17నుంచి జరుగుతున్న నిరసనల్లో 41 మందినిరసనకారులు పోలీసులు కూడా చనిపోయినట్లు తేలింది.

## మైనర్‌పై లైంగిక దాడి కేసులో నిందితుడికి 142 ఏళ్ల జైలు, రూ.5 లక్షల జరిమానా

**తిరువనంతపురం, అక్టోబరు 1:** కేరళలోని పతనంతిట్టలోని పోక్సో కోర్టు మైనర్‌బాలికను లైంగికంగా వేధించినందుకుగాను 142 సంవత్సరాల కఠిన కారాగారశిక్షను విధించింది. అంతేకాకుండా ఐదు లక్షల రూపాయలు జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పింది. పదేళ్ల మైనర్‌బాలికను రెండేళ్లక్రితం నిందితుడు అత్యాచారంచేసాడు. పోక్సో చట్టంకింద కేసునమోదుచేసిన పోలీసులు నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులో నిందితుడు జరిమానా చెల్లించనిపక్షంలో మరో మూడేళ్ల కఠినకారాగారశక్షను అనుభవించాలని, గరిష్ట శిక్షకాలం మొట్టమొదటిసారి ఒక పోక్సో కేసులో పతనంతిట్టలోనే పడిందని న్యాయనిపుణులు చెపుతున్నారు. ఆనందన్ పిఆర్ అలియాస్ బాబు అనే ఈ నిందితుడు ఇపుడు 60 ఏళ్లపాటుజైలులోనే ఉండాల్సి వస్తోంది. 2021నుంచి తిరువాళ్లపోలీస్ ఈతనిపై కేసునమోదుచేసి పదేళ్ల బాలికను 2019నుంచి 2021వరకూ లైంగికంగా వేధించాడని, అత్యంత క్రూరంగా అనేకపర్యాయాలు ఆమెపై అత్యాచారంచేసినట్లు అభియోగాలునమోదయ్యాయి.

## అత్యంత స్వచ్ఛనగరంగా ఇండోర్
## సూరత్, నవీముంబయిలకు తర్వాతస్థానాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశంలో అత్యంత స్వచ్ఛనగరాల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం వరుసగా ఆరోసారి కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత గుజరాత్‌లోని సూరత్, మహారాష్ట్రలోని నవీ ముంబయి ప్రాంతాలు మొదటి మూడు స్థానాలు సాధించాయి. కేంద్ర ప్రభుత్వ వార్షిక స్వచ్ఛత, పరిశుభ్రత సర్వేలో ఈమూడునగరాలు అత్యంత పరిశుభ్రంగా ఉన్నట్లు తేలింది. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులవరంగాచూస్తేమధ్యప్రదేశ్ మొదటిస్థానంలో నిలిచింది. 2022 సంవత్సరంలో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో రాగా రెండోస్థానంలో చత్తీస్‌ఘర్, మహారాష్ట్ర మూడోస్థానంలో నిలిచాయి. ఇండోర్, సూరత్‌నగరాలు ఉన్నతస్థాయిలో నిలిచాయి. పెద్దనగరాల కేటగిరీలో ఈ రెండే ముందుస్థానంలో ఉన్నాయి. నవీ ముంబయి మూడోస్థానంలో నిలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ తర్వాత స్థానంలోకి వెళ్లింది. సుమారు వంద పట్టణప్రాంత స్థానిక సంస్థలపరంగా త్రిపుర టాప్ ర్యాంకులో ఉంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఈ అవార్డులను విజేతలకు ప్రధానం చేసారు. ఈకార్యక్రమంలో పట్టణ గృహనిర్మాణశాఖ మంత్రి హర్‌దీప్ సింగ్‌పూరి ఇతరులు హాజరయ్యారు. లక్ష లోపు జనాభా కలిగిన పట్టణాల్లో మహారాష్ట్రకు చెందిన పంచగని మొదటిస్థానంలో ఉంటే ఛత్తీస్‌ఘర్‌లోని పఠాన్(ఎన్‌పి) రెండోస్థానంలో నిలిచింది. మహారాష్ట్రలోని కర్హాద్ మూడోస్థానంలో ఉంది. లక్షకుపైబడి జనాభా ఉన్న పట్టణాల్లో హారిద్వార్ అత్యంత గంగా జల స్వచ్ఛమైన నగరంగా మారింది. ఆ తర్వాత వారణాసి, రిషికేష్ నగరాలున్నాయి. అలాగే లక్షకుపైబడిన జనాభా ఉన్న నగరాల్లో బున్ బిజ్‌నోర్ కూడా ఉంది.

ఆ తర్వాత యుపిలోని కన్నౌజ్, ఘర్‌ముక్తేశ్వర్ నగరాలున్నాయి. ఇక మహారాష్ట్రలోని దేవ్‌లాలి పట్టణం దేశంలోని అత్యంత స్వచ్ఛమైన కంటోన్మెంట్ ప్రాంతంగా నిలిచింది. స్వచ్ఛ్‌భారత్ మిషన్ అర్బన్ ప్రాంత సర్వేనిర్వహించి ఏడో విడత స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు బహూకరించారు. 2016లో 73 నగరాలను అధ్యయనంచేసినసర్వే ఈ ఏడాది 4354 నగరాలను పట్టణాలను సర్వేచేసింది.

# కరెన్సీలనే కాదు.. క్యాలరీలను లెక్కించుకోవాలి



ఐఎస్‌బి లీడర్‌షిప్ సదస్సులో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## ● గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
## ● ఐఎస్‌బి లీడర్‌షిప్ సదస్సులో పాల్గొన్న గవర్నర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు కరెన్సీల లెక్కింపుకే కాకుండా క్యాలరీలను లెక్కించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో నిర్వహించిన పిజిపి మ్యాక్స్ లీడర్‌షిప్ సమ్మిట్ 2022కు శనివారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వ్యాపారాల్లో రాణించే వారు చిన్న విషయాలను సైతం నిశితంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా తోటి ఉద్యోగులు, కింద పనిచేసే ఉద్యోగులతో స్నేహభావంతో వ్యవహరిం చాలని అన్నారు. దీంతో పాటు వ్యాపారంలో ఒక్కరి మీదే బరువు ఉంచకుండా, పనిని పంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం మీద శ్రద్ధ చూపించాలని అన్నారు. ముఖ్యంగా వ్యాపారవేత్తలు రోజంతా వ్యాపారపనుల్లో తలమునకలై ఉండి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారన్నారు.

డాక్టర్లు సైతం తమవద్దకు వచ్చే రోగులకు ఆరోగ్యం మీద జాగ్రత్తలు చెప్తూ, తాము ఆరోగ్యం మీద శ్రద్ధ చూపించడం లేదన్నారు. చెస్‌మాస్టర్ ప్రజ్ఞానంద చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ ఓడినా, గెలిచినా మన స్పందన ఒకే విధంగా ఉండాలన్నారు. ఓటమితో కుంగిపోవద్దని సూచించారు. జీవితంలో ప్రతి రోజు విద్యార్థిగా నేర్చుకునే వ్యక్తులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. తాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టే సమయంలో ఎంతోమంది విమర్శించారని, కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి ఎటువంటి అడ్మినిస్ట్రేటివ్ అనుభవం లేని తనను గవర్నర్‌గా నియమించడంపై పెదవి విరిచారన్నారు. కానీ నిత్య విద్యార్థిగా ఎంతో నేర్చుకున్నానని, ప్రస్తుతం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా సైతం పనిచేస్తున్నానన్నారు. తాను వ ృత్తిరిత్యా గైనకాలజీ డాక్టర్‌ను అని, అప్పుడే పుట్టిన బిడ్డను ఎంత జాగ్రత్తగా చూసుకోవడం తెలుసని, అదే విధంగా కొత్త రాష్ట్రానికి సైతం గవర్నర్‌గా పనిచేయడం తెలుసన్నారు. తమ సంతోషాలను ఎప్పటికి త్యాగం చేయవద్దని విద్యార్థులకు సూచించారు. పూర్వవిద్యార్థుల సేవలు ప్రతి విద్యాలయానికి ఎంతో అవసరమని అన్నారు. తాను తెలంగాణ గవర్నర్‌గా బాధ్య తలు చేపట్టిన తరువాత పూర్వ విద్యార్థుల కోసం ఓ ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి వారికి గుర్తింపు కార్డులను అందజేసినట్లు తెలిపారు. తమ విద్యా సంస్థలో 30ఏళ్ల క్రితం పనిచేసిన వారి అనుభవాలు, నేటి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని, పూర్వ విద్యార్థుల సేవలతో విద్యా సంస్థలను అభివ ృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఐఎస్‌బి ఆవరణలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బి డీన్ మదన్ పిల్లుట్లతోపాటు అధికారులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణేశ ఉత్సవ కమిటీ చైర్మన్ సుదర్శన్ ముదిరాజ్ కన్నుమూత



**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** ఖైరతాబాద్ గణేశ ఉత్స వ కమిటీ చైర్మన్ సుదర్శన్ ముదిరాజ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన శుక్రవారం అర్థరాత్రి 12.31 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఖైతరాబాద్‌లోని ఆయన స్వగృహంలోని సుదర్శన్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయంత్రం పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా సుదర్శన్ మృతి పట్ల హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ.. ఆయనతో ఉన్న అనుబం ధాన్ని గుర్తు చేసుకున్నారు. 1954లో బాలగంగాధర్ తిలక్ పిలుపు మేరకు సుదర్శన్ ముదిరాజ్.. ఖైతరాబాద్‌లో ఒక అడుగు ఎత్తుతో వినాయకుడి విగ్ర హాన్ని ప్రతిష్ఠించారని చెప్పారు. 2022 నాటికి 68 యేళ్ల పూర్తి చేసుకుని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ఎత్తైన వినాయకుణ్ణి ప్రతి సంవత్స రం ప్రతిష్టిం చారని వెల్లడించారు. వినాయక నవరాత్రులను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణకే కాక భారత దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన మహానుభావుడు సుదర్శన్ అని కొనియాడారు. శ్రమశక్తి అవార్డు అందుకున్న సుదర్శన్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

## పేదల పొట్ట కొట్టేందుకు పోలీసులు సదా సిద్ధం

### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ మండిపాటు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** నగరంలో ఫుట్‌పాత్‌ల మీద చిరు వ్యాపారస్తుల మీద పోలీసులు ప్రతాతం చూపిస్తున్నారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నోళ్ల మీద ఛలనా వేస్తామని బెదిరిస్తున్నారన్నారు. వర్షం వచ్చిందంటే ట్రాఫిక్ జాం అయితే దాని గురించి పోలీసులు పట్టించుకోరు. పేదల పొట్ట కొట్టడానికి మాత్రం సిద్దంగా ఉంటారన్నారు. ఫుత్‌పాత్ వాళ్ల సోమ్మే మీకు కావాల్సి వచ్చిందా అంటూ ప్రశ్నించారు. ఎవరికి చలాన్ వేసినా అక్కడికి వెళ్లి కూర్చుంటానన్నారు.

## ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుకాక ఎనిమిదేళ్లు నష్టపోయారు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లు ఎనిమిది సంవత్స రాల నుంచి అమలు కాకుండా ఆలస్యం చేశారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎనిమది సంవత్స రాలుగా నష్టపోయారన్నారు. కేంద్ర మీద నెపం పెట్టి కాలయాపన చేశారన్నారు. కేంద్రానికి సంబంధం లేని అంశాన్ని చెప్పి మోసంచేశారన్నారు. సిఎం కెసిఆర్‌కు ఈ రోజు జ్ఞానోదయం అయిందన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాశారన్నారు. టిఆర్‌ఎస్ సంబరాలు చేసుకుంటుందని ఎందుకని ప్రశ్నించారు. ఎంతోమంది ఉద్యోగాలు కోల్పోయి, డాక్టర్లు అయ్యేవారు అవకాశాలు కోల్పోయారు అన్నారు. కేంద్రానికి సంబంధం లేదు అన్నప్పుడు, రాష్ట్రం పంపిన బిల్లును వెనక్కి ఎందుకు పంపలే దన్నారు. కేంద్రం దగ్గర పెట్టుకుని మోసం చేసిందన్నారు. సూపర్ న్యూమరిక్ పోస్టులు క్రియేట్‌చేసి గిరిజనుల ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ గిరిజనులకు న్యాయం చేయాలని, దానికి కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గిరిజనులు కోల్పోయిన 4 శాతం పోస్టులు భర్తీ చేస్తామన్నారు.

## కెసిఆర్ జాతీయ పార్టీ విజయవంతం కోసం మహాయజ్ఞం



కెసిఆర్ జాతీయ పార్టీ విజయవంతం కావాలని మహాయజ్ఞం నిర్వహిస్తున్న టిఆర్‌ఎస్ నేత మోతె శోభన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ విజయ పరంపర కొనసాగించాలని ఆకాంక్షిస్తూ టిఆర్‌ఎస్ నేతలు నగరంలో మహాయజ్ఞనం చేపట్టారు. శనివారం లాలాపేట అమ్మవారి ప్రాంగణంలో టిఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మోతె శోభన్‌రెడ్డి, జిహెచ్‌ఎంసి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డిలు దేవి ఉపాసకులు డాక్టర్ ఆంజనేయులుతో కలిసి ఈ మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ టియుసీ రాష్ట్ర అధ్యక్షుడు, టిఆర్‌ఎస్ నేత మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి, దేశ ప్రజల సమున్నత వికాసానికి ఉద్యమ సారథి ముఖ్యమంత్రి కెసిఆర్ నడుంబిగించాలన్నారు. నేటి పరిస్థితుల్లో దేశ భవిష్యత్తు కోసం కెసిఆర్ సారథ్యంలోని జాతీయ పార్టీ ఏర్పాటు అవసరమన్నారు. మోడీ సర్కార్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలతో దశ్రం ఆర్థికంగా చిన్నాభిన్నమైందని, ఈ దుర్మార్గ పాలన నుంచి భారతమాతకు విముక్తి కల్పించాలంటే కెసిఆర్ లాంటి నాయకుడు రావాలని దేశం ఎదురుచూస్తోందన్నారు. బలమైన ప్రత్యామ్నాయం దొరికితే బిజెపిని మడిచిపెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వారి దృష్టిలో ఆశావహంగా కనిపిస్తున్న వేగుచుక్క కెసిఆర్ అన్నారు. ఇప్పటికే మహారాష్ట్ర, కర్నాటక, ఏపీలో కెసిఆర్ నాయకత్వం కావాలని ఫ్లెక్సీలు వెలిసాయని గుర్తు చేశారు. బిజెపి నుంచి దేశాన్ని రక్షించడమే తన లక్ష్యంగా సింహగర్జన చేస్తున్న కెసిఆర్‌ను చూసి కాంగ్రెస్, బిజెపీ బెంబేలెత్తుతున్నాయన్నారు.

## మహాత్ముడి జీవితం అన్ని కాలాలకూ ఆదర్శనీయం

### జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ ఘననివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** హక్కుల సాధన కోసం ముందు ప్రార్థించడం, అభ్యర్థించడం, ఆ తర్వాత నిరసన ప్రకటించి ఉద్యమించడం అనే ప్రజాస్వామిక పంథా ద్వారా, దేశ ప్రజలను దేశ స్వాతంత్ర్యోద్యమంలో లక్ష్య సాధన దిశగా కార్యోన్ముఖులను చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం అందరికీ అన్ని కాలాలకూ ఆదర్శనీయమైదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మహాత్మాగాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా సిఎం కెసిఆర్ ఆయ నకు ఘన నివాళులర్పించారు. గాంధీజి జాతికి అందించిన స్ఫూర్తిని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా అహింసా, సత్యాగ్రహమనే సిద్ధాంతాలను ఆచరించి విజయం సాధించి చూపటం ద్వారా ప్రపంచానికి సరికొత్త పోరుబాటను మహాత్మాగాంధీ పరిచయం చేశారని సిఎం అన్నారు. గాంధీ ఆచరించిన బాటలో పయనించిన ఎన్నో దేశాలు బానిసత్వం నుంచి విముక్తి పొందాయని తెలిపారు. భారత దేశాన్ని గాంధీ పుట్టిన దేశంగా చెప్పుకునే స్థాయి కలిగిన మహాపురుషుడు మహాత్మాగాంధీ అని సిఎం పేర్కొన్నారు. గాంధీజీ స్ఫూర్తితో శాంతియుత మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా సిఎం కెసి ఆర్ గుర్తు చేసుకున్నారు. సత్యమేవ జయతే... సూక్తిని అనుసరిస్తూ అంతిమ విజయం సత్యానిదే అని చాటి చెప్పిన మహాత్మాగాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని సిఎం అన్నారు. 'గుంపులో ఒకరిగా ఉండటం తేలికే కానీ ఒంటరిగా నిలబడడానికి ధైర్యం కావాలి' అన్న మహాత్మాగాంధీ మాటలే ప్రేరణగా తెలంగాణ రాష్ట్రం హక్కుల సాధన కోసం ముందడుగు వేస్తున్నదని సిఎం కెసిఆర్ అన్నారు.

# విదేశాల్లోనూ తెలంగాణ బతుకమ్మ

## ఏడుపాయల అభ్యున్నతికి సహాకారం.. అక్కడ బోనమెత్తిన ఎమ్మెల్సీ కవిత

**పాపన్నపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ సాంప్రదాయానికి చిహ్నంగా కొనసాగుతున్న బతుకమ్మ సంబరాలను ప్రపంచ దేశాలు చేసుకుంటున్నాయని టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్., మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో కొన సాగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్స వాల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రముఖులను ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు పఠిస్తుండగా కవిత, సునీతా లక్ష్మారెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డిల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రముఖు లకు ఆశీర్వచనాలు అందచేసి తీర్థప్రసా దాలు అందచేశారు. ఉత్స వాలను పురస్కరించుకుని ఆలయ ఆవరణలోని గోకల్ షెడ్ నుంచి సాంస్కృతిక కళాకారులు ఆటలు ఆడుతూ పాటడు పాడుతూ ముందుకు సాగగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు బోనమెత్తుకుని అమ్మవారి సనినదికి చేరుకుని దుర్గమ్మకు సమర్పించారు. ఈ సందర్భంగా కవిత, సునితా లక్ష్మారెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాకే ప్రజలు పండగలను ఆనందోత్స వాలతో, సాంప్రదాయ బద్ధంగా జరుపుకుం టున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ఆలయాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి అందిస్తున్న సహకారాన్ని గుర్తు చేశారు. ఏడుపాయల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని కవిత, సునితా లక్ష్మారెడ్డిలు హామి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు లావణ్య రెడ్డి, మల్లిక, విష్ణువర్ధన్‌రెడ్డి, సోములు, చంద్రపాల్, వెంకట్‌రెడ్డి, జగన్, కుబేర తదితరులు పాల్గొన్నారు.



ఏడుపాయల ప్రధాన ఆలయంలో ఎమ్మెల్యే, చైర్మన్‌లతో కలిసి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

## రాహుల్‌గాంధీ పాదయాత్రకు అనుమతి, బందోబస్తు కల్పించండి

### డిజిపి మహేందర్‌రెడ్డిని కోరిన పిసిసి చీఫ్ రేవంత్, సిఎల్పీ నేత భట్టి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రారంభించి యాత్ర అక్టోబరు 24న తెలంగాణాకు రానుంది. ఈనేపథ్యంలో తెలంగాణలో రాహుల్‌గాంధీ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని టిపిసిసిస అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కలు డిజిపి మహేందర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం డిజిపిని కలిసి రాహుల్‌గాంధీ యాత్రకు సంబంధించిన వివరాలను అందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాహుల్‌గాంధీ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిజిపిని కోరినట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ పాదయాత్రకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను డిజిపికి అందించినట్లు తెలిపారు. అదేవిధంగా రాహుల్‌గాంధీ పాదయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని డిజిపి కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రాయచూర్ నుంచి తెలంగాణాకు రాహుల్‌గాంధీ పాదయాత్ర ఉంటుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కుటుంబం నుంచి వ్యక్తికి భద్రత కల్పించాలని డిజిపిని కోరామన్నారు. జిల్లా అధికారులకు చెప్పి భద్రత కల్పిస్తామని డిజిపి హామి ఇచ్చారన్నారు. కన్యకుమారిని నుంచి కశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాద యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, దేశాన్ని కాపాడటానికి ఈ యాత్ర ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ప్రజా సంఘాలు, సోషలిస్టు పార్టీ నేతలు కూడా పాదయాత్రలో భాగస్వామ్యం కావాలన్నారు. సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్రకు అనుమతి కోసం డిజిపి కలిసామన్నారు. మహబూబ్‌నగర్ నుంచి నిజామాబాద్ వరకు రాహుల్‌గాంధీ యాత్ర ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాలు అందరు పాల్గొనాలని కోరుతున్నానన్నారు.

## కరోనాతో మరణించిన కాంట్రాక్టు కార్మికులకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తూ కరోనాతో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు 15 లక్షల రూపాయల మేర ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి శనివారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. దీని ప్రకారం 2020 సంవత్స రం మార్చి నెల తర్వాత కరోనా వైరస్ కారణంగా మరణించిన కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ కార్మికులకు చెల్లిస్తున్న మాదిరిగా ఎక్స్ గ్రేషియా చెల్లించనుంది.

**రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు లక్ష్యం: డైరెక్టర్లు**

వర్షాల కారణంగా మూడు నెలలుగా బొగ్గు ఉత్పత్తి కుంటుబడిన నేపధ్యంలో సింగరేణి అన్ని గనుల్లో ఈ నెలలో రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని అధిగమించాలని సంస్థ డైరెక్టర్లు ఎస్ చంద్రశేఖర్, ఎన్ బలరామ్, డి సత్యన్నారాయణరావు ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో శనివారం జిఎంలతో సమీక్షించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఈ ఏడాదిలో 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంగా కలిగిఉన్నట్లు చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన గనివారీ స్టార్ రేటింగ్ పద్ధతిలో తమ స్థాయిని పెంపొందించుకోవాలన్నారు. అలాగే పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఏరియాల వారీగా ప్లాంటేషన్ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఇడి జె అల్విన్, జీఎం కె సూర్యనారాయణ, సిహెచ్ నరసింహారావు, ఎం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెలను ఆదరిస్తున్న ఆడపడుచులు.. నేటి వరకు పంపిణీ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికే తల మాణికమై, మంచి గుర్తింపు సాధించిన మన తెలంగాణ పండుగైన బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ విజయవంతంగా కొనసాగుతుంది. దీని ద్వారా మరమగ్గాల కార్మికులకు పని కలిపించి వారి జీవనోపాధి మెరుగదలచేస్తూ ఆహార భద్రత కార్డు కలిగి 18 సంవత్స రాలపైబడిన మహిళామణులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి వారి మన్ననలు ప్రభుత్వానికి అందుతున్నాయి. కాగా ఆదివారం వరకు లబ్దిదారులైన మహిళలందరికి బతుకమ్మ చీరలను సంపూర్ణంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆరోగ్యశ్రీని పట్టించుకోని ప్రభుత్వం: ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదవారు ఆసుపత్రులలో బిల్లులు కట్టలేక ఇబ్బందిపడుతన్నారని, ఆరోగ్యశ్రీ పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హారీశ్ రావును కోరారు. ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ మీ సిఎం కెసిఆర్ చిన్నచూపు చూస్తున్నారని, ప్రతి మనిషిని బతికించే ఆలోచన ప్రభుత్వం చేయాలని అన్నారు. పూర్తిస్థాయిలో ఆరోగ్యశ్రీ అమలు కాకపోవడం వల్ల అనేక కుటుంబాలు వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రూ.10లక్షల రూపాయల బిల్లులు పెడితే సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.30వేలు వస్తున్నాయన్నారు.

## మిషన్ భగీరథకు జాతీయ అవార్డు ఇచ్చారనడం అబద్ధం: బిజెపి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మిషన్ భగీరథకు జాతీయ అవార్డు ఇచ్చారనడం అబద్ధమని బిజెపి నేతలు ప్రకటించారు. పిఐబి ద్వారా కేంద్ర జలశక్తి శాఖ తాజాగా ప్రజలకు జారీ చేసిందన్నారు. సిఎం కెసిఆర్ మానసపుత్రిక మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, కేంద్ర ప్రభుత్వం నేషనల్ జల్ జీవన్ మిషన్ అవార్డు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర మంత్రులు హడావుడి చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రం అసలు అంచనా వేయనేలేదన్నారు. తెలంగాణ 100శాతం నల్లా నీటి కనెక్షన్‌లు ఇచ్చినట్లు కేంద్రం ధృవీకరించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే 100శాతం నల్లా నీటి కనెక్షన్ ఇచ్చినట్లు నివేదించిందన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటయోధుడు నల్ల నరసింహులుకు మంత్రి కెటిఆర్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** తెలంగాణ సాయుద పోరాట కాలంలో ప్రజా ఉద్యమాన్ని నడిపిన వీర యోధుడు నల్ల నరసింహులు అని మున్సి పల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. నల్ల నరసింహులు జయంతి(అక్టోబర్ 2) సందర్భంగా కెటిఆర్ ఆయనకు నివాళులర్పించారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్స వాల నేపథ్యంలో నల్లా నరసింహులు స్ఫూర్తిని మంత్రి స్మరించుకున్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ప్రతిఘటన నినాదంగా నిలిచిన ధీశాలి నల్లా నర్సిం హులు అందించిన స్ఫూర్తి గొప్పదని పేర్కొన్నారు. జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి, ప్రజల గుండెల్లో మహోన్నత నాయకుడిగా శాశ్వత స్థానాన్ని నల్లా నరసింహులు సంపాదించుకున్నారని ప్రశంసించారు.

## ఎఐసిసి అధ్యక్ష ఎన్నికలకు మల్లికార్జున ఖర్గే అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నాం: మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఎఐసిసి అధ్యక్ష ఎన్నికలకు మల్లిఖార్జున ఖర్గే అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నామని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. సమాజంలో, ప్రభుత్వంలో, పార్టీ సంస్థల్లో మెరుగైన, స్థిరమైన మార్పును తీసుకురావడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఖర్గే 11సార్లు ఎమ్మెల్యే, ఎంపిగా ఎన్నికయ్యారన్నారు. ప్రభుత్వ, ప్రజాసంబంధాల జీవితంలో అపారమైన అనుభవం కలిగి ఉన్నారన్నారు. ఖర్గే రాజ్యాంగం ప్రకారం నిరంతరంగా మార్పు కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆయన మార్పు కోసం పనిచేయడం లేదని ఎవరైనా అంటే అది తప్పు అందుకే ఆయనకు మేము మద్దతు ఇస్తున్నామని, విజయాన్ని కోరుకుంటున్నామన్నారు.

**ఖర్గేను కలిసిన అంజన్‌కుమార్, షబ్బీర్ అలీ**

ఈ సందర్భంగా ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్ష పదవి కోసం నామినేషన్ దాఖలు చేసిన మల్లిఖార్జున ఖర్గేను కలిసి మద్దతు తెలిపిన అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీ, గాలి అనిల్‌లు ఉన్నారు.

## వైఎస్ పాలన మళ్లీ తేవడానికే వైఎస్సార్‌టిపి పెట్టాం: షర్మిల

**కొల్చారం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పాలన మళ్లీ తీసుకువాడానికే వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీని పెట్టానని వైఎస్‌ఆర్‌టీపీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల అన్నారు. శనివారం కొల్చారం మండల పరిధిలోని దుంపలకుంట చౌరస్తాలో షర్మిల పాదయాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆగమయ్య ఆధ్వర్యంలో కొల్చారం మండలంలోని దుంపలకుంట, రంగంపేట, సంగాయిపేట, చిన్న ఘనపూర్, పోతంశెట్టపల్లి చౌరస్తా, కిష్టాపూర్, రాంపూర్ గ్రామాల మీదుగా షర్మిల పాదయాత్ర సాగింది. షర్మిల పాదయాత్రకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. చిన్నఘనపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని వైఎస్. షర్మిల లాంఛనంగా ఆవిష్కరించారు. రుణమాఫీ చేయలేదని, డబుల్ బెడ్‌రూం పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. మరో ప్రక్క తెలంగాణలో రైతుకు భరోసా లేకుండా పోయిందని, యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో ఏ వర్గాన్నైనా ఆదుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ఎక్స్ఛేంజీలో యూనిట్ విద్యుత్ ధర సీలింగ్ గడువు పెంపు

## మరో 3 నెలలపాటు యూనిట్ రూ.12
## సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్, సరఫరాను దృష్టిలో ఉంచుకుని పవర్ ఎక్స్ఛేంజిల యొక్క అన్ని మార్కెట్ విభాగాల్లో యూనిట్ ధర పరిమితిని పొడిగిస్తూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యురేటరీ కమిషన్ (సిఇఆర్‌సి) నిర్ణయించింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం పవర్ ఎక్స్ఛేంజిలో యూనిట్ ధర సీలింగ్ సెప్టెంబర్ 30వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో యూనిట్ విద్యుత్ ధర సీలింగ్‌ను మరో మూడు నెలల పాటు అంటే డిసెంబర్ 31వ తేదీ వరకూ పొడిగించింది. ఈ మేరకు శుక్రవారం దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గినప్పటికీ, ముఖ్యంగా పండుగల సీజన్ కారణంగా గృహ, పారిశ్రామిక వినియోగదారులతో పాటు, లైటింగ్ తదితర వాటికి కొన్ని నెలల పాటు విద్యుత్‌కు అధిక డిమాండ్ కొనసాగే అవకాశం ఉందని సిఇఆర్‌సి వెల్లడించింది. అంతేకాకుండా ప్రస్తుత ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల కోత సమయం రావడం, శీతాకాలపు పంటల విత్తనా కారణంగా వ్యవసాయానికి విద్యుత్ వినియోగం కొద్ది నెలల పాటు కొనసాగుతుందని అందువల్లే గడువును పొడిగించినట్లు ఆ ఉత్తర్వుల్లో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ తెలిపింది. కాగా పవర్ ఎక్స్ఛేంజిలో ప్రస్తుతం యూనిట్‌కు 12 రూపాయల ధర చొప్పున సీలింగ్ అమల్లో ఉంది. ఈ ధరకు పవర్ ఎక్స్ఛేంజీలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుండి విద్యుత్‌ను రాష్ట్రాలు కొనుగోలు చేస్తున్నాయి. గత ఏడాది సెప్టెంబర్-అక్టోబర్ నెలలో దేశ వ్యాప్తంగా బొగ్గు సంక్షోభం ఏర్పడిన సమయంలో పవర్ ఎక్స్ఛేంజిలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు యూనిట్ ధరను 20 రూపాయల కంటే ఎక్కువ ధరకు అమ్ముకున్నాయి. సంక్షోభ సమయంలో ఇంథన ఎక్స్ఛేంజిలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు బొగ్గు సంక్షోభాన్ని అడ్డం పెట్టుకుని లాభదాయకంగా ఉండేలా యూనిట్ ధరను ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తున్నాయని వివిధ రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్రాలకు విక్రయించే ఇంథన ఎక్స్ఛేంజిల గరిష్ట ధరపై గరిష్ట పరిమితిని విధించాలని కేంద్రాన్ని కోరాయి. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజిలో విద్యుత్ కొనుగోలు ధరను 12 రూపాయలకు మించకుండా ఉండేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజిలో విద్యుత్‌ను యూనిట్ 12 రూపాయల చొప్పున గరిష్ట ధరకు రాష్ట్రాలకు విక్రయించాలని సిఇఆర్‌సి విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ఆదేశించింది. ఈ గడువు సెప్టెంబర్ నెలాఖరుతో ముగుస్తుండడంతో యూనిట్ ధర 12 రూపాయలను మరో మూడు నెలల పాటు పొడిగించింది.

# ఆగని నకిలీ షేర్‌మార్కెట్, స్టాక్‌ఎక్స్ఛేంజీ గోల్‌మాల్

● ఉత్తరాది రాష్ట్రాల కేంద్రంగా మోసాలు చేస్తున్న కేటుగాళ్లు.. కళ్లు తెరవని దర్యాప్తు సంస్థలు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ తరువాత ఓవైపు షేర్ మార్కెట్, ఆన్‌లైన్ ఫోరెక్స్, స్టాక్ ఎక్స్ఛేంజీలను కేంద్రంగా చేసుకుని జరుగుతున్న వ్యాపారాలకు మక్కికి మక్కీగా కొందరు మోసగాళ్లు నకిలీ షేర్ మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజిల పేరిట తప్పుడు పద్ధత్తుల్లో ఆన్‌లైన్‌లో వాణిజ్యం చేస్తూ వేలాది మందిని నిండా ముంచుతూ వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్న ఘటనలు ఆగడం లేదు. ఇటీవల సైబరాబాద్ పోలీసులు ఈ తరహా గోల్‌మాల్‌కు పాల్పడిన ఉత్తరాది నేరగాళ్లను అరెస్టు చేసి పది కోట్ల రూపాయల వరకు జప్తు చేయడం తెలిసిందే. ఈ ముఠా వద్ద పట్టుబడిన సొమ్ము కొంతే అయినా ఇందులోని నేరగాళ్ల దోచు కుంది అంతకు పదిరెట్లు వుండివుంటుందని భావిస్తున్నారు. ఈ గోల్‌మాల్ వ్యవహారాలు తెలుగు రాష్ట్రాలతోపాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వెలుగు చూసినా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన సెబి, స్టాక్ ఎక్స్ఛేంజ్ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు కళ్లు తెరవకపోవడంతో కేటుగాళ్ల మోసాలు నిరంతరాయంగా కొనసాగుతూనే వున్నాయి.

మోసగాళ్ల ఆగడాలకు, గోల్‌మాల్ వ్యవహారాలకు ఆది అంతు లేకుండా పోతోంది. ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ మోసాలు చేస్తూ అందినంత దోచుకోవడమే లక్ష్యంగా కేటుగాళ్లు రాటుదేలి పోయి ఏకంగా నిత్యం వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగే కేంద్ర పభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే స్టాక్ ఎక్స్ఛేంజి, షేర్ మార్కెట్‌ను,
సెబిని తమకు అనుకూలంగా వాడుకుంటూ వందల కోట్ల రూపాయలను దండుకుంటుండడంతో పాటు నకిలీ షేర్ మార్కెట్లు నెలకొల్పి అమాయకులకు టోకరా వేస్తునే వున్నారు. మూడేళ్ల క్రితం దేశంలోనే తొలిసారిగా వెలుగు చూసిన ఆన్‌లైన్ ఫోరెక్స్ నేరాన్ని సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. ఆన్‌లైన్ ఫోరెక్స్ పేరిట అప్పట్లో వెలుగు చూసిన ఈ స్కాం మొదట మహారాష్ట్రతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కొనసాగగా ఆ తరువాత మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ కేంద్రంగా మరో కుంభకోణం రట్టయ్యింది. తాజాగా సైబరాబాద్‌లోనే ఈ గోల్‌మాల్ వ్యవహారం మరోసారి రట్టయ్యింది. ఈ స్కాంలు ఇంత హాట్ టాఫిక్‌గా మారడం వెనుక పెద్ద కథ వుండడం విశేషం. మొద టి మోసం వరకు వస్తే మహారాష్ట్రకు చెందిన ఒక ముఠా స్టాక్ ఎక్స్ఛేంజిలో కీలక భూమిక వహించే ముంబాయికి చెందిన సెబి అధికారులతో దోస్తీ చేసి వారికి నజరానాలు సమర్పించి తెలివిగా దేశ వ్యాప్తంగా పేరొందిన ముఖ్యమైన షేర్ బ్రోకర్ల వివారాలను సేకరించడంతో తమ మోసాలకు తెరలేపుతుంది. ఇందుకుగానూ ఈ మోస గాళ్ల ముఠా తమకు సహకరించిన సెబి అధికారులకు ఒక్కో షేర్ బ్రోకర్ వివరాలు చెప్పినందుకు మూడు రూపాయల నుంచి ఐదు రూపాయల వరకు కమీషన్ అందించింది. నిబంధనల ప్రకారం సెబి అధికారులు తమ వద్ద వున్న షేర్ బ్రోకర్ల వివరాలను ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించ కూడదు. ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుంది. కానీ ముంబాయి, ఇండోర్‌కు చెందిన కొందరు సెబి అధికారులు నిబంధనలకు విరుద్ధంగా మోసగాళ్లు ఇచ్చే కొన్ని వేల రూపాయలకు కక్కుర్తిపడి తమ వద్ద రహస్యంగా వుండే ముఖ్యమైన, కీలకమైన షేర్ బ్రోకర్ల వివరాలను కేటుగాళ్లకు ఇచ్చేశారు. ఇక దీని తరువాత మోసగాళ్ల ముఠా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన షేర్ బ్రోకర్లను ఫోన్లు చేస్తూ తమది పలానా కంపెనీ అని, ఆన్‌లైన్ రంగంలో కొత్తగా వచ్చిందని, పెట్టుబడులు పెడితే పది శాతం నుంచి 25 శాతం వడ్డీతో సమానమైన లాభాలు వస్తాయని పదే పదే చెబుతూ వారిని నమ్మించేది. ఈ క్రమంలో ఊరుపేరులేని వెబ్‌సైట్లను ఆన్‌లైన్‌లో వుంచేది. స్టాక్ బ్రోకర్లకు నమ్మకం కలిగేలా మొదట తమలోనే



కొందరిచేత ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలను పెట్టుబడులుగా ఆన్‌లైన్ బిజినెస్‌లో పెట్టించి వారికి దండిగా లాభాలు వచ్చినట్లు మోసగాళ్లు వెబ్‌సైట్‌లో వుంచేవారు. ప్రపంచ వ్యాప్తంగా తమకు అనేక వ్యాపారాలు వున్నాయని, ఎక్కడి వ్యాపారంలో అయినా పెట్టుబడులు పెట్టవచ్చని, పలానా చోట ఇప్పుడు పెట్టుబడులకు అనుకూలంగా వున్నాయని మోసగాళ్లు తాము సంపాదించే స్టాక్ బ్రోకర్లను నమ్మబలికే వారు. ఇందుకుగానూ తమ వద్ద వున్న స్టాక్ బ్రోకర్ల సెల్‌ఫోన్లకు గంపగుత్తగా మెసేజ్‌లు పంపుతారు. ఈ క్రమంలో తమకు సహకరించిన సెబి అధికారులతోనూ అప్పుడప్పుడు మాట్లాడించేవారు. ఇలా స్టాక్ బ్రో కర్లను మోసగాళ్లు అనేక రకాలుగా ప్రలోభ పరిచేవారు. ఇలా మాయమాటలతో నమ్మబలికే మోసగాళ్ల వలలో చిక్కుకున్న లక్షలాది మంది అప్పుడు కోట్లాది రూపాయలు పోగొట్టుకుని పోలీసుల వద్దకు పరుగులు తీయగా దీనిపై కేసు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసులు మొత్తం ముఠాను అరెస్టు చేశారు. దీని తరువాత రెండేళ్ల క్రితం రాచకొండ పరిధిలో నకిలీ షేర్ మార్కెట్లు నడుపుతూ దేశ వ్యాప్తంగా వేలాది మందిని నిండా ముంచి 75 లక్షల రూపాయలను కాజేసిన మరో ముఠా వ్యవహారం సంచలనం రేపింది. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో వేలాది మంది మోసపోవడం, కోట్ల రూపాయలను మోసగాళ్లు కొల్లగొట్టడం పెద్ద విషయం కాకున్నా మోసగాళ్లకు కేంద్ర ప్రభుత్వ సంస్థ సెబిలో కొందరు సహకరించడం ఒక ఎత్తయితే సెబి, స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారులు ఈ మోసాలపై కనీస సమాచారం సేకరించక పోవడం పెద్ద వైఫల్యంగా చెప్పాలి. ఇక తాజాగా సైబరాబాద్ పరిధిలోనే మరో స్టాక్ ఎక్స్ఛేంజి మోసం రట్టయ్యింది. ఈ సందర్భంగా ఈ ముఠాను అరెస్టు చేసిన పోలీసులు పది కోట్ల రూపాయల వరకు నగదును జప్తు చేశారు. ఈ ముఠా జరిపిన లావాదేవీలన్నీ హవాలా మార్గంలోనే జరగడం విశేషం.

ఇక కొత్త తరహాలో సాగుతున్న కేటుగాళ్ల మోసం ఎలా వుంటుందనే విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే అనేక సంచలన విషయాలు వెలుగు చూడసాగాయి. మొదట మోసగాళ్ల మాటలను నమ్మి వేలాది రూపాయల నుంచి లక్షలాది రూపాయలను పెట్టుబడిగా పెట్టిన స్టాక్ బ్రోకర్లు, చిన్నా చితక షేర్ వ్యాపారులకు నెల తిరక్కుండానే పది వేల రూపాయల నుంచి పాతిక వేల రూపాయల వరకు లాభాలు చూపిస్తారు. దీంతో మోసగాళ్ల మాటలు నిజమని నమ్మే చాలా మంది స్టాక్ బ్రోకర్లు, చిరు వ్యాపారులు ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు పెట్టుబడులు పెడతారు. ఇక పెట్టుబడుల స్వీకరణ సమయంలో స్టాక్ బ్రోకర్లు బ్యాంకుల ద్వారా లావాదేవీలు జరపకుండా మోసగాళ్లు జాగ్రత్త పడుతుంటారు. పెట్టుబడుల స్వీకరణలో మెజారిటీ లావాదేవీలంతా హవాలా రూపంలో జరుగుతాయి. ఇదే తమ అభిమ తమని మోసగాళ్లు నమ్మిస్తుంటారు. దండిగా లాభాలు చూపితే ఐటి అధికారుల నుంచి సమస్యలు వస్తాయని బుకాయించేవారు.
పది శాతం నుంచి 25 శాతం వరకు లాభాలు వస్తే దీనిపై ఐటి శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు దాడులు చేసే ప్రమాదం వుందని భయపెట్టేవారు. ఇలా స్టాక్ బ్రోకర్లను అనేక రకాల ప్రలోభాలు, ఒత్తిళ్లకు గురిచేసి వారి నుంచి లక్ష లాది రూపాయలను తీసుకునే కేటుగాళ్లు దీని తరువాత నెల రోజుల పాటు వారితో సంప్రదింపులు జరిపి ఆ తరువాత బిచాణా ఎత్తివేస్తు న్నారు. తాజా ఘటన తరువాతైనా ఈ తరహా మోసాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇకనైనా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం వుంది.

## జాతీయస్థాయి లక్ష్య సాధనలో మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం

### మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** పట్టణ స్థానిక సంస్థలను జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు మార్గనిర్దేశం చేసి



స్ఫూర్తిదాయకమైన ప్రోత్సాహం అందించిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు 142 స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల తరపున మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్ ధన్యవాదాలు తెలుపుతూ శనివారం సాయంత్రం ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. జాతీయ స్థాయిలో లక్ష్యాన్ని చేరుకోవడానికి దిశానిర్దేశం చేసినందుకు మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. మంత్రి కెటిఆర్ నిరంతర కృషి మార్గదర్శకత్వంతో రాబోయే సంవత్సరాలల్లో రాష్ట్రం ముందుకు సాగడానికి వీలు కల్పిస్తుందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. 75 ఏళ్ల ఆజాదీ సందర్భంగా జాతీయ స్థాయిలో 16 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు తెలంగాణకు లభించాయని,19 అవార్డులు పొందిన మహారాష్ట్ర తర్వాత తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. స్థిరమైన వేగంగా కదిలే వృద్ధి చెందే పట్టణాలతో సహా 15వేల లోపు జనాభా విభాగంలో ఐదు పట్టణ స్థానిక సంస్థలు జాబితాలో బూత్‌పూర్, చండూరు, చిట్యాల్, కొత్తపల్లి, నేరేడ్చర్ల యుఎల్‌బీలు అవార్డులు పొందాయని తెలిపారు. కొత్తపల్లి, ఘట్కేసర్, గజ్వేల్, బడంగ్‌పేట మున్సిపాలిటీలు క్లీనెస్ట్ సిటీ కేటగిరీల కింద అవార్డులు గెలుచుకున్నాయి. సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ పట్టణ స్థానిక సంస్థ ఉత్తమ నగరాన్ని గెలుచుకుంది. పదిహేను నుంచి ఇరవై ఐదు వేల జనాభా విభాగంలో హుస్నాబాద్, కొంపల్లి, ఆదిబట్ల, వేములవాడ పట్టణ స్థానిక సంస్థలు, 25 నుంచి 15వేల జనాభా కేటగిరిలో తుర్క యంజాల్, కోరుట్ల, సిరిసిల్ల మున్సిపల్ సంస్థలు ఆజాతీ 75వ స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు గెలుచుకున్నాయని ఆయన తెలిపారు.

కెసిఆర్ కొత్త జాతీయ పార్టీ ముహూర్తం సమీపిస్తున్న వేళ..

## మంత్రులు, పార్టీ జిల్లా అధ్యక్షులతో సిఎం కెసిఆర్ కీలక భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించబోతున్న కొత్త జాతీయ పార్టీకి ముహూర్తం సమీస్తున్నది. దసరా పండుగ రోజు నూతన పార్టీని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. దసరా రోజునే(అక్టోబర్ 5న) మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల, పార్టీ సీనియర్ నేతల ఏకాభిప్రాయంతో కెసిఆర్ ప్రకటన చేయనున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో ముందస్తుగానే ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులతో సమావేశం జరగనుంది. ఈనెల 5న తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశం ఏర్పాటుపై ప్రాథమికంగా సిఎం కెసిఆర్ చర్చించనున్నట్లు సమాచారం. కెసిఆర్ పార్టీ నూతన జాతీయ ప్రకటన తర్వాత త్వరలోనే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తోంది. ఆ బహిరంగ సభలోనే పార్టీ జెండా, అజెండాను కెసిఆర్ ప్రకటించనున్నారని సమాచారం. భారత దేశ చిత్రపటంతో పాటు గులాబీ రంగు సైతం కెసిఆర్ జాతీయ పార్టీ జెండాలో మిళితమై ఉంటుందని తెలుస్తోంది. రైతులు, దళితులు, యువతను మేలుకొల్పే లక్ష్యంగా రూపొందించనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను హైలెట్ చేస్తూ తమ పార్టీ కేంద్రంలోకి వస్తే వీటిని దేశమంతా అమలు చేస్తామని చెబుతూ జాతీయ పార్టీని ముందుకు తీసుకువెళ్లనున్నట్లు సమాచారం. ఇక పార్టీ పేరు' భారత రాష్ట్ర సమితి' లేదా' భారత రాష్ట్రీయ సమితి' అని ప్రచారం జరుగుతోంది. కెసిఆర్ జాతీయ పార్టీ అంశంపై దాదాపుగా సస్పెన్స్ వీడినట్లే. ఆయన జిల్లాల పర్యటనల సందర్భంగా అనేక సభల్లో ప్రజల నుంచి అభిమతాన్ని కోరారు కూడా. సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో వెళ్లాల్సిన అవసరం ఉందని దేశంలోని పలువురు మేధావులు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు కూడా కోరుతున్నట్లుగా తెలుస్తోంది. ఉత్తర భారత్ నుంచి, దక్షిణ భారత్ నుంచి పలువురు సీనియర్ రాజకీయ నేతలు ప్రగతి భవన్‌కు వచ్చి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వస్తే మద్దతు ఇస్తామని నేరుగా చెప్పిన ఉదంతాలు కూడా ఉన్నాయి. కాగా, ఆదివారం సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో నిర్వహించే సమావేశం కీలకం కానుంది.

## రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్మరణం

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్మరణం చెందారు. ఈ ఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ మురళీ తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట్ మండలం హైదర్షాకోట్‌లో నివసిస్తున్న నందన్ కుమార్(36) శంకర్‌పల్లి మండలంలోని ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్(ఐబీఎస్)లో ఒడి శాఖ అడిషనల్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రోజూలాగే విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తుండగా గండిపేట్‌లోని సీబీఐటి వద్ద వెనుక నుంచి వేగంగా దూసుకువచ్చిన ఇక్ఫాయ్ కళాశాల విద్యార్థుల ఎక్స్‌యూవి-500 కారు (టిఎస్10ఇఏ 1134) నందన్‌కుమార్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాద ఘటనలో ఎగిరి రోడ్డుపక్కన ఉన్న పొదల్లో పడిన నందన్‌కుమార్ తీవ్ర రక్తస్రావం కావడంతో దుర్మరణం చెందారు. వేగం అదుపు తప్పడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ కారులో ముగ్గురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వీరిలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు స్థానికుల ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగాక ఆ విద్యార్థులంతా కలిసి సంఘటనా స్థలంలోనే కారును వదిలేసి పారిపోయరు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## ప్రపంచ శాంతిసభను విజయవంతం చేయండి

### ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త :** నేడు జింఖానా గ్రౌండ్‌లో జరిగే ప్రపంచ శాంతి మమాసభలను విజయవతం చేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ అన్నారు. ఈసభకు మొత్తం 28దేశాల అధినేతలు రానున్నారని చెప్పారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాగాయకుడు గద్దర్‌తో కలిసి ప్రత్యేక పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ ప్రపంచ శాంతిసభను అడ్డుకునేందుకు సిఎం కెసిఆర్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తమసభకు అనుమతి ఇవ్వలేదన్నారు. ప్రపంచంలోని అన్ని సమస్యలకు ఆర్తిక అసమానతలే కారణమని ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన తెలిపారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ శాంతి మహాసభలకు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వేములవాడలో పూల సంబురం



అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

పాల్గొన్న గవర్నర్ తమిళిసై, ఎమ్మెల్యే రమేష్‌బాబు, కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రతి ఇల్లు పూల పరిమళంగా మారింది. పట్టణ కూడళ్ళలో మధురంగా వినిపించిన పాటలకు అందరూ జతకలిసి నారీ శక్తి స్ఫూర్తిగా అడుగులు వేశారు. కులాలకు అతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దం పట్టాయి. 7 రోజుల పాటు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలైన సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి. వేములవాడ పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. 22 లక్షల రూపాయలతో మున్సిపల్ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వాడవాడలా కోలాటపాటలు మధ్య మహిళలు బతుకమ్మ ఆడి పాడారు. యువతులు సెల్ఫీలకు ఉత్సాహం చూపారు. వేములవాడలో మిగతా ప్రాంతాలకు భిన్నంగా ఏడో రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తంగేడు, గునుగు పూలు, బంతిపూలు పట్టుకుచ్చులతో పాటు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడపడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్టసుఖాలు ప్రేమ స్నేహం బంధం ఆప్యాయతలు భక్తిభయం చరిత్ర పురాణాలు మేళవించాయి. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాజన్న ఆలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, విమలక్క తదితరులు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

**బతుకమ్మ తెప్ప వద్ద విద్యుత్ కాంతులు**

సద్దుల బతుకమ్మ వేడుకల కోసం బతుకమ్మ వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ లైట్లతో లైటింగ్, సీరియల్ బల్బుల ఏర్పాటు చేశారు. బతుకమ్మ తెప్ప వద్దకు రావడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ద్వారం సుందరంగా తీర్చిదిద్ది ఆడపడుచులను ఆహ్వానించారు. ప్రత్యేక స్టేజీపై రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు బతుకమ్మ నిమజ్జనం చేయడానికి వచ్చిన మహిళలకు స్వాగతం పలికారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దసరా, దీపావళి సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ బంపర్ ఆఫర్లు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ప్రకృతిలోని ప్రతి రుతువుకు ప్రాముఖ్యం ఉంది. వర్షాకాలానికి వీడ్కోలు చెబుతూ శరత్కాలినిక స్వాగతం పలికే శుభ తరుణంలో దసరా, దీపావళి పర్వదినాల సందడి చేస్తాయి. ప్రతి ముంగిలి కళలాడే ఈ జంట వేడుకల కోసం సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ సెప్టెంబరు 12 నుంచి అక్టోబరు 25 వరకు ఆకర్షణీయమన డిస్కౌంట్‌ను అందజేయడంతో పాటు ఆరు కోట్ల విలువ చేసే బహుమతులతో కూడిన లక్కీ బంపర్ డ్రాను ప్రకటించారు. సెప్టెంబరు 5వ తేది బుధవారం దసరా సందర్భంగా, అదేవిధంగా అక్టోబరు 25న మంగళవారం దీపావళి సందర్భంగా బంపర్ డ్రా ఫలితాలు వెలువడుతాయి. వీటి ద్వారా విజేతలకు 50




మారుతి సుజికి ఎస్‌ప్రియో కార్లు, 130 బైక్ ఓ ఎలక్ట్రిక్ బైకులు, 100 వెండి పళ్లాలు, 1140 ఇండక్షన్ స్టౌలు, 480 ట్యాబ్ ఇంకా ఎన్నో ఎన్నోన్నో అద్భుతమైన బహుమతులు సొంత చేసుకోవచ్చు. ఈ డబ్బుల్ ధమాకా డిస్కౌంట్ ఆఫర్‌లో భాగంగా చీరెలు, మెన్స్‌వేర్‌పై ఆకర్షణీయమైన డిస్కౌంటి అదేవిధంగా అమ్మకాలలో అతి తక్కువ మూడు శాతం తరుగుతో బంగారు ఆభరణాలు, తరుగు, మజూరు లేని వెండి ఆభరణాలు అందుబాటులో ఉంటాయి. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరక్టర్ పవిఎస్ అభినయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల వారికి దసరా, దీపావళి, పర్వదినాలు, ఈ సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌న కస్టమర్ల కోసం ప్రత్యేకమైన డిస్కౌంట్స్‌తో పాటు విస్తృత శ్రేణికి చెందిన తాజా కలెక్షన్‌పై సరసరమైన ధరలను ప్రకటించింది. దసరా-దీపావళి లక్కీ బంపర్ డ్రాలో ఆరు కోట్ల విలువైన బహుమతులను రెండు వేల మంది విజేతలకు అందజేస్తుందని ఒక ప్రకటన తెలియజేశారు.

## రౌండ్‌టేబుల్ సమావేశాన్ని అడ్డుకోవడం అప్రజాస్వామికం

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో' పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సంస్థపై నిర్బంధం నిషేధం' అంశంపై నిర్వహించతలపెట్టిన సమావేశాన్ని పోలీసులు అడ్డుకుని, రద్దు చేయడం అప్రజాస్వామికమని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణ రావు ఖండించారు. బాగ్‌లింగంపల్లి సుంద రయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం, కోఆర్డినేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ ఆర్గనైజేషన్(సీడీఆర్ఓ) సంయుక్తంగా సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. పిఎఫ్ఐ దాని అనుబంధ సంస్థలపై విధించిన నిషేదాన్ని ఖండించడానికి ఈ సమావేశాన్ని, మత హర్షణలకు దారి తీస్తుందని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తుందనే కారణంతో అడ్డుకోవడం అప్రజాస్వామ్యం అని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ విచారణ సంస్థల నుంచి ఆదేశాలున్నానే కారణంలో సమావేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. పిఎఫ్ఐ దాని అనుబంధ సంస్థలపై విధించిన నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని,' ఉపా' చట్టాన్ని రద్దు చేయాలని, ఈ చట్టం కింద నమోదు చేసిన అక్రమకేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్-19 ప్రకారం ఏ సంస్థ, సమూహమైన తన రాజకీయ పంథాన్ని, స్వేచ్ఛగా, యదేచ్ఛగా ప్రచారం చేసుకోవచ్చని, ఆ క్రమంలో ఎవరైనా దారి తప్పి హింసకు పాల్పడితే వారిని శిక్షించడానికి అవసరమైన చట్టాలు ఉండనే ఉన్నాయని, భారతదేశం హిందూ దేశమని, కేవలం హిందువులే ఇక్కడ నివసించాలని, ముస్లీం, క్రిస్టియన్, మైనారిటీలకు ఇక్కడ స్థానం లేదని భావించడం రాజ్యాంగంలో ఉన్న లౌకికవాదానికి విరుద్ధమన్నారు.

## కెసిఆర్ కుటుంబంలో 'సజ్జల' చిచ్చు

● టిఆర్ఎస్ జోలికి వస్తే ఊరుకునేది లేదు
● వైఎస్సార్‌సిపి బిజెపికి బి-పార్టీగా నిలుస్తోంది
● పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్




శనివారం కరీంనగర్‌లో మంత్రి గంగుల కమాలకర్ మీసేవ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబంలో వైఎస్సార్‌సిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి, అమర్నాథ్‌రెడ్డిలు చిచ్చులు పెట్టాలని చూస్తున్నారంటూ బిసి పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. కరీంనగర్‌లో శనివారం మంత్రి మీసేవ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యాల్ని కప్పిపుచ్చుకునేందుకు పచ్చని తెలంగాణలో చిచ్చుపెట్టవద్దని ఏపి నాయకులకు మంత్రి సూచించారు. కేసీఆర్‌ను విడదీసేలా ఏపి మంత్రులు అమర్నాథ్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఏపి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్న ప్రకటనలపై విరుచుకుపడ్డారు. యావద్దేశం కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటుందని, మహారాష్ట్ర, కర్నాటక, ఏపి రాష్ట్రాల్లో కెసిఆర్ నాయకత్వ కావాలని ప్లెక్సీలు వెలిసిన వార్తల్ని ప్రస్తావించిన గంగుల కెసిఆర్ సారథ్యంలోని జాతీయ పార్టీ ఏర్పాటు తర్వాత ఖచ్చితంగా ఏపిలో పాగా వేస్తామన్నారు. టిఆర్ఎస్ అంటే ఒక కుటుంబం లాంటిదని , కెసిఆర్ ఆ కుటుంబానికి తండ్రిలాంటి వారన్నారు. కుటుంబంలో నుంచి ఒక్కరిని వేరుచేసే కుట్రలు ఫలించవన్నారు. వైఎస్సారిసిపి ప్రభుత్వం బిజెపికి బి టీంలా పనిచేస్తూ ఎదురించే ధైర్యం లేకుండా రైతుల పొట్టగొట్టేలా మీటర్లు పెట్టిందని విమర్శించారు. ఏపి ప్రభుత్వం ఎక్కడా ధైర్యంగా బిజెపిని ఎదిరించిన ప్రశ్నించిన ధాఖలాలు లేవన్నారు. ధైర్యంగా బిజెపిని కెసిఆర్ ప్రశ్నించారని గుర్తుచేశారు. పాలనావైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కెసిఆర్ కుటుంబంపై కుట్రలకు దిగారన్నారు. సింగరేణిలో, కరెంటులో ఏపి చొరబాటు ఏంటని ప్రశ్నించారు. దేశానికి మార్గదర్శకంగా ఎదుగుతున్న తెలంగాణను ఓర్వలేకుండా బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వైసిపి జతకలిసిందన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల కన్నా తెలంగాణ పథకాలు ఎలా ఆదర్శమో అలాగే ఏపి విషయంలోనూ హరీష్‌రావు మాట్లాడారని, దీన్ని ఎదుర్కునే దమ్ము లేకనే వ్యక్తిగత హననం చేస్తున్నారన్నారు. 2014కు ముందు సజ్జల ఎక్కడున్నారని, జగన్ కుటుంబంలో ఉడుములా చేరి తల్లిని కొడుకుని అన్నని చెల్లిని విడదీసినట్లుగా ఇక్కడ చేస్తామంటే కుదరదన్నారు. అమరావతి నుంచి హైదరాబాద్‌లోకి వలసలు వస్తున్నారని, ఏపి నుంచి తెలంగాణ వచ్చిన వాళ్లను తిరిగిరమ్మని అడిగితే వస్తారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారుడిగా ఉండి రెండు, మూడు రాజధానులకు సలహాలిచ్చుకోవాలని, తెలంగాణ వ్యవహారాల్లో తలదూర్చొద్దని ఘాటుగా బదులిచ్చారు. సమావేశంలో మంత్రి గంగులతో పాటు మేయర్ సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, ముఖ్య నేతలు చల్ల హరిశంకర్, అనిల్ పాల్గొన్నారు.

## గజ్వేల్ నుండే కెసిఆర్ పోటీ చేస్తారు

### సిఎం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం శుభపరిణామం

### మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

**గజ్వేల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ నుండే ఎమ్మెల్యేగా పోటీ చేయాలని, రానున్న ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని మాజీ ఆప్కో డైరెక్టర్ తలకొక్కుల రాజు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక రోల్‌మోడల్‌గా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 1981 నుండి నేను సర్పంచ్‌గా, డిసిసిబి చైర్మన్‌గా, ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నో పదవులు అనుభవించానని, గజ్వేల్ నుండి సిఎం కెసిఆర్ పోటీ చేస్తే గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో కూడా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని, గజ్వేల్‌కు ఎమ్మెల్యేగా సిఎం కెసిఆర్ ఉండడం గజ్వేల్ ప్రజల అదృష్టమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, సిఎం కెసిఆర్ గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. అలాగే సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి వెళ్ళడం శుభపరిణామమని, దేశ స్థాయిలో సిఎం కెసిఆర్ సేవలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు శివ తదితరులు ఉన్నారు.

## బెంజ్ కారు కొనే స్తోమత నాకు లేదు

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**ముంబయి, అక్టోబరు 1:** తనకు బెంజ్ కారు కొనే స్తోమత లేదని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. పుణెలోని చకన్ తయారీ యూనిట్‌లో అసెంబుల్ చేసిన ఇక్యూఎస్ 580 ఫోర్ మ్యాటిక్ ఇవిని గడ్కరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెంజ్ ఇండియాకు ఆయన ఓ సూచన చేశారు. మెర్సిడెస్ బెంజ్ ధర తగ్గి అందుబాటులోకి రావాలంటే భారత్‌లో ఉత్పత్తులు



పెంచాలని గడ్కరీ కోరారు. ధర తగ్గితే కొనుగోలుకు ముందుకు వచ్చేవారి సంఖ్య పెరుగుతుందన్నారు. తాను కూడా మధ్యతరగతికి చెందినవాడినని, అందువల్ల ఈ కారు కొనలేనని గడ్కరీ సరదాగా అన్నారు. గడ్కరీ ఆవిష్కరించిన ఇవి ధర కోటీ 55 లక్షలు. దేశంలో విద్యుత్ వాహనాలకు మార్కెట్ ఉందని, ఇప్పటివరకు 15 లక్షల 70 వేల ఇవిలు రిజిస్టరయ్యాయని ఆయన తెలిపారు. వీటి విక్రయాలు 335 శాతం పెరిగాయని, దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా సాగుతోందని గడ్కరీ తెలిపారు. దాంతో, బెంజ్ కార్లకు మంచి మార్కెట్ ఉంటుందన్నారు.

# 'అల్లు స్టూడియోస్' లాభాపేక్ష కోసం కాదు



నేడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య శతజయంతి సందర్భంగా అల్లు అరవింద్ నేతృత్వంలో, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా అల్లు కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లో కొత్త ఫిల్మ్‌స్టూడియో 'అల్లు స్టూడియెస్'ను ప్రారంభించారు. ఈ శతజయంతి వేడుకలో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, పాన్ ఐడియా స్టార్ అల్లు అర్జున్, అల్లు శిరీష్, మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ముందుగా అల్లు రామలింగయ్య, మా మామయ్య శతజయంతి సందర్భంగా ముందుగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. ఎంతోమంది నటులు ఉన్న కొందరికి మాత్రమే ఈ రకమైన ఆత్మీయత, అభిమానం లభిస్తుంది. రామలింగయ్య వేసిన బాటలో అల్లు అరవింద్ నిర్మాతగా, అల్లు అర్జున్, అల్లు శిరీష్ నటులుగా ఈ రోజు అగ్రస్థానంలో ఉన్నారంటే దానికి కారణం కొన్ని దశాబ్దాలు క్రితం అల్లు రామలింగయ్య మదిలో నటుడిగా నిలద్రొక్కుకోవాలి అనే ఒక ఆలోచన. అల్లు అరవింద్‌ని నిర్మాతను చేయాలని గీతాఆర్ట్స్ స్థాపించారు. అలానే అల్లు బాబి, అల్లు అర్జున్, అల్లు శిరీష్ ఈ రోజు ఈ స్థాయిలో నిలద్రొక్కుకున్నారంటే మీరందరూ ఆయనను తలుచుకోవాలి. ఆయనకు నివాళులలు అర్పించుకోవాలి. అల్లు స్టూడియోస్ లాభాపేక్ష కోసం చేసిందని నేను అనుకోవట్లేదు, ఇది ఒక స్టేటస్ సింబల్. ఇది అల్లు రామలింగయ్యకు ఘనమైన గుర్తింపు. అల్లు రామలింగయ్య కృతజ్ఞతను తీర్చుకోవడం కోసమే దీనిని నిర్మించారు. ఈ రకమైన ప్రయత్నం చేసినందుకు అల్లు అరవింద్‌కు, అల్లు అర్జున్‌కు, శిరీష్‌కు, బాబీకి నా అభినందనలన్నారు.

అగ్రనిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ ముందుగా చిరంజీవికి కృతజ్ఞతలు తెలుపుతూ మా నాన్న చనిపోయి సుమారు 18 సంవత్సరాలు అయింది. కానీ ఇప్పటికీ ప్రతి ఏటా ఒక ఈటీవీలోనో, జెమిని టీవీలోనో కనిపిస్తారు. ఇంకా స్టూడియో అనేది ఎంత లాభాన్ని తీసుకొస్తుంది. ఎంత వ్యాపారం అనే దృక్పథంతో కట్టలేదు. ఈ స్టూడియో తరాలుగా ఉండిపోయే ఒక జ్ఞాపిక. ఇది ఒక సొంత స్పెసిలిటీ, ఇకపై స్టూడియో కాని గీతా ఆర్ట్స్ కాని పై నుంచి చూస్తాను తప్ప ఈ బాధ్యతలను నా తరువాత తరానికి అప్పగిస్తాను. వీరంతా దీనిని దిగ్విజయంగా నడిపిస్తారు అని ఆశిస్తున్నాను.

పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ ముందుగా మెగాస్టార్ చిరంజీవి తన తరపున, అల్లు కుటుంబ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ అనుకోవచ్చు అల్లు అరవింద్‌కు గీతా ఆర్ట్స్ బ్యానర్ ఉంది. వాళ్లకి పెద్ద ల్యాండ్ ఉండి ఉంటుంది. వాళ్లకి స్టూడియో పెట్టడం పెద్ద విశేషం కాకపోవచ్చు అని మీరు అనుకోవచ్చు. కానీ, ఈ స్టూడియో పెట్టిన పర్పస్ మాకేదో కమర్షియల్‌గా వర్కౌట్ అవుతుందని కాదు, ఈ స్టూడియోస్ పెట్టడానికి కారణం ఇది మా తాతయ్యకోరిక. ఆయన జ్ఞాపకంగా ఇది నిర్మించాం. ఇక్కడ మంచి మంచి సినిమాలు షూటింగ్ జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మాములుగా ఫాదర్ చనిపోతే కొన్నేళ్లు పూజ చేస్తారు. రోజులు మారే కొద్దీ చనిపోయిన వాళ్ల మీద ప్రేమ ఉంటుంది. వాళ్లు గుర్తుంటారు కాని ముందుగా చెప్పినంత భారీస్థాయిలో మళ్లీమళ్లీ ఫంక్షన్‌లు చెయ్యరు. కానీ మా నాన్నగారు సంవత్సరాలు గడుస్తున్నా కొద్దీ ఇంకా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తున్నారు. మా నాన్న వాళ్ల నాన్నగారిని ఇంతలా ప్రేమిస్తున్నారు అని చూస్తే నాకు ముచ్చటేస్తుంది. వాళ్ల నాన్నని అంతగా ఇష్టపడే మా నాన్నకు నా అభినందనలు. అలానే ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా మమ్మల్ని ఎంకరేజ్ చేస్తున్నా మెగా అభిమానులకు, నన్ను ప్రేమించే నా ఆర్మీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, అలానే ఇక్కడ ఉన్న ప్రతీ ఒక్కరికీ, అలానే మీడియాకు, పోలీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాన్నారు

## ప్రిషెడ్యూల్ వర్క్‌షాప్‌లో

# 'హరిహర వీర మల్లు'



విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు ప్రేక్షకులను మెప్పించగల విజయవంతమైన చిత్రాలను రూపొందించడంతో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దిట్ట. ఆయన పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా 'హరిహర వీర మల్లు' అనే చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

సాధారణ చిత్రాలతోనే ఏ హీరోకి సాధ్యంకాని విధంగా అసాధారణమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు పవన్ కళ్యాణ్. మొదటిసారి ఆయన ఇలాంటి భారీ స్థాయి పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు. తన అభిమానులతో పాటు తెలుగు, భారతీయ సినీ ప్రేమికుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే చిత్రాన్ని అందించడానికి ఆయన సిద్ధమవుతున్నారు.

వెండితెరపై అద్భుతం సృష్టించడం కోసం చిత్ర బృందం శక్తికి మించి కష్టపడుతోంది. చిత్రీకరణ నుండి కొంత విరామం తర్వాత రాబోయే షెడ్యూల్‌లో పాల్గొనే ప్రధాన నటీనటులు, కొంతమంది ముఖ్యమైన సాంకేతిక నిపుణులతో ప్రీ షెడ్యూల్ వర్క్‌షాప్ నిర్వహించాలని చిత్ర బృందం నిర్ణయించుకుంది. మునుపెన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రానికి వర్క్‌షాప్ అనేది ఎంతగానో సహాయపడుతుంది. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ప్రేక్షకులకు ఓ పరిపూర్ణమైన చిత్రాన్ని అందించాలన్న సంకల్పంతో ఈవర్క్‌షాప్ తలపెట్టారు. దసరా నవరాత్రులు సందర్భంగా ఈ రోజు ఉదయం వేకువఝామున సరస్వతి అమ్మవారికి పూజాదికాలు నిర్వహించిన అనంతరం చిత్రబృందం ఈవర్క్‌షాప్‌కు సమాయత్తమైంది.

ఈ వర్క్ షాప్ గురించి పవన్ కళ్యాణ్‌తో దర్శకుడు క్రిష్ చర్చించారు. పవన్‌కళ్యాణ్ అంత పెద్ద స్టార్ అయినప్పటికీ షూటింగ్‌కి వెళ్లే ముందు తాను, తన తోటి నటీనటులు పాత్రల గురించి మరింత అవగాహన పొందేందుకు, స్క్రిప్ట్ గురించి బాగా చర్చించుకోవడానికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో వర్క్‌షాప్‌కు వెంటనే అంగీకరించారు. దర్శకుడు క్రిష్, పవన్ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో వెండితెర అనుభూతిని అందించడానికి ఈ స్థాయిలో కష్టపడుతున్నారు.

ఈ ప్రీ షెడ్యూల్ వర్క్ షాప్‌లో పవన్ కళ్యాణ్‌తో పాటు నిధి అగర్వాల్, సునీల్, సుబ్బరాజు, రఘుబాబు, రచయిత-హాస్యనటుడు హైపర్ ఆది, వారితో పాటు చిత్ర సమర్పకులు ఎ.ఎం.రత్నం, నిర్మాత ఎ.దయాకర్‌రావు, సంగీత దర్శకులు కీరవాణి, ఛాయా గ్రాహకుడు వి.ఎస్.జ్ఞాన శేఖర్, విజయ్, చింతకింది శ్రీనివాసరావ్, ఇతర ముఖ్యమైన సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారు. వర్క్‌షాప్ ముగిసాక అక్టోబర్ రెండో వారం తర్వాత నుండి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది.

మెగా సూర్య ప్రొడక్షన్స్‌లో, ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ ఎత్తున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'ఖుషి'వంటి ఆల్‌టైం క్లాసికహిట్, 'బంగారం' చిత్రం తర్వాత పవన్‌తో ఎ.ఎం.రత్నం చేస్తున్న చిత్రమిది. లెజెండరీ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి తొలిసారిగా పవన్‌కళ్యాణ్ చిత్రానికి సంగీతం అందిసున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## శ్రీవిష్ణు సరసన రెబా మోనిక

వెర్సటైల్ హీరో శ్రీ విష్ణు కొత్త సినిమా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఇటీవలే ప్రారంభమైన 'వివాహ భోజనంబు' (ఒటిటి రిలీజ్)తో ఆకట్టుకున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి హాస్య మూవీస్ పతాకంపై రజేష్ దండా నిర్మిస్తున్నా ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన కథానాయికగా రెబా మోనికాను ఎంపిక చేశారు. ఈమె గతంలో మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో ఆకట్టుకున్నారు. హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 3గా పూర్తి ఫన్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రానికి భాను బోగవరపు కథని అందించగా, నందు సవిరిగాన డైలాగ్స్ అందిస్తున్నారు. అబ్బరాజు ఈ చిత్రానికి స్క్రీన్ ప్లేరాశారు. అత్యున్నత సాంకేతిక నిపుణుల బృందం గోపీ సుందర్ సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, ఛోటా కె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. తారాగణం: శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, దేవి. సమర్పణ: అనిల్ సుంకర, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రామ్అబ్బరాజు, నిర్మాత రాజేష్ దండా.

# కసితో చేసిన సినిమా 'ది ఘోస్ట్'



కింగ్ నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల 'ది ఘోస్ట్' విడుదల తేదీ దగ్గరపడటంతో చిత్ర నిర్మాతలు ప్రమోషన్ల జోరుపెంచారు. థియేట్రికల్ ట్రైలర్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచిన మేకర్స్ తాజాగా రిలీజ్ ట్రైలర్‌ని విడుదల చేశారు. థియేట్రికల్ ట్రైలర్ లాగానే రిలీజ్ ట్రైలర్ కూడా యాక్షన్‌తో పాటు అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుంది. ది ఘోస్ట్‌గా నాగార్జున పాత్రకు బిగినింగ్ యాక్షన్ బ్లాక్ హైవోల్టేజ్ ఎలివేషన్ ఇస్తుంది. 'డబ్బు, సక్సెస్ ఆనందం కంటే శత్రువులను ఎక్కువ తెస్తుంది' అని నాగార్జున చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఇందులో నాగార్జునకి చాలామంది శత్రువులు ఉన్నారు. అండర్ వరల్డ్ నుండి అతని సోదరి కుటుంబాన్ని రక్షించే బాధ్యతను తీసుకోవడంతో శత్రువుల జాబితా మరింత పెరుగుతుంది. ట్రైలర్‌లో నాగార్జున హైలీ ఇంటెన్స్‌గా కనిపించి డెడ్లీ స్టంట్స్‌లో ఆశ్చర్యపరిచారు. స్టైలిష్, యాక్షన్ థ్రిల్లర్‌లను డీల్ చేయడంలో స్పెషలిస్టుయిన ప్రవీణ్ సత్తారు యాక్షన్ సినిమా ప్రేమికులకు ది ఘోస్ట్‌ని ఫుల్ మీల్ ఫీస్ట్‌గా తీర్చిదిద్దారు. అలాగే ఇందులో ఫ్యామిలీ, యూత్ ఎలిమెంట్స్ కూడా వున్నాయి. నాగార్జున, సోనాల్ చౌహాన్ ఇంటర్‌పోల్ ఆఫీసర్స్‌గా కనిపించారు. నాగార్జున సోదరిగా గుల్ పనాగ్, మేనకోడలుగా అనిఖా సురేంద్రన్ పాత్రలు కూడా ఆసక్తికరంగా వున్నాయి.

రిలీజ్ ట్రైలర్ ఈవెంట్ లాంచ్ ఈవెంట్‌లో నాగార్జున మాట్లాడుతూ..నారాయణ్ దాస్‌నారంగ్ నాతో సినిమా తీయాలని కోరిక. అలా ఈ సినిమా మొదలైంది. ముందుగా నిర్మాతలు సునీల్ నారంగ్ పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, శరత్ మరార్‌కి కృతజ్ఞతలు. 'ది ఘోస్ట్' చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా గొప్ప నిర్మాత విలువలతో తీశారు. ఈ సినిమాని ఒక కసితో తీశాం. ఇందులో సాంకేతిక విలువలు నెక్స్ లెవల్‌లో వుంటాయి. దర్శకుడు ప్రవీణ్‌తో పాటు మిగతా సాంకేతిక నిపుణులు అంతా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. కంటెంట్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ ట్రైలర్‌ని కూడా ప్రవీణ్ అద్భుతంగా కట్ చేశారు. ఒక కాన్సెప్ట్‌తో వున్న కంటెంట్ ఇది. సినిమా కోసం చాలా ఎక్సయిట్‌గా ఎదురుచూస్తున్నాం. సాంకేతిక నిపుణుల, నటీనటులు పనితరం గరించి సక్సెస్ మీట్‌లో మాట్లాడతాను. అనంతపురం ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మా సినిమాకి బెస్ట్ విశేష్ అందించడం చాలా ఆనందంగా వుంది. చిరంజీవి కృతజ్ఞతలు. విడుదలౌతున్న అన్ని సినిమాలు అద్భుతంగా ఆడాలి' అని కోరారు. దర్శకుడు ప్రవీణ్ సత్తారు మాట్లాడుతూ ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ ట్రైలర్ కూడా మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. ది ఘోస్ట్‌తో నాగార్జున ఒక యాక్షన్ విజువల్ ఫీస్ట్‌ని ఇవ్వబోతున్నారు. సినిమా కోసం చాలా ఎక్సయిట్‌గా ఎదురుచూస్తున్నాం. మేము ఫైనల్ కాపీ చూసుకున్నప్పుడు ఎంత ఎక్సయిట్ అయ్యామో ఆ ఎక్సయిట్మెంట్ ప్రేక్షకులకు కూడా వస్తుందని నమ్ముతున్నాను. విజయదశమి రోజు ది ఘోస్ట్ వస్తోంది. మీ అందరి మనసులని గెలుచుకుంటుంది. బిగ్ స్క్రీన్‌పై సినిమాని ఎంజాయ్ చేయాలి' అని కోరారు.

సోనాల్ చౌహాన్ మాట్లాడుతూ ది ఘోస్ట్ నాకు చాలా స్పెషల్‌మూవీ. ఈ సినిమాలో నాకు కింగ్ నాగార్జునతో యాక్షన్ చేసే అవకాశం వచ్చింది. ప్రవీణ్ సత్తారు డైరెక్షన్‌లో చేయడం ఆనందంగా వుంది. నన్ను ఇలాంటి యాక్షన్ రోల్‌లో ప్రేక్షకులు ఇప్పటివరకూ చూడలేదు. అక్టోబర్ 5న ది ఘోస్ట్‌ని బిగ్ స్క్రీన్‌పై చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. సునీల్‌నారంగ్, జాన్వి, అదిత్ మరార్ ఈ వేడుకలో పాల్గొన్నారు. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్‌తో కలసి పుస్కూర్ రామ్‌మోహన్ రావు, శరత్‌మరార్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.

భరత్, సౌరబ్ ద్వయం ఈ సినిమా పాటలని స్కోర్ చేస్తున్నారు. ముఖేష్ జి సినిమాటోగ్రఫర్‌గా, బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్‌గా, దినేష్ సుబ్బరాయన్, కేచ్ స్టంట్ మాస్టర్స్‌గా ఈ చిత్రానికి పనిచేస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 5న థియేటర్లలోకి రానుంది.

## 'ఓదెల రైల్వేస్టేషన్' సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్: సంపత్ నంది



హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా, సాయిరోనక్, పూజిత పొన్నాడ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'. కె.కె.రాధా మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకుడు. ప్రముఖ దర్శకుడు సంపత్ నంది ఈ చిత్రానికి కథను అందించారు. ఆగస్ట్ 26 నుంచి తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. రనా అండ్ రస్టిక్, ఇన్‌టెన్స్ మూవీగా ఓదెల రైల్వేస్టేషన్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను శుక్రవారం చిత్ర యూనిట్ సెలబ్రేట్ చేసింది. అందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులకు షీల్డులను అందించటంతో పాటు కేక్ కూడా కట్ చేసింది చిత్ర బృందం.

ప్రతి శుక్రవారం కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులకు అందిస్తామని చెప్పటమే.. చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ వస్తోన్న మాధ్యమం 'ఆహా'. తెలుగు ఆడియెన్స్ మెచ్చే, నచ్చే కంటెంట్‌ను అందిస్తూ వారి హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్న 100 శాతం తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో ఓదెల రైల్వే స్టేషన్ రిలీజై వైవిధ్యమైన చిత్రంగా ఇటు ప్రేక్షకులు, అటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

గగన్ మాట్లాడుతూ "సంపత్ నంది పెద్ద దర్శకుడిగా సినిమాలు చేస్తున్నప్పటికీ చిన్న సినిమాలను కూడా రూపొందిస్తూ కొత్త నటీనటులను బాగా ఎంకరేజ్ చేస్తుంటారు. ఈ సినిమాలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. ఓదెల రైల్వే స్టేషన్‌ను ప్రతి తెలుగువారికి దగ్గర చేసిన ఆహా టీమ్‌కు ధన్యవాదాలు" అన్నారు.

డైరెక్టర్ అశోక్ తేజ మాట్లాడుతూ "ఓదెల రైల్వేస్టేషన్" చిత్రానికి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇంత మంచి కథను అందించిన సంపత్ నందిగారికి, నాకు దర్శకుడిగా అవకాశం ఇచ్చిన రాధా మోహన్‌కి జీవితాంతం రుణపడి ఉంటాను.సినిమాలో నటీనటులు, సాంకేతిక నిపుణులకు థాంక్స్" అన్నారు.

నిర్మాత కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ "ఏమైంది ఈవేళ" చిత్రం నుంచి నాకు, సంపత్‌కి మధ్య అనుబంధం కొనసాగుతోంది. ప్రేక్షకులు కూడా ఆదరిస్తున్నారు. కోవిడ్ సమయంలో చాలా కేర్ తీసుకుని షూటింగ్ చేశాం. మా సినిమాను నమ్మి దాన్ని ప్రేక్షకులకు అందించటానికి ముందుకు వచ్చిన ఆహా యాజమాన్యానికి ధన్యవాదాలు. కథ వినగానే వశిష్ట అయితే రెమ్యునరేషన్ తీసుకోకుండా యాక్ట్ చేస్తానన్నాడు. డిఫరెంట్ రోల్‌లో కనిపించాడు. పూజిత పొన్నాడకు థాంక్స్. హెబ్బా పటేల్ గ్లామర్ పాత్రలకు భిన్నంగా ఆ రోల్ చేసిన తీరు అభినందనీయం. అశోక్ తేజ అండ్ టీమ్ మంచి సినిమాను అందించారు. అందరికీ థాంక్స్" అన్నారు.

సాయి రోనక్ మాట్లాడుతూ 'ఓదెల రైల్వేస్టేషన్'లో ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటించటానికి చాలా ప్రిపేర్ అయ్యాను. సంపత్ నందిగారు, మా డైరెక్టర్ అశోక్ ఎంతో హెల్ప్ చేశారు. ఆహాలో ఏ కంటెంట్ ఓపెన్ చేసినా చూడబుద్ధేస్తుంది. అంత మంచి కంటెంట్ అందుబాట్లో ఉంటుంది. ఇప్పుడు ఓదెల రైల్వే స్టేషన్‌తో వారితో అనుబంధం ఏర్పడటం చాలా సంతోసంగా ఉంది" అన్నారు.



## నవంబర్ 11న

# 'మసూద'

'మళ్లీ రావా', ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' వంటి విజయవంతమైన బ్లాక్‌బస్టర్‌ల తర్వాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికే తన మూడో సినిమా 'మసూద'ను ప్రకటించింది.

'మళ్లీ రావా' ఒక లవ్ స్టోరీ, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఒక డిటెక్టివ్ థ్రిల్లర్, ఇప్పుడు మేకర్స్ మసూదతో మరో కొత్త జానర్ హారర్-డ్రామాతో వస్తున్నారు. ఇది నవంబర్ 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్ నక్క మాట్లాడుతూ "మనం ఒక మంచి హారర్ డ్రామాను చూసి చాలా కాలం అయ్యింది. మంచి హారర్ చిత్రాలలో మసూద ఒకటిగా నిలుస్తుందని నా గట్టి నమ్మకం. ఇప్పటివరకు విడుదలైన టీజర్‌కి, పోస్టర్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళంలో కూడా ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. అతి త్వరలో ఇతర వివరాలను తెలియస్తాయం" అన్నారు.

సంగీత, తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, శుభలేఖ సుధాకర్, అఖిలారామ్, బాంధవి శ్రీధర్, సత్యం రాజేష్, సత్యప్రకాష్, సూర్యారావు, సురభి ప్రభావతి, కృష్ణతేజ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

## దసరాకు నాని

# 'దసరా' నుంచి మాసియెస్ట్ సాంగ్ రిలీజ్



నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ దసరా నుంచి మాస్, రగ్గడ్ డ్యాన్స్ మూవ్‌లతో కూడిన మాసియెస్ట్ లోకల్ స్ట్రీట్ సాంగ్ దసరా రోజున విడుదల కానుంది. సంతోష్ నారాయణ్ స్వరపరిచిన ధూమ్ ధామ్ ధోస్థాన్ పాటలో బొగ్గు గనుల్లో తన స్నేహితులతోపాటు అద్భుతమైన డ్యాన్సలతో అలరించబోతున్నారు నాని. తాజాగా ఈ పాట నుంచి విడుదలైన పోస్టర్ నాని రా, రస్టిక్ గెటప్ ఊహాతీతంగా ఉంది. గుబురు గడ్డం, మాసీ జట్టు, లుంగీ ధరించి, లోపల బనియన్, ఓపెన్ షర్టుతో మిలియన్ డాలర్ల చిరునవ్వుతో మెస్మరైజ్ చేశారు నాని. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు.

జాతీయ అవార్డు విన్నర్ కీర్తి సురేష్ ఈ సినిమాలో నానికి జోడిగా కనిపించనుంది. సముద్రఖని, సాయి కుమార్, జరీనావహాబ్ కీలక పాత్రలలో కనిపించనున్న ఈ చిత్రానికి సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు.

ఈ చిత్రానికి ఎడిటర్‌గా నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా విజయ్ చాగంటి వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ మల యాళం, హిందీ భాషల్లో 30 మార్చి 2023న విడుదల కానుంది. తారాగణం: నాని, కీర్తి సురేష్, సముద్రఖని, సాయి కుమార్, జరీనా వహాబ్ తదితరులు. దర్శకత్వం: శ్రీకాంత్ ఓదెల, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్, డివోపి: సత్యన్ సూర్యన్ ఐ.ఎస్.సి, సంగీతం: సంతోష్ నారాయణన్,

# మహిళా చైతన్య ఉద్యమ సారథిగా..



పెళ్లంటే ఏమిటో తెలియని వయసులోనే ఆమెను ఓ అయ్య చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నాడు తండ్రి. పెళ్లయిన తర్వాత అతి కష్టం మీద ప్రైవేటు టెంత్ వరకు చదువుకుంది. ముగ్గురు పిల్లలను పెంచుకుంటూ ఎలాగో పన్నెండో తరగతి పూర్తి చేసింది. ఆ తర్వాత అనుకోకుండా అనేక మలుపులు తిరిగింది ఆమె జీవితం. మహిళా చైతన్య ఉద్యమ సారథిగా మారింది. ఆమె మూలంగా కొన్ని వేలమంది జీవితాలు బాల్య వివాహమనే చీకటిలో చిక్కుకోకుండా ఒడ్డున పడ్డాయి. ఆమె చేసిన పోరాటం సామాన్యమైనది కాదు. అందుకు స్ఫూర్తి ఎవరోకాదు. తనకు తనే మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు చెందిన ఓ లక్ష్మి.
పితృ స్వామ్య ఆధిపత్యం వల్ల మహిళా లోకానికి జరుగు తున్న అన్యాయం మీద గొంతు పెగల్చింది. తమకు హక్కులున్నాయనే నిజాన్ని మహిళలకు తెలియచెప్పింది. తమ జీవితంలో తమ ప్రమేయం లేకుండా జరుగు తున్న నిర్ణయాల మీద గళం విప్పుతున్నారు అక్కడి మహిళలు. లక్ష్మి చేపట్టిన మహిళా చైతన్య ఉద్యమంలో ఇప్పటి వరకు పదిహేడు వేల మంది జీవితాలు గట్టున పడ్డాయి. బాల్య వివాహపు ఊబిలో చిక్కుకోకుండా రక్షణ పొందిన వాళ్లు కొందరు, రెండవ వివాహపు కోరల్లో చిక్కకుండా తప్పించుకున్నవారు మరికొందరు.

పెద్దగా చదువులేని, ఒక సామాన్యగ్రామీణ మహిళ.. ఇంత పెద్ద ఉద్యమాన్ని చేపట్టడానికి స్ఫూర్తి ఎవరని లక్ష్మిని అడిగితే ఆమె చెప్పే సమాధానం ఒక్కటే. 'నాజీవితం బాల్యవివాహం అనే సుడిగుండంలో చిక్కుకుపోయింది. నన్ను నేను నిలబెట్టుకోవడానికి.. నేను చేసిన పోరాటం చిన్నది కాదు. ఇంతకంటే స్ఫూర్తి ఏం కావాలి' అని అడుగుతుంది.

లక్ష్మిది మహారాష్ట్ర, తుల్జాపూర్‌లో చర్మకారుల కుటుం బం. ఎనిమిదేళ్లకే పెళ్లి. వరుడు మేనమామ తనకంటే పదమూడేళ్ల పెద్దవాడు. 'ఇంట్లో ఉన్న ఆడపిల్లలందరినీ సంబంధాలు వెతికి పెళ్లి చేయడం కంటే చిన్నప్పుడే పెళ్లి చేస్తే ఒక బాధ్యత తప్పుతుందని మా అమ్మా నాన్నల ఆలోచన. అలా నాకు పెళ్లంటే ఏంటో తెలియని వయసులోనే పెళ్లయింది. కొంతలో కొంత మేలు ఏంటంటే.. పెళ్లయిన తర్వాత బడికి వెళ్లగలగడం. అయితే తొమ్మిదవ తరగతిలో ఉన్నప్పుడు మెచ్యూర్ కావడబతో అక్కడతో చదువు అగిపోయింది. చదువు కొనసాగించడానికి నా శాయశక్తులా ప్రయత్నించాను. భోజనం మానేసి అలకబూనాను. చచ్చిపోతానన్నా కూడా. మా అత్తవారింట్లో ఎవరూ నేను చదువుకోవడానికి ఒప్పు కోలేదు. పైగా వాళ్ల మాటను మా అమ్మచేత చెప్పించి నా నోరు నొక్కేశారు. కొన్నేళ్ల తరువాత ప్రైవేటుగా పదో తరగతి పూర్తి చేశాను. ముగ్గురు పిల్లలను పెంచుకుంటూ అతి కష్టం మీద పన్నెండు వరకు చదివాను. కానీ నాకు సంతృప్తి కలగలేదు' అని గతాన్ని గుర్తు చేసుకుంది లక్ష్మి.

**ఆర్థిక స్వావలంబన ..** ప్రభుత్వ సూచనతో స్వయం సహాయక బృందాల ఏర్పాటులో కూడా లక్ష్మి చురుగ్గా ఉంటోంది. అయితే ఆమె భర్త నుంచి విడిపోయిన మహిళలు, వితంతు మహిళల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వాళ్ల కోసం విడిగా బృందాలు చేసింది. వాటి పేరు ఏకల్ మహిళా సంఘటన్. అంటే సిగిల్ ఉమెన్‌కు ష్యూరిటీ అవసరం లేకుండా బ్యాంకు రుణాలు అందే టట్లు చొరవ తీసుకుంది. దాదాపు 200 మంది ఔత్సాహిక మహిళలకు శిక్షణనిచ్చింది. వారి ద్వారా మహిళలను చైతన్యవంతం చేసే మహోద్యమాన్ని విస్తృతం చేసింది. ఇలా రెండు దశాబ్దాల పాటు సాగిన ఆమె సామాజిక సహాయక ఉద్యమంలో లక్ష్మి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం పొందిన వాళ్లు పదిహేడు వేల మంది ఉన్నారని లక్ష్మిని సిఐఐ సిఇవో సీమా అరోరా ప్రశంసల్లో ముంచెత్తారు.

**పూల వర్షమే కాదు..** లక్ష్మి జీవితంలో ఆటుపోట్లు, పోరాటాలు, ప్రశంసల పూల వానలు మాత్రమే కాదు, సూటిపోటి మాటల రాళ్లు కూడా ఉన్నాయి. ఆమె భరత నిరక్షరాసుయడు. గేదెలను మేపడం, సాయంత్రం మద్యం తాగి తూలుతూ రాత్రికి ఇంటికి రావడం అతడి దినచర్య. ఊరిని ఉద్ధరించింది చాలని మీద చెయ్యి చేసుకునేవాడు. 'నీకింకా ముప్పై ఎనిమిదేళ్ల మాత్రమే. ఇంకా చాలా జీవితం ఉంది. ఈ ముళ్ల విడిపించుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించ'మని చెప్పిన అక్కచెల్లెళ్లలో పిల్లల కోసం కొన్ని తప్పవు అంటుంది లక్ష్మి ఆవేదనగా. ముఖ్యంగా తల్లి కోసం మాత్రమే అతడిని భర్తగా భరిస్తున్నట్లు ఆపోతుంటుంది. తన వైవాహిక జీవితాన్ని చూసిన ఏ తల్లిదండ్రులూ తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయరు. తన కష్టం మిగిలిన ఆడపిల్లలకు ఇలాగైనా ఉపయోగపడుతోంద. మంచిదేగా.. అంటుంది. పంటిబిగువున దుఃఖాన్ని అదిమిపెడుతూ. కొవ్వొత్తి కూడా తాను కాలిపోతున్నానని అనుకోదు. వెలునిస్తున్నానని మాత్రమే అనుకుంటుంది. లక్ష్మి కూడా అంతే.

**ఊరి డాక్టర్..** మా ఊరిలో చదువుకున్న వాళ్లు చాలా తక్కువ. రెండు వేల సంవత్సరంలో భారత్ వైద్య ప్రోగ్రామ్ ప్రారంభ మైంది. వైద్య సహాయకురాలిగా పని చేయడానికి ఆ మాత్రమైనా చదివిన మహిళను నేను మాత్రమే. ఊరిలో హెచ్ఐవి, టిబి, ఇతర అనారోగ్యాల చదివిన మహిళను నేను మాత్రమే. ఊరిలో హెచ్ఐవి, టిబి, ఇతర అనారోగ్యాల పాలైన వాళ్లను గుర్తించి వైద్య విభాగానికి రిపోర్టు ఇవ్వడంతో నా సర్వీస్ మొదలైంది. పంచాయతీ పెద్దల సూచనతో నాకు వైద్యంలో ప్రాథమిక నర్సింగ్ సేవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. చిన్న చిన్న అనారోగ్యా లకు మందులివ్వడం, గర్భిణులను నెలనెలా పరీక్షల కోసం పెద్దాసుపత్రికి తీసుకెళ్లడం వంటి పనులప్పగించారు. 300లతో మొదలైన నా జీతం ఇప్పుడు ఐదువేల రూపాయలైంది. ఒక్క సెంటు భూమి కూడా లేని నేను నా జీతంతో హాయిగా జీవిస్తు న్నాను. ముగ్గురు పిల్లలను చదివిస్తున్నాను. మా ఊరిలో వాళ్లు నన్ను చిన్న డాక్టరమ్మ అంటారు. వాళ్లకు నేను చెస్తున్నాను. బాల్యవివాహాలను వద్దని చెప్తూ, నా పోరాటాన్నే వివరిస్తున్నాను. చదువుతో వచ్చే జ్ఞానం, వ్యక్తిత్వం, స్వం సాధికారతకు కూడా నన్నే మోడల్‌గ చూస్తున్నారు. దాంతో నా మాటకు విలువ పెరుగుతోంది. ❑

## నేటి అలంకరణ

# శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



" ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్దధతీం ఘనాంత విలసచ్చీతాంశు తుల్య ప్రభామ్
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే శుంభాది దైత్యార్దినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 7వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళీదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలంలో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగుతుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

**అలంకారం :** తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్రం మెరూన్ రంగు కలిగి వుండాలి.

**మంత్రం :** 'ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోతరం పఠించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి దద్ధోద్యనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# నేడు వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపు తారు, వాటి ముద్దలు చేస్తారు

# సీతాకోకచిలుక.. సోయగాలు




సీతాకోక చిలుకలు..
స్వాతివాన చినుకులు..
అంటూ అందమైన అమ్మాయిలను
కవులు వర్ణించడం మామూలే.
ఆ రంగురంగుల రెక్కల సీతాకోక
చిలుకలు ఇప్పుడు బ్లవుజు డిజైన్లుగా
మారి పడతుల అందాన్ని మరింత
పెంచుతున్నాయి. ఏంటీ..
మీ మనసూ అటువైపు
ఎగురుతోంది!









# మిల్క్ పౌడర్ లడ్డూ..



**కావలసినవి:** మిల్క్ పౌడర్–1 కప్పు, చిక్కటిపాలు – పావు కప్పు, (కాచి చల్లార్చినవి), పంచదార–పావు కప్పు, నెయ్యి–4 టేబుల్ స్పూన్లు, ఫుడ్ కలర్–కొద్దిగా (అభిరుచిని బట్టి)

**తయారీ :** ముందుగా ఒక పాన్ తీసుకుని అందులో పాలు, పంచదార, 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకుని.. పంచదార కరిగే వరకూ గరిటెతో తిప్పుతూ ఉండాలి. తర్వాత స్టవ్ ఆన్ చేసుకుని.. పాన్ స్టవ్ మీద పెట్టి.. చిన్న మంట మీద ఉంచి.. కొద్దికొద్దిగా మిల్క్ పౌడర్ వేసుంటూ మొత్తం మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. బాగా ముద్దలా అయిపోయిన తర్వాత రెండు భాగాలుగా చేసుకుని, ఒక భాగాన్ని తీసి పక్కన పెట్టుకుని.. మరో భాగాన్ని పాన్‌లోనే ఉంచి మిగిలిన నెయ్యి వేసుకుని బాగా తిపాలి. తర్వాత ఫుడ్ కలర్ వేసుకుని బాగా కలిపి.. పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మొదటిగా తీసి పక్కన పెట్టుకున్న ముద్దను చిన్నచిన్న బాల్స్ చేసుకుని.. వాటిపైన ఫుడ్ కలర్ కలిపిన మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని ఒక్కోబాల్ చుట్టూ పెట్టుకుని.. నిమ్మకాయ సైజ్‌లో లడ్డూలు చేసుకోవాలి.


## క్యారెట్ పనియారం ..

**కావలసినవి:** దోసెల పిండి – 1 కప్పు, ఉల్లిపాయలు–3 (స్మాల్ సైజ్, చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి–1 (చిన్నచిన్నగా కట్ చేసుకోవాలి), అల్లం పేస్ట్– పావు టీ స్పూన్, క్యారెట్ తురుము – 3 టేబుల్ స్పూన్లు, ఆవాలు–పావు టీస్పూన్, జీలకర్ర–పావు టీ స్పూన్, మినపప్పు–పసుపు టీస్పూన్, కరివేపాకు–1 లేదా 2 రెమ్మలు, ఇంగువ – చిటికెడు, పసుపు–కొద్దిగా, ఉప్పు–తగినంత, నూనె – 2 టీ స్పూన్లు.

**తయారీ :** ముందుగా ఒక బౌల్ తీసుకుని.. దోసెల పిండి, ఉల్లిపాయ ముక్కలు, పచ్చి మిర్చి ముక్కలు, అల్లం పేస్ట్, క్యారెట్ తురుము, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, కరివే పాకు ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని కలుపుకోవాలి. ఇప్పుడు అందులో ఇగువ పసుపు, ఉప్పు వేసుకుని మరోసారి బాగా కలుపుకుని.. పొంగనాల పాన్‌లో అడుగున నూనె రాసు కుని.. అందులో కొద్ది కొద్దిగా ఈ మిశ్రమం వేసుకొని, కుక్కర్‌లో లేదా ఓవెన్‌లో ఉడికించుకోవాలి.




## చెలి చిట్కా



నిమ్మపండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑


# బంగాళాదుపంలు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే..

మనం ఎక్కువగా వండుకునే కూరగాయల్లో బంగాళాదుంపలు కూడా ఒకటి. రుచికరమైన కర్రీలు, ఫ్రైలు, చిప్స్.. ఇంకా రకరకాల వంటకాలను వీటితో తయారుచేసుకుంటాం. పిల్లలు కూడా వీటిని ఇష్టపడి తింటుంటారు. అయితే బంగాళాదుంపల నిల్వకు సంబంధించి తరచుగా కొనిన పొరపాట్లుచేస్తుంటారు కొంతమంది. వీటిని ఫ్రిడ్జ్‌లో స్టోర్ చేయడమో లేదా ప్లాస్టిక్ సంచుల్లో ఉంచడమో చేస్తుంటారు. ఫలితంగా ఇవి త్వరగా కుళ్లిపోయే అవకాశముంది. ఇతర పండ్లు, కూరగాయలతో పోల్చితే బంగాళాదుంపలను ఎక్కువ కాలం నిల్వ చేయచ్చు. అయితే అది సరైన పద్ధతులు పాటించినప్పుడే. లేకపోతే బంగాళాదుంపలపై మొలకలు వస్తాయి. రంగు మారిపోయి తాజాదనం, రుచిని కూడా కోల్పోతాయి. ఇవి వండుకోవడానికి ఏ మాత్రం పనికిరావు. ఈ క్రమంలో కొన్ని చిట్కాలు పాటిస్తే బంగాళాదుపలను ఎక్కువ రోజులు నిల్వ చేసుకోవచ్చు. మరి అవేంటో తెలుసుకుందాం రండి.



ఈ జాగ్రత్తలతో... ▸ బాగా గాలి తగలే ప్రదేశాలు, చల్లని ప్రదేశాల్లో బంగాళాదుంపలను నిల్వ చేయాలి.
▸ చల్లటి టెంపరేచర్ ఉండే ఫ్రిజ్‌లో వీటిని స్టోర్ చేస్తే.. దుంపల్లోని స్టార్చ్ షుగర్‌గా రూపాంతరం చెందుతుంది. ఫలితంగా ఉడికించినప్పుడు ఇవి తియ్యగా మారిపోతాయి.
▸ సూర్యరశ్మి ఎక్కువగా తగిలే ప్రాంతాలు, ఉష్ణోగ్రత అధికంగా ఉండే ప్రదేశాల్లోనూ వీటిని నిల్వ చేయకూడదు. వీలైనంతవరకు చల్లని చీకటి ప్రదేశాల్లోనే స్టోర్ చేయాలి. ▸ రంధ్రాలున్న ప్లాస్టిక్ బ్యాగులు, పేపర్ సంచుల్లో వీటిని నిల్వ చేయడం వల్ల ▸ ఎక్కువ కాలం పాటు తాజాగా ఉంటాయి. ▸ నిల్వ చేసేముందు ఎట్టి పరిస్థితుల్లోనూ బంగాళాదుంపలను నీటితో కడగద్దు. దీనివల్ల త్వరగా పాడైపోయే అవకాశముంది. ▸ బంగాళాదుంపలను సరిగా స్టోర్ చేయకపోతే వాటి ఉపరితలం ఆకుపచ్చ రంగులోకి మారిపోతుంది. ఫలితంగా సొలనిన్ అనే రసాయనం ఉత్పత్తి అవుతుంది.
▸ సొలనిన్ వల్ల ఇవి తాజాదనం, రుచిని కోల్పోయి చేదగా మారిపోతాయి. వాటిని తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణులు, వృద్ధులు వీటిని అసలు తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు.
▸ అప్పుడప్పుడు బంగాళాదుంపలు మీద మొలకలు వస్తుంటాయి. తినేటప్పుడు లేదా వండేటప్పుడు వీటిని తొలగించుకోవాలి. చల్లగా ఉండే చీకటి ప్రదేశాల్లో నిల్వ చేయడం ద్వారా మొలకలు రాకుండా నిరోధించవచ్చు.
▸ మార్కెట్ నుంచి కొత్తగా తెచ్చిన దుంపలను పాత వాటితో కలపద్దు. అలాగే పాడైన దుంపలనుఎప్పటికప్పుడు వేరు చేయాలి. లేకపోతే మిగతావి కూడా కుళ్లిపోతాయి.
▸. ఇతర కూరగాయలతో కలిపి వీటిని నిల్వ చేయకూడదు. ❑

# ఈ ఫేస్‌ప్యాక్ అందం



తాజా పండ్లతో జ్యూసు చేసుకుని తాగితే తలనొప్పి నుంచి త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది. బొప్పాయి పండును పేస్టులా చేసి లేదా బొప్పాయి రసాన్ని ముఖానికి రాసుకుంటే నల్లమచ్చలు పోతాయి. రోజు ఒక గ్లాసు చెరకు రసం తాగితే మూత్రాశయ సమస్యలు తగ్గుతాయి. కిడ్నీలో రాళ్ల కరుగుతాయి. ఇందులో కాల్షియం ఎక్కువగా ఉండడంవల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. మొటిమల సమస్యకు గుడ్డులోని తెల్లసొన బాగా పనిచేస్తుంది. మజ్జిగలో ఒక స్పూను మెంతులు వేసి రాత్రంతా నానబెట్టి, ఉదయాన ఆ నీళ్లను పరగడుపున తాగితే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గంధం పొడి, పసుపు, రోజ్ వాటర్ మిశ్రమాన్ని పేస్టులా చేసుకుని ముఖానికి రాసుకుంటే నల్లబడిన చర్మం మళ్లీ తాజాగా మారుతుంది. తేనెలో కొంచెం తులసి రసాన్ని కలిపి తాగితే జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ❑

# చిన్నారులలో నిద్రతో ..

నిద్ర అలసిన శరీరానికి ఉపశమనం ఇస్తుంది. రోజుకు ఎన్ని గంటలు నిద్రపోతే ఆరోగ్యకరంగా, ఆనందంగా ఉంటారన్న విషయాలపై అనేక పరిశోధనలు జరుగుతు న్నాయి. తాజాగా యూరప్‌లోని వార్విక్ యూనివర్సిటీ పరిశోధకులు చిన్నారుల నిద్ర వారిలో మేధాశక్తికి ఎంత మేరకు దోహదం చేస్తుందన్న విషయంపై పరిశోధనలు నిర్వహించారు. చిన్నారులు కంటినిండా నిద్రపోకుంటే వారిలో మేధాశక్తి ఆశించిన మేరకు పెరగదనీ, నిద్రవల్ల మెదడులో నిర్మాణాత్మక మార్పులు జరుగుతాయని వారు గుర్తించారు. తక్కువ సమయం నిద్రపోయే వారిలో మేధాశక్తి తగ్గడంతోపాటు మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. వీరు 9 నుంచి 11 సంవత్సరాల వయసు కలిగిన పదకొండువేల మంది చిన్నారులపై పరిశోధనలు నిర్వహించారు. వాళ్లు రోజూ ఎంతసేపు నిద్రపోతున్నారు? వారి తెలివితేటలు ఏ విధంగా పెరుగుతున్నాయి? మేధాశక్తిలో ఎలాంటి మార్పులు జరుగు తున్నాయి? అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు. ❑



# సఫారీలతో సిరీస్ కొట్టేసేందుకు టీమిండియా పట్టు

## నేడు గువాహతిలో రెండో టి20



**ముంబయి:** దక్షిణాఫ్రికాతో భారత్ ఆడుతున్న మూడు టి20ల సిరీస్‌లో రెండో టి20కి భారత్ సిద్ధం అవుతోంది. గువాహతి వేదికగా రెండోతేదీజరిగే రెండో టి20లో దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధం అయింది. తొలి టి20లో గెలిచిన భారత్‌రెండో టి20లోను గెలిచి సిరీస్‌ను పట్టేయాలని చూస్తోంది. అలాగే తొలి టి20లో ఊహించని ఓటమితో ఉన్న సౌతాఫ్రికా రెండో టి20 గెలిచి సిరీస్‌ను సమంచేసే పట్టుదలతో ఉంది. ఇక గువాహతి పిచ్‌బౌలింగ్‌కు అనుకూలించేదిగా ఉంటుంది. దాంతో పేసర్లు మరోసారి చెలరేగడం ఖాయం. అయితే తొలి టి20 తర్వాత బుమ్రా గాయంతో సిరీస్‌కు దూరం కావడం ఆతనిస్థానంలో సిరాజ్‌రావడం వంటివి జరగడంతో టీమిండియాలోప్రస్తుతం కొంతమేర సందిగ్ధత నెలకొంది. వీటన్నింటినీ పక్కనపెడుతూ రోహిత్‌సేన రెండో టి20లో అదరగొట్టాలనే లక్ష్యంతో ఉంది. చివరినిమిషంలో జట్టులోకి వచ్చిన మహ్మద్‌సిరాజ్‌కు తుదిజట్టులో అవకాశం దక్కేఛాన్స్ ఉంది. బుమ్రా గాయంతో వైదొలగడంతో ఆతనిస్థానంలో జట్టులోకిఎవరిని తీసుకోవాలన్న అంవంపై బిసిసిఐ తలలుపట్టుకుంది. ఈక్రమంలో సిరాజ్‌ను ఈసిరీస్‌లోపరీక్షించే అవకాశం ఉంటుంది. ఆతడు ఏమేర రాణిస్తాడో తెలుసుకునే లక్ష్యంతో బిసిసిఐ ఉంది. ఆతడు జట్టులోకి వస్తే మరో ప్లేయర్‌పై వేటువేయాల్సి ఉంది. గువాహతి పిచ్ పేసర్లకు సహకరిస్తుందని పంత్‌ను తప్పించి సిరాజ్‌ను తీసునే అవకాశం ఉందని దాంతో నలుగురుపేసర్లతోపాటు ఇద్దరు స్పిన్నర్లతో ఆడే అవకాశం ఉంది.

పంత్‌కు ఛాన్స్ ఇవ్వాలనుకుంటేమాత్రం దీపక్‌చాహర్ లేదా అశ్విన్‌లలో ఒకరిని తప్పించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్ కౌంటీల్లో ఉన్న సిరాజ్‌ను వెంటనే భారత్‌కు రప్పించింది. జట్టుతో కలిపింది. ఇప్పటికే ప్రాక్టీస్‌కూడా ప్రారంభించాడు. బుమ్రాస్థానంలో వచ్చిన దీపక్‌చాహర్ దుమ్మురేపాడు. దీనివల్ల సిరాజ్‌కు స్థానం వస్తుందా అన్నది అనుమానంగా ఉంది. మూడు వికెట్లతో సత్తాచూపినఅర్ష్‌దీప్‌సింగ్‌తోపాటు హర్షల్‌పటేల్‌లను పక్కనపెట్టలేని స్థితి ఉంది. బుమ్రాకు ప్రత్యామ్నాయంగాచూస్తున్న సిరాజ్ స్కిల్‌టెస్ట్ చేయాలనుకుంటే దీపక్‌చాహర్‌ను పక్కనటపెడతారు. లేదా రిషబ్‌పంత్‌నుపక్కనపెట్టి నలుగురుపేసర్లతో బరిలోకి రావచ్చు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌కు ఢోకాలేదు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్‌కు బదులు మరోసారి అశ్వినే ఆడుతున్నాడు.

ఇక బ్యాటర్లలో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చు. రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లిలు విఫలం అయినా సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్‌లు అదరగొట్టారు. ఆసీస్ సిరీస్‌లో దినేష్ కార్తీక్ ఫినిషర్‌గా సత్తా చూపించాడు. హార్దిక్ స్థానంలో ఈ ఐదుగురు బ్యాటర్లు కొంత జాగ్రత్తగా ఉండాలి. ఆదివారం గువాహితిలో జరిగే రెండో టి20లో అంచనాజట్టుగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్, హర్షల్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్; వమ్మద్‌సిరాజ్, దీపక్ చాహర్, రవిచంద్రన్ అశ్విన్‌లు ఉంటారని నిపుణుల అంచనా.

# ఆసియాకప్‌లో భారత్ మహిళా జట్టు బోణీ

## శ్రీలంక జట్టుపై 41 పరుగులతేడాతో గెలుపు




**సిల్‌హెట్:** మహిళల ఆసియాకప్ 2022 టి20 టోర్నీలో భారత మహిళల జట్టు బోణీ కొట్టింది. శ్రీలంక మహిళల జట్టుతో శనివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌కౌర్ కెప్టెన్సీలోని భారత జట్టు 41పరుగుల తేడాతో గెలిచింది. భారత్ ఆరు వికెట్లనష్టానికి 150 పరగులుచేస్తే శ్రీలంక మహిళలజట్టు 18.2 ఓవర్లలో 109 పరుగులుమాత్రమేచేసి అన్ని వికెట్లను కోల్పోయింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జెమీమా రోడ్రిగ్స్ ఎంపికయింది. భారత బ్యాటింగ్‌లోజెమీమా రోడ్రిగ్స్ 53 బంతుల్లో 11ఫోర్లు, ఒక సిక్స్‌తో 76 పరుగులుచేసింది. బౌలింగ్‌లో హేమలత 3/15, దీప్తిశర్మ 2/15, పూజావస్త్రాకర్ 2/12 తమ సత్తాను చూపించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 150 పరుగులుచేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన ఆరు, షెపాలివర్మ 10 విఫలమైనా క్రీజులోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ హర్మన్‌ప్రీత్ కౌర్‌జట్టును ఆదుకున్నారు. మూడో వికెట్‌కు 92 పరుగులుజోడించారు. హర్మన్‌ప్రీత్ ఔట్ అయినా జెమీమా తన జోరును కొనసాగించింది. గాయంతో ఇంగ్లండ్ టూర్‌కు దూరమయిన జెమీమారోడ్రిగ్స్ రీ ఎంట్రీలో తన మొదటి మ్యాచ్‌లోనే దుమ్మురేపింది. జెమీమా ధాటికి భారత్ భారీ స్కోర్‌చేసింది. కానీ 18వ ఓవర్‌లో ఆటపట్టు ఆమె ఇన్నింగ్స్‌కు చెక్‌పెట్టడంతో సాధారణస్కోరుకే పరిమితం అయింది. హేమలత 13 నాటౌట్, దీప్తిశర్మ ఒకపరుగుతోనాటౌట్‌గా నిలిచారు. రిజాఘోష్ తొమ్మిది, పూజావస్త్రాకర్ ఒకే ఒక్కపరుగుచేసి రాణించలేకపోయారు. లంక బౌలర్లలో ఒశాడి మూడు వికెట్లున కుమారి, ఆటపట్టు తలొక వికెట్‌తీసారు. లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక 18.2 ఓవర్లలో 109 పరుగులకు కుప్పకూలింది. హాసిని పెరీరా 30 హర్షిత సమర విక్రమ 26 పరుగులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. భారత బౌలర్లలో హేమలత మూడు వికెట్లు తీస్తే పూజ, దీప్తి, రెండేసి వికెట్లుతీసారు. రాధాయాదవ్‌కు ఒక వికెట్ దక్కింది. భారత మహిళలజట్టు తమ తదుపరి మ్యాచ్‌ను సోమవారం మలేసియాతో ఆడింది.

# ఆసీస్ టి20కి కాశ్మీర్ స్పీడ్‌స్టర్ ఉమ్రాన్‌మాలిక్



**ముంబయి:** రోహిత్‌కెప్టెన్సీలోని భారత క్రికెట్‌జట్టు టి20 ప్రపంచకప్‌టోర్నీకోసం సిద్ధం అవుతోంది. వెన్నెముక గాయంతో స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా తప్పుకున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో టి20, వన్డే ఇంటర్నేషనల్స్‌కు అందుబాటులో ఉండలేకోయాడు. బుమ్రాస్థానంలో హైదరాబాద్ స్పీడ్ బౌలర్ మహ్మద్‌సిరాజ్‌ను ఎంపికచేసారు. మిగిలిన రెండు టి20లకోసం ఆతడిని బిసిసిఐ ఎంపికచేసింది. తర్వాతవచ్చే మూడు వన్డేలకు మహ్మద్‌షమీని తీసుకోవచ్చుని భావించారు. అయితే ఇపుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పేసర్ స్పీడ్‌స్టర్ ఉమ్రాన్ మాల్లిక్‌ను కూడా పిలిచింది. ఉమ్రాన్, మహ్మద్‌సిరాజ్ ఇద్దరూ టి20 ప్రపంచకప్‌కోసం జట్టుతోకలిసి ఆస్ట్రేలియా విమానం ఎక్కుతారని అంచనా. నెట్‌ప్రాక్టీస్ లోటు భర్తీకి వీరిద్దరినీ బిసిసిఐ ఆసీస్‌కు పంపిస్తున్నట్లు సమాచారం. నెట్‌బౌలర్లకు బ్యాకప్‌గా ఇద్దరూ ఆస్ట్రేలియాలకు బయలుదేరి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఉమ్రాన్‌కు ఐపిఎల్‌లో మంచి ట్రాక్ ఉంది. నిలకడగా 150 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులు సంధించాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో మొత్తంగా 22 వికెట్లుతీసాడు. టి20 అంతర్జాతీయంలోకూడా అరంగేట్రంచేసాడు. జూన్‌లో ఐర్లాండ్‌లోపర్యటించాడు. అక్కడ రాణించలేకపోయాడు. మూడు టి20ల్లో రెండు వికెట్లే తీసాడు.



# మరడోనా జెర్సీకి ఆన్‌లైన్ వేలంలో భారీ మొత్తం

**దోహా:** అర్జంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మరడోనా హ్యాండ్‌ఆప్ గాడ్ జెర్సీకి మరో అరుదైన గౌరవం లభించింది. ఖతార్‌లోజరిగే ప్రతిష్టాత్మక ఫిఫా ప్రపంచకప్‌లో మరడోనా జెర్సీని ప్రత్యేక డిస్‌ప్లేలో ఉంచుతున్నారు. ఆదివారం నుంచి ఏప్రిల్ ఒకటవ తేదీవరకూ ఖతార్‌లోని స్పోర్ట్స్ మ్యూజియంలో ఉంటుందని ఇక్కడి అధికారులు ప్రకటించారు. నాలుగునెలలక్రితమే మరడోనా హ్యాండ్‌ఆప్ గాడ్ జెర్సీని వేలంవేస్తే భారీమొత్తం వచ్చింది. అయితే జెర్సీని కొన్న వ్యక్తిపేరును ఇప్పటికీ బయటపెట్టలేదు. మరడోనాకు వీరాభిమాని అయిన అజ్ఞాతవ్యక్తిజెర్సీని 71 లక్షలపౌండ్లకు అంటే భారత కరెన్సీలో సుమారు 67 కోట్ల 72 లక్షలకు కొనుగోలుచేసాడు. 1986 సాకర్ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో మరడోనా ఈ జెర్సీనే ధరించాడు. ఈ మ్యాచ్‌లో మరడోనా రెండు గోల్స్‌చేయగా అందులో ఒకటి హ్యాండ్‌ఆఫ్ గోల్‌కూడా ఉంది. ఈ గోల్ అప్పట్లో వివాదాస్పదం అయింది. మరడోనా తన ఆటతో అర్జంటీనాను 2:1తో గెలిచి సెమీఫైనల్‌కు చేర్చాడు. మ్యాచ్ తర్వాత తన జెర్సీని మరడోనా ఇంగ్లండ్‌ప్లేయర్ స్టీవ్ హాడ్జ్‌కు అందచేసాడు. ఇప్పటివరకూ దాచుకున్న హాడ్జ్ ఏప్రిల్‌లో సోతీబై అనే ఆన్‌లైన్ వేలం సైట్‌లో అమ్మకానికి పెట్టాడు.

# బుమ్రా విషయమై ఇప్పటికిప్పుడు చెప్పలేం

## టీమిండియా కోచ్ రాహుల్ ద్రావిడ్



**న్యూఢిల్లీ:** టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా టి20 ప్రపంచకప్ జట్టులో ఉంటాడా లేదాఅన్న ఉత్కంఠ ఇప్పటికీ వీడలేదు. వెన్నునొప్పి కారణంగా దక్షిణాఫ్రికా సిరీస్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే. మెగా టోర్నీకి కూడా కష్టమేనన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. అయితే బుమ్రా గాయంపై బిసిసిఐ అధ్యక్షుడుసౌరభ్ గంగూలీ ఇప్పటికే స్పందించాడు. బుమ్రా ఇంకాప్రపంచకప్‌నుంచి నిష్క్రమించలేదు. దీనిపై ఉత్కంఠ ఉంది. ఆతడు జట్టుకు దూరం అయినట్లు ఇప్పుడే చెప్పలేమన్నాడు. తాజాగా టీమిండియా కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కూడా బుమ్రా అంశంప్రస్తావించాడు. ఇప్పటివరకూ బుమ్రా దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కు మాత్రమే అందుబాటులోలేడు. జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లాడు. అక్కడ వైద్యబృందంపరిశీలించి పరిస్థితి ఏంటనేది వెల్లడిస్తుంది. రాబోయే రెండుమూడురోజుల్లో ఏంజరుగుతుందనేది తెలియాలంటే వేచిచూడాలి. గత మెడికల్‌రిపోర్టులు లోతుగాపరిశీలించలేదు. నిపుణులు చెప్పేదానిపైనే నేను ఆధారపడతానని అన్నాడు. ప్రస్తుతం బుమ్రాను దక్షిణాఫ్రికాతో సిరీస్‌కుమాత్రమే తప్పించారు. అధికారికంగా ఇప్పటికీ ఆతడు టి20 ప్రపంచకప్‌నుంచి వైదొలిగినట్లు కాదు. మనకు అనుకూలంగానే నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామని ద్రవిడ్ మీడియాకు తెలిపాడు.

# ఐపిఎల్ వేలంలోకి ఆల్‌రౌండర్ యూసుఫ్ పఠాన్



**ముంబయి:** క్రికెట్‌లోని అన్నిఫార్మాట్లకు గుడ్‌బై చెప్పిన టీమిండియా ఆల్‌రౌండర్ యూసుఫ్‌పఠాన్ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చేనెల 13,14న బెంగళూరు వేదికగా జరుగుతున్న ఐపిఎల్‌మెగా వేలంలో పఠాన్‌పాల్గొంటాడని తెలుస్తోంది. 39 ఏళ్ల పఠాన్ 2019లో క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లనుంచి తప్పుకున్నాడు. ప్రస్తుతం ఫామ్‌పరంగా, ఫిట్‌నెస్‌పరంగా మంచి స్థితిలో ఉన్నాడు. ఈ ఏడాది ఐపిఎల్ ఆడే ఆలోచనలో ఉన్నట్లు ఆయన మిత్రులు చెపుతున్నారు. లెజెండ్స్ లీగ్‌లోజరిగిన మ్యాచ్‌లో యూసుఫ్ పఠాన్ తన పాత ఆటతీరును కనబరుస్తూ చెలరేగాడు. దీంతో యూసుఫ్ ఈ ఏడాది ఐపిఎల్‌లో ఆడటం ఖాయమేనని తెలుస్తోంది. యూసుఫ్‌ను కొనుగోలుచేసేందుకు పలు జట్లుకూడా ఆసక్తితోఉన్నాయి. లెజెండ్స్‌లీగ్‌లో మహారాజాస్ తరపున బరిలోకి దిగిన యూసుఫ్ 176 పరుగుల లక్ష్యఛేదనలో 34 పరుగులకే మూడు వికెట్లుకోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో యూసుఫ్‌క్రీజులోకి వచ్చాడు. 40 బంతుల్లోనే 80 పరుగులతో తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదిఫోర్లు, ఐదు సిక్స్‌లు బాదాడు. 200 స్ట్రైకరేట్‌తో బ్యాటింగ్‌చేసాడు. ఐదుసిక్స్‌లు, నాలుగుఫోర్లతో అంతకుముందు 28 బంతుల్లోనే అర్థశతకంచేసాడు. కెప్టెన్ మహ్మద్ కైఫ్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 117 పరుగులు జోడించాడు. ఐపిఎల్‌లో గతంలో యూసుఫ్ పఠాన్ పలు జట్లలో ఆడాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌లున్నాయి. మొత్తం 174 మ్యాచ్‌లు ఆడిన పఠాన్ 29 సగటుతో 3204 పరుగులుచేసాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.